ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-3-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 39 పేజీలు: 8+16 వెల: 8.00

కొండలు, గుట్టలకు రైతుబంధు ఇవ్వం: భట్టి 3లో

లోక్‌సభ ఎన్నికలకు బిఎస్పీ ఒంటరిపోరు 5లో

## చైనాకు చెక్..

### అరుణాచల్ సరిహద్దులో భారీ టన్నెల్ ప్రారంభించిన ప్రధాని మోడీ



**ఈటానగర్, మార్చి 9:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రస్తుతం దేశవ్యాప్తంగా విస్తృత పర్యటనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే భారీగా ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈశాన్య రాష్ట్రాల్లో మొత్తం రూ.55,600 వేల కోట్ల పనులకు శ్రీకారం చుట్టారు. ఇక అరుణాచల్ ప్రదేశ్ రాజధాని ఈటానగర్ నుంచి సేలా టన్నెల్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిని గత కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని, తాను అధికారంలోకి వచ్చిన తర్వాత ఈశాన్య రాష్ట్రాల్లో మోడీ గ్యారంటీ ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే నార్త్ ఈస్ట్‌లో బిజెపి ఘన విజయం సాధిస్తుందని నమ్మకం ఉందని తెలిపారు. తాను ఎన్నికల కోసం పనిచేయనని, ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. భారత్, చైనా సరిహద్దుల్లోని తూర్పు సెక్టార్‌లో నిర్మించిన సేలా టన్నెల్‌ను శనివారం ప్రధాని మోడీ జాతికి అంకితం చేశారు. ఈటానగర్‌లో నిర్వహించిన వికసిత్ భారత్, వికసిత్ నార్త్ ఈస్ట్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని టన్నెల్‌ను ప్రారంభించారు. ప్రపంచంలోనే పొడవైన రెండు వరుసల టన్నెల్‌గా ఈ సేలా టన్నెల్ రికార్డుల్లో నిలిచింది. అంతేకాకుండా చైనా సరిహద్దుల్లోకి సైన్యాన్ని మెరుపు వేగంతో తరలించేందుకు ఈ సేలా టన్నెల్‌ఉపయోగపడుతుంది. ఈ టన్నెల్ అందుబాటులోకి రావడంతో తవాంగ్ దిరాంగ్ ప్రాంతాల మధ్య 12 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. టన్నెల్‌ను సముద్రమట్టానికి 13 వేల అడుగుల ఎత్తులో కొండల మధ్య నిర్మించారు. ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లో అయినా బాలిపారా, చారిదౌర్, తవాంగ్ రహదారిలో ప్రయాణం ఆగిపోకుండా ఉండేందుకు ఈ టన్నెల్ నిర్మించారు. ఈ ప్రాజెక్టులో రెండు సొరంగాలు ఉన్నాయి. టన్నెల్ 1 సింగిల్ ట్యూబ్‌తో 1003 మీటర్ల పొడవు ఉంటుంది. ఇక టన్నెల్ 2 రెండు సొరంగమార్గాలతో 1595 మీటర్ల పొడవు ఉంది. పర్వతా మధ్య సేలా అండర్‌పాస్‌కు 400 మీటర్ల దిగువన ఈ నిర్మాణాన్ని చేపట్టారు. టన్నెల్ వల్ల చలికాలంలో కూడా రాకపోకలకు రాకపోకలకు అంతరాయం ఉండని అధికారులు వెల్లడించారు. సరిహద్దు ప్రాంతాల ప్రజలకు సామాజికంగా, ఆర్థికంగా టన్నెల్ వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు.

## కజిరంగా పార్కులో అంబారీపై మోడీ

### పార్కులో జంతుసంరక్షణ గురించి అడిగి తెలుసుకున్న ప్రధాని

2లో



అసోంలోని కజిరంగా నేషనల్ పార్కులో శనివారం ఏనుగుపై సవారీ చేసిన ప్రధాని మోడీ

## నైపుణ్య కేంద్రాలుగా ఐటిఐలు

### కొత్తగా 9 లాంగ్‌టర్మ్, 23 షార్ట్‌టర్మ్ కోర్సులు

### రూ.2700 కోట్ల ఖర్చుతో వర్క్‌షాపుల నిర్మాణం

### టాటా టెక్నాలజీస్‌తో ప్రభుత్వం ఎంఒయు

### ఈ అకడమిక్ ఇయర్ నుంచే ప్రారంభానికి సన్నాహాలు

### టాటా ప్రతినిధులతో సమావేశమైన సిఎం రేవంత్‌రెడ్డి



శనివారం హైదరాబాద్‌లో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులకు జ్ఞాపికను అందజేస్తున్న సిఎం రేవంత్ చిత్రంలో భట్టి, శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి9:** రాష్ట్రంలోని ఐటిఐ కాలేజీలను అధునాతన సాంకేతిక నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా (స్కిల్లింగ్ సెంటర్లు) తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అడుగు ముందు కేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 65 ప్రభుత్వ ఐటిఐ కాలేజీల్లో స్కిల్లింగ్ సెంటర్ల ఏర్పాటుకు టాటా టెక్నాలజీస్‌తో ఎంవోయు కుదుర్చుకుంది. శనివారం సచివాలయంలో టాటా టెక్నాలజీస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సిఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో అధికారులు ఎంవోయు పత్రాలపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఉపాధి శిక్షణ శాఖ స్పెషల్ సిఎస్ రాణికుముదిని,టాటా టెక్నాలజీస్ ప్రెసిడెంట్ పవన్ బగేరియాతో పాటు ఇతర ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ రంగాల్లో విస్తరిస్తున్న పరిశ్రమల అవసరాలకు,ఇప్పుడున్న కోర్సులకు మధ్య భారీ అంతర ముందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ అంతరాన్ని తగ్గించి యువతకు ఉపాధి అవకాశాలను అందించే కోర్సులు అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.2700కోట్ల ఖర్చుతో ఐటీఐలలో ఈ ప్రాజెక్టును అమలు చేస్తోంది. అవసరమైన వర్క్‌షాప్‌ల నిర్మాణంతో పాటు యంత్రి పరికరాల సామాగ్రితో పాటు శిక్షణను అందించే ట్యూటర్ల నియామకాన్ని టాటా టెక్నాలజీస్ చేపడుతుంది. ప్రాజెక్టులో భాగంగా ఐటీఐలలో కొత్తగా 9 లాంగ్ టర్మ్,23 షార్ట్ టర్మ్ కోర్సులు ప్రవేశపెడుతారు. అన్ని రంగాల్లో యువతకు ఉపాధి అవకాశాలు అందించే నైపుణ్య అభివృద్ధి కోర్సులను >>2

## కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్‌గోయల్ రాజీనామా

### సిఇసిలో ఇక రాజీవ్ కుమార్ ఒక్కరే



**న్యూఢిల్లీ, మార్చి 9:** కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్‌గోయల్‌శనివారం తన పదవికి రాజీనామాచేసారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆమోదించారు. సార్వత్రిక ఎన్నికలకు తేదీలు దగ్గర పడుతున్ననేపథ్యంలో ఆయన హటాత్తుగా రాజీనామాచేయడం చర్చనీయాంశంగా మారింది. మరోమూడేళ్ల పదవీకాలం ఉండగానే ఆయన రాజీనామాచేసారు. ఆయన రాజీనామాకు గల కారణాలు తెలియరాలేదు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అయిన అరుణ్‌గోయల్ 2022 నవంబరులో కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా నియమితులయ్యారు. 1985 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి. ఆయన పదవీ కాలం 2027వరకూ ఉన్నప్పటికీ ఆయన రాజీనామా చేసారు. అయితే ఆయన్ను కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా నియమించడంపై విమర్శలు వచ్చాయి. సుప్రీంకోర్టులో కూడా పిటిషన్లు దాఖలయ్యాయి. అరుణ్‌గోయల్ రాజీనామాతో కేంద్ర ఎన్నికల కమిషన్‌లో కమిషనర్ల పోస్టులు ఖాళీగా మారాయి. కేవలం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ మాత్రమే కొనసాగుతున్నారు. ఎన్నికల సంఘంలో అనూప్ చంద్రపాండే ఫిబ్రవరిలో పదవీకాలం పూర్తికావడంతో ఆయన దిగిపోయారు. ఖాళీ అయిన స్థానం భర్తీచేసేందుకు ఒపక్క కసరత్తులు కొనసాగుతున్నాయి. ఈలోపు అరుణ్‌గోయల్‌కూడా రాజీనామా చేయడంతో ఎన్నికల సంఘంలో ఇపుడు సిఇసి ఒక్కరే మిగిలారు. గోయల్ 2022 నవంబరు 18న స్వచ్ఛంద పదవీవిరమణతీసుకున్నారు. తర్వాతరోజే ఆయన్ను ఎన్నికల కమిషనర్‌గా నియమించారు. దీనిపై ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక సవాల్‌చేస్తూ సుప్రీంలో పిటిషన్ దాఖలుచేసింది. గోయల్ నియామకానికి సంబంధించిన ఫైళ్లను మెరుపువేగంతో ఆమోదించడంపై >>2

## 13 సీట్లపై ఫ్లాష్ సర్వే

### కాంగ్రెస్ టిక్కెట్లపై తర్జనభర్జన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి9:** రాష్ట్రంలో కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ల ఖరారుకు బ్రేక్ పడింది. కాంగ్రెస్ అధిష్ఠానం తాజాగా 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఈ మేరకు బ్లూ ప్రింట్ కూడా సిద్ధమైంది. ప్రదేశ్ ఎన్నికల కమిటీ కూడా సింగిల్ నేమ్స్ లిస్ట్‌ను ఎఐసిసికి పంపించింది. అయితే అనూహ్యాంగా కేవలం నాలుగు స్థానాలకు మాత్రమే అభ్యర్థులను ప్రకటించింది. అర్ధరాత్రి వరకు తర్జనభర్జనల తర్వాత పలువురి >>2

## కరెంటు కొరత రానివ్వం

### రికార్డు స్థాయిలో విద్యుత్ సరఫరా

### వేసవిలో 16500 మెగావాట్ల డిమాండ్‌కు ఏర్పాట్లు

### 200 యూనిట్లు వరకూ అందరికీ ఉచిత కరెంటు ఇస్తాం

### ఐదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల వడ్డీలేని రుణాలు

### విద్యుత్ శాఖ మంత్రి విక్రమార్క



**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్‌ను రికార్డు స్థాయిలో సరఫరా చేస్తున్నామని ఆ శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క వెల్లడించారు. అయితే ప్రతిపక్షాలు మాత్రాలు కరెంటు సరఫరా విషయంలో దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. సచివాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో సరఫరా చేసిన కరెంటు కంటే డిసెంబరు నుండి తమ ప్రభుత్వం అంతకన్నా ఎక్కువ విద్యుత్‌ను అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే గత రికార్డును అధికమించి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ నెల 8వ తేదీన తొలిసారిగా 15623 మెగావాట్ల మేర పెద్ద ఎత్తున విద్యుత్ సరఫరా చేశామని పేర్కొన్నారు. 2022 డిసెంబరులో 2022లో 200 మిలియన్ యూనిట్ల వాడితే 2023 డిసెంబరులో 207.7 మిలియన్ యూనిట్లు సరఫరా చేశామన్నారు. ఇప్పుడు 295.2 మిలియన్ యూనిట్లకు విద్యుత్ సరఫరా చేశామని వివరించారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకుని 16500 మెగావాట్ల మేర డిమాండ్ ఉన్నా దాన్ని అధికమించేందుకు అవసరమైన ఏర్పాట్లు కూడా చేసుకున్నామని తెలిపారు. కరెంటు సరఫరా విషయంలో కావాలని ఎవరైనా అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తే వాటిని నమ్మవద్దన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రజలు నిశ్చింతగా ఉండండాలని, ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నా, ఎటువంటి సమసమస్యలు రాకుండా ఉండేలా చూసే బాధ్యత తమదని స్పష్టం చేశారు. పవర్ ప్రాజెక్టులు, విద్యుత్ సరఫరా విషయంలో సహకరించాలని కేంద్రాన్ని కోరామని, అందుకు ముందుకు వచ్చిందన్నారు. అలాగే సోలార్, జల, వాయు తదితర ప్రత్యమ్నాయ ఇంధన వనరుల విషయంలో తెలంగాణను దేశంలోనే ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నామని పేర్కొన్నారు. వీటన్నింటినీ సమీకరించి తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిలో మిగులు రాష్ట్రంగా చేస్తామని తేల్చిచెప్పారు. విద్యుత్ కొనుగోళ్ల విషయంలో గత ప్రభుత్వ ఒప్పందాలపై అధ్యయనం >>2

## లేదా! తెలియదా?

### ఇంజినీర్లు, అధికారులు ఇచ్చిన అరకొర సమాధానాలపై కేంద్రబృందం తీవ్ర ఆగ్రహం

### మేడిగడ్డ 'లోగుట్టు' రట్టుకు విశ్వప్రయత్నం

### ప్రాజెక్టుకు తాత్కాలిక మరమ్మతులతో పునరుద్ధరణకు సిఫార్సు

### అధికారులు, ఇంజినీర్లతో కమిటీ భేటీ

### సమీక్షకు హాజరుకాని మాజీ ఇఎన్‌సి మురళీధర్

### వర్క్ ఏజెన్సీల నుంచి కీలక సమాచారం సేకరణ

### ఢిల్లీకి తిరిగి వెళ్లిన ఎన్‌డిఎస్‌ఎ నిపుణులు



మేడిగడ్డను పరిశీలిస్తున్న ఎన్‌డిఎస్‌ఎ నిపుణుల బృందం

**హైదరాబాద్, మార్చి 9,ప్రభాతవార్త:** కాళేశ్వరం ఇంజనీర్లు అధికారులపై ఎన్‌డిఎస్‌ఏ కమిటీ తీవ్ర ఆగ్రహం అసహనం వ్యక్తం చేశారు. ఇంజనీర్ అధికారులు పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో కమిటి సభ్యులు నిర్ఘాంతపోయారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం బ్యారేజిల సాంకేతిక వైఫల్యంను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జాతీయ ఆనకట్టల భద్రత ప్రాధికార సంస్థ ఏర్పాటు చేసిన చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని నిపుణుల కమిటి శనివారం జలసౌధలో అధికారులతో సమావేశమైనప్పటికి మాజీ ఇఎన్‌సి మురళీధర్ కీలకమైన సమావేశంకు గైర్హజరైనారు. కీలకభేటిలో పాల్గొన్న మిగితా ఇంజనీర్లు ఒకరిపై ఒకరు నెట్టివేసుకొనే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన అధికారులు ఇంజనీర్లపై చంద్రశేఖర్ అయ్యర్ తీవ్రఆగ్రహం అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కమిటి అడిగిన ప్రశ్నలకు ఇంజనీర్లు, అధికారులు పొంతలేని సమాధానాలు ఇచ్చారు.పలు ప్రశ్నలకు "లేదు" "తెలియదు" సమాధానాలు మాత్రమే వారి నోటి నుంచి వచ్చినట్లు తెలిసింది. ఇంజనీర్లు ఒకరిపై ఒకరు బాధ్యతలు తోసేసుకొంటుండటంతో సమీక్షలో నాలుగుసార్లు చంద్రశేఖర్ అయ్యర్ అసహనంకు గురైనట్లు తెలిసింది. ఈ మూడు బ్యారేజిలను నిర్మించినవర్క్ ఏజన్సీల నుంచి కీలకమైన సమాచారాన్నికూడా రాబట్టినట్లు తెలిసింది.కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలోని ప్రధాన బ్యారేజి మేడిగడ్డను తాత్కాలిక మరమ్మతుతో పునరుద్ధరణచేయడానికి ఎన్‌డిఎస్ఏ ఏర్పాటు చేసిన నిపుణుల కమిటి సమ్మతించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఎన్‌డిఎస్ఏ నిపుణుల కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యార్ నేతృత్వంలో ఎన్‌డిఎస్ఏ టెక్నికల్ డైరెక్టర్ నిపుణుల కమిటీ సభ్య కార్యదర్శి అమితాబ్ మీనా, >>2

## మండుతున్న ఎండలు



### అన్నిజిల్లాలకు ఎల్లోఅలెర్ట్ జారీ

### 4% పెరిగిన ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** తెలంగాణలో మార్చి రెండో వారంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క రోజులోనే కనిష్ట, గరిష్ట ఉష్ణోగ్రతలు 4 డిగ్రీల వరకూపెరిగాయి. దీంతో వివిధ ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీ లకు చేరుకున్నాయి. దీంతో జాగ్రత్తగా ఉండాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాలకూ ఎల్లో అలెర్ట్ జారీ అయింది. గత ఏడాది ఇదే రోజున 35 డిగ్రీలుగా >>2

## ఆర్‌టీసీ ఉద్యోగులకు 21% ఫిట్‌మెంట్

### జూన్ 1 నుంచి పిఆర్‌సి అమలు

### ప్రభుత్వ పరిశీలనలో విలీన ప్రక్రియ

### రవాణ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆర్‌టీసీ ఉద్యోగులు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. 21 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జూన్ 1 నుంచి అమలు చేయనున్నట్లు ప్రకటించారు. బస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొన్న ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని మంత్రి గుర్తు చేశారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆర్‌టీసీ ఉద్యోగులు, సిబ్బందికి మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. 3 నెలల్లో 25 కోట్ల మంది మహిళలు ఇప్టపి వరకు ఉచిత ప్రయాణం చేశారని మంత్రి తెలిపారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి కోసం ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. గతంలో ప్రావిడెంట్ ఫండ్, సీసీఎస్ నిధులను వాడుకున్నారని.. బాండ్స్ విషయంలో కొన్ని ఇబ్బందులను ఉద్యోగులు ఎదుర్కొన్నారని మంత్రి గుర్తు చేశారు. 2017 పీఆర్‌సీని 21 శాతం ఫిట్‌మెంట్‌తో ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి పొన్నం తెలతిపారు. ప్రస్తుతం ఆర్‌టీసీ నష్టాల నుంచి లాభాల బాటలో వెళ్తుందన్నారు. పేస్కేల్-2017 ఏరియర్స్‌ను >>2

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హుటాహుటిన ఢిల్లీకి

2లో

### టిక్కెట్ల కసరత్తు ముమ్మరం..

### కొత్తగా చేరిన వారికి అవకాశం

### నేడు ఢిల్లీలో పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ భేటీ



శనివారం అసోంలోని కాఫీతోటలను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

## కజిరంగా పార్కులో అంబారీపై మోడీ

### పార్కులో జంతుసంరక్షణ గురించి అడిగి తెలుసుకున్న ప్రధాని

**దిస్పూర్, మార్చి 9:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇవాళ అసోంలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత కజిరంగా జాతీయ పార్కును సందర్శించారు. అక్కడ ఏనుగులతో కలిసి కాసేపు గడిపారు. అనంతరం ఏనుగుపై సఫారీ కూడా చేశారు. మావటివాడు, పార్క్ డైరెక్టర్‌తో కలిసి ఏనుగుపై ఎక్కి కాసేపు పార్కులో కలియతిరిగారు. ఆ తర్వాత ఏనుగులకు చెరుకు గడలు తినిపించారు. అక్కడే ఉన్న వనదుర్గ గార్డులతో ముచ్చటించారు. పార్కులో పరిస్థితుల్ని తెలుసుకున్నారు. అసోంలోని కజిరంగా నేషనల్ పార్క్‌ను ప్రధాని నరేంద్రమోడీ ఇవాళ తొలిసారి సందర్శించారు. పార్క్‌లో ఆయన ఏనుగు, జీప్ సఫారీలో ప్రయాణించారు. అస్సాం ముఖ్యమంత్రి కార్యాలయం అందించిన వివరాల ప్రకారం 1957 తర్వాత యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్‌ను సందర్శించిన మొదటి ప్రధాని ఆయనే. మోడీ మొదట ఏనుగు సఫారీ చేశారు. ఆ తర్వాత నేషనల్ పార్క్ సెంట్రల్ కోహోరా పరిధిలో ఉన్న మిహిముఖ ప్రాంతంలో జీప్ సఫారీ చేశారు. కజిరంగా నేషనల్ పార్క్‌ను సందర్శించి, దాని ప్రకృతి దృశ్యాల అసమానమైన అందాలను, అస్సాం ప్రజల వెచ్చదనాన్ని అనుభవించాలని నేను మీ అందరినీ కోరుతున్నాను అని ప్రధానమంత్రి మోడీ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇది ప్రతి సందర్శన ఆత్మను సుసంపన్నం చేసే ప్రదేశం. అస్సాం హృదయంతో మిమ్మల్ని లోతుగా కలుపుతుంది అని తెలిపారు. కజిరంగా జాతీయ పార్కులో లఖిమాయి, ప్రద్యుమ్న, ఫూల్మాయి అనే మూడు ఏనుగులకు ప్రధానమంత్రి చెరుకు తినిపించారు.

## నైపుణ్య కేంద్రాలుగా ఐటిఐలు

>> ఎంపిక చేశారు. ప్రతి ఏడాది వీటితో 9000 మందికి అడ్మిషన్లు కల్పిస్తారు. దాదాపు లక్ష మందికి షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా శిక్షణను అందిస్తారు. ఈ విద్యా సంవత్సరం(2024-25) నుంచే ఈ ప్రాజెక్టు అమలుకు సన్నాహాలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అక్టోబర్ నుంచి మొదలయ్యే అకడమిక్ సెషన్‌కు వర్క్‌ప్లాన్లను అందుబాటులో ఉంచాలని,సరిపడేంత మంది ట్యూటర్లను నియమించాలని ముఖ్యమంత్రి టాటా టెక్నాలజీ ప్రతినిధులకు సూచించారు. కేవలం శిక్షణనివ్వటమే కాకుండా యువతకు ఉపాధి కల్పించేందుకు క్యాంపస్ ప్లేస్‌మెంట్లపై దృష్టి పెట్టాలని, అందుకు సహకరించాలని కోరారు. ప్రత్యేక ప్లేస్‌మెంట్ సెల్ ఏర్పాటుకు సహకరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు హైదరాబాద్‌ను స్కిల్ డెవలప్‌మెంట్ హబ్‌గా తయారు చేసేందుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు. డిగ్రీ,ఇంజనీరింగ్ విద్యార్థులకు తగిన నైపుణ్యాలను అందించేందుకు త్వరలోనే రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ నెలకొల్పేందుకు ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. అన్ని అవకాశాలను వినియోగించుకుని యువత అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటాలనే ఆకాంక్షను వ్యక్తపరిచారు.

# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హుటాహుటిన ఢిల్లీకి

### టిక్కెట్ల కసరత్తు ముమ్మరం..

### కొత్తగా చేరిన వారికి అవకాశం

### నేడు ఢిల్లీలో పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ భేటీ

**హైదరాబాద్, మార్చి 9 ప్రభాతవార్త:** తెలంగాణలో ఎక్కువ పార్లమెంటు స్థానాలను గెలుపొందాలన్న లక్ష్యంతో బిజెపి పావులు కదుపుతోంది. ఆ దిశగా జాతీయ నాయకత్వం ఆకర్ష్‌ను మొదలు పెట్టింది. ఇప్పటికే పలువురు నేతలు పార్టీలో చేరగా, మరికొంత మంది నేతలను చేర్చుకునేందుకు వారితో చర్చలు మొదలు పెట్టింది. రాష్ట్రంలో పార్టీ బలం పెంచుకోవడం కోసం కీలక ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే బలమైన ఎంపి అభ్యర్థులను పోటీలో దించేందుకు, అందుకు ఇతర పార్టీలోని నేతలను చేర్చుకునేందుకు తీవ్రస్థాయిలో కసరత్తును ముమ్మరం చేస్తున్నారు. అందులో భాగంగా జలగం వెంకటరావు, సీతారాంనాయక్‌లతో నేతలు చర్చలు జరుపుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి జలగం వెంకట్రావుతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. ఖమ్మం లోకసభస్థానం నుంచి బలమైన అభ్యర్థిని దింపాలని భావిస్తున్న బిజెపి నేతలు మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావును బరిలోకి దించాలన్న ప్రయత్నం చేస్తున్నారు. మహబూబాబాద్ బిఆర్‌ఎస్ టికెట్‌ను సిట్టింగ్ ఎంపి కవితకు ఆ పార్టీ ప్రకటించడంతో మాజీ ఎంపి, బిఆర్‌ఎస్ సీనియర్ నేత సీతారాంనాయక్‌తో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి చర్చిస్తున్నారు. మహబూబాబాద్ నుంచే ఆయన్ను బరిలోకి దించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అదేవిధంగా ఆదిలాబాద్‌లో సిట్టింగ్ ఎంపి సోయంబాపురావువైపు మొగ్గు చూపుతున్నారు. మరోవైపు మహబూబ్‌నగర్‌లో పార్టీలో కీలక పదవుల్లో ఉన్న నేతల్లో పోటీ సాగుతుంది. పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు డికె అరుణ, మరోనేత జితేందర్‌రెడ్డి మద్య గట్టిపోటీ సాగుతుంది. మరోవైపు బిజెపి నేత శాంతకుమార్ ప్రచారం కొనసాగిస్తున్నారు. ఇక మెదక్ టికెట్ రేసులో మాజీ ఎమ్మెల్యే రఘునందర్‌రావు ఉన్నా, మరో అభ్యర్థి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. పెద్దపల్లి టికెట్ మాత్రం స్థానిక నేతలకే వస్తుందన్న ప్రచారం సాగుతోంది. నల్గొండ, వరంగల్ అభ్యర్థులకు సంబంధించిన కొలిక్కి రావాల్సి ఉంది.

కాగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హుటాహుటినా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అయితే అభ్యర్థుల ఎంపికను పూర్తిచేసి ప్రచారాన్ని ముమ్మరం చేయాలని జాతీయ నాయకత్వం ఆదేశాలు జారీచేసింది. ఈ నేపథ్యంలో అభ్యర్థులను కసరత్తు పూర్తిచేయాలన్న లక్ష్యంతో ఆదివారం జాతీయ నేతలతో సమావేశం నిర్వహించి, అభ్యర్థులను ప్రకటించనున్నారు. ఈ నెల 12వ తేదిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో, అంతకంటే ముందే అభ్యర్థులను ఖరారు చేస్తే బాగుంటుందని భావిస్తున్నారు. అందులో భాగంగానే శనివారం కేంద్రమంత్రి ఢిల్లీకి వెళ్లినట్లు సమాచారం. 17 లోకసభ స్థానాలకు గానూ, 9 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా, మరో 8 స్థానాలు పెండింగ్‌లో ఉన్నారు. వీటిని వచ్చే వారం ఖరారు చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్రం నుంచి 17 స్థానాలలో కీలక స్థానాలను గెలుపొందాలన్న లక్ష్యంతో బిజెపి పావులు కదుపుతోంది. అందులో భాగంగానే బలమైన అభ్యర్థులు, ప్రచారాలను ముమ్మరం చేయాలని జాతీయ నాయకత్వం రాష్ట్ర నేతలకు సూచిస్తోంది. ఆదివారం సాయంత్రం ఢిల్లీలో పారీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం కానుంది. సోమవారం లేదా తెలంగాణలో 12న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పర్యటన తర్వాత తెలంగాణకు సంబంధించి తుది జాబితాను ఖరారు చేసే అవకాశం ఉంది.

## మండుతున్న ఎండలు


>> ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోపక్క ఇక నుండి రాష్ట్రంలో వేడి తీవ్రత గత ఏడాది కంటే ఎక్కువగా ఉండొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఎల్‌నినో ప్రభావంతో ఈ సారి ఎండలు ఎక్కువగా ఉంటాయని స్పష్టం చేసింది. అయితే ఏప్రిల్ నెల నాటికి ఎల్‌నినో ప్రభావం ముగియనుందని వెల్లడించింది. కాగా రాష్ట్ర వ్యాప్తంగా గడచిన 24 గంటల్లో జిల్లాల వారీగా నమోదైన గరిష్ట ఉష్ణోగ్రతల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వనపర్తి, వికారాబాద్, సిద్దిపేట్, నిజామాబాద్ జిల్లాల్లో 39.7 డిగ్రీలు, ఖమ్మం, మహబూబ్‌నగర్, గద్వాల, నారాయణ్‌పేటలో 39.6 డిగ్రీలు, హైదరాబాద్, జగిత్యాల, మంచిర్యాల,మేడ్చల్, ములుగు, నాగర్‌కర్నూల్, ఆదిలాబాద్‌లో 39.5 డిగ్రీలు, నిర్మల్, నల్లగొండలో 39.4 డిగ్రీలు, సంగారెడ్డిలో 39.3 డిగ్రీలు, కొత్తగూ డెంలో 39.2 డిగ్రీలు, సూర్యాపేట్, భూపాల పల్లి, రంగారెడ్డి, హన్మకొండలో 39.1 డిగ్రీ లు, మెదక్, కరీంనగర్, కామారెడ్డి, మహబూ బాబాద్‌లో 39 డిగ్రీల మేర ఉష్ణోగ్ర తలు రికార్డయ్యాయి.

# కరెంటు కొరత రానివ్వం

>> చేసిన తదుపరి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. కాగా గృహలక్ష్మి కింద 200 యూనిట్ల విద్యుత్ విషయంలో కొందరికే ఇస్తున్నారు, అందరికీ ఇవ్వాలని కొందరు అంటున్నారని, తాము మళ్లీ చెబుతున్నామని, 200 యూనిట్ల వరకూ కరెంటు వాడుకున్న వారందరికీ ఉచితంగా సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. ప్రజాపాలనలో చేసుకున్న దరఖాస్తుల్లో రేషన్‌కార్డు, విద్యుత్ సర్వీసు నెంబరు కరెక్టుగా వేసిన వారందరికీ ఇప్పుడు ఉచితంగా కరెంటు ఇస్తున్నామని తేల్చిచెప్పారు. ఇప్పటి వరకూ రాష్ట్రంలోని 40 లక్షల 33 వేల 702 మందకి ఉచితంగా జీరో బిల్లులు ఇచ్చాం. రేషన్ కార్డులు లేని వారికి దరఖాస్తు చేసుకుంటే వారికి వచ్చిన తర్వాత వారికి కూడా 200 యూనిట్ల వరకూ ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పారు. కాగా రైతు బంధు కింద 20 వేల కోట్ల రూపాయలు రియల్‌ఎస్టేట్ వారికి, ఇతర అనర్హులకు పంపిణీ చేశారన్నారు. రైతు బంధును ఒక ఎకరాల వారీగా 5 ఎకరాల లోపు ఉన్న వారికి విడతవారీగా చెల్లిస్తామని వెల్లడించారు. ప్రభుత్వం నుండి డిస్కంలకు రావాల్సిన 53 వేల కోట్ల రూపాయలు విషయంలో తగిన విధంగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మహిళందరికీ వడ్డీ లేని రుణాలు ఇస్తామని, ఇందుకు ఈనెల 12వ తేదీన బహిరంగ సభను ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇలా ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలను వడ్డీ లేని రుణాలుగా ఇస్తామని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల చిత్తశుద్ధితో ఉన్నామని, ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని 3 లక్షల 69 వేల 200 రెగ్యులర్, 2 లక్షల 88 వేల కాంట్రాక్టు ఉద్యోగులకు 1వ తేదీనే వేతనాలు ఇచ్చామన్నారు. ఆశావర్కర్, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన పథకం మహిళలకు వేతనాలు సకాలంలో ఇస్తున్నామని చెప్పారు. పెండింగ్ బిల్లులు 37 వేల కోట్ల రూపాయలు ప్రయార్టీ ప్రకారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నాయమని తెలిపారు. మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టబోమని పునరుద్ఘాటించారు.

# ఆర్‌టీసీ ఉద్యోగులకు 21% ఫిట్‌మెంట్

>> ఉద్యోగుల పదవీ విరమణ సమయంలో వడ్డీ లేకుండా చెల్లిస్తామని మంత్రి తెలిపారు. కొత్త పీఆర్‌సీ జూన్ 1వ తేది నుంచి అమలులోకి వస్తుందని మంత్రి స్పష్టం చేశారు. 21 శాతం ఫిట్‌మెంట్ పెంచడంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రూ. 418.11 కోట్ల భారం అదనంగా పడుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ. 280 కోట్ల బాండ్స్ బకాయిలను చెల్లించనున్నట్టు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గతంలోనే ప్రకటించారని గుర్తు చేశారు. బకాయిలను రెండు రోజుల్లోనే విడుదల చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఆర్‌టీసీ కుటుంబాలు తమకు అండగా ఉన్నాయని.. ఇప్పుడు తమ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తరువాత ప్రతి ఏడు బస్సుల్లో .. ఆరు బస్సులు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం కోసం అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం కారణంగా 60 శాతం ఉన్న ఆక్యుపెన్సీ 100 శాతం దాటుతుందని మంత్రి పొన్నం తెలిపారు. సంస్థలో నూతన ఉద్యోగాల నియామకాలు చేపడుతున్నామని.. మే లేదా జూన్ వరకు 3 వేల బస్సులు వస్తున్నాయని తెలిపారు. ఎక్కడ కూడా బస్సులు తగ్గించే పరిస్థితి ఉండదని, కొత్త రూట్లలో బస్సులు నడపాలని డిమాండ్స్ వస్తున్నాయని.. ఈ నేపథ్యంలో డిమాండ్స్‌ను బట్టి బస్సులను పెంచుతామన్నారు. విభాగాల వారీగా ఖాళీ లెక్కలను త్వరలోనే వెల్లడిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వంలో ఆర్‌టీసీ ఉద్యోగుల విలీన అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. 16 శాతం నుంచి 21 శాతం ఫిట్‌మెంట్ పెంచడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు.



పిఆర్‌సి ప్రకటనపై సిఎం రేవంత్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎండి సజ్జనార్, ఆర్టీసీ ఉద్యోగులు

# లేదా! తెలియదా?

>> సెంట్రల్ సాయిల్ అండ్ రిసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త యుసి విద్యార్థి, సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రిసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త ఆర్ పాటిల్, కేంద్రజలసంఘం డైరెక్టర్లు శివ కుమార్ శర్మ, రాహుల్ కుమార్‌సింగ్ బృందం గడిచిన రెండురోజులుగా మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ళ బ్యారేజిలను పరిశీలించింది. మేడిగడ్డ ఆనకట్టలోని కుంగిన పియర్స్,పగుళ్ళు దెబ్బతిన్న ప్రాంతాల్ని పరివీలించింది. అన్నారం ఆనకట్ట సిపేజి వచ్చిన బుంగలు పడిన ప్రాంతంపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. వీటిపై మరింత సమాచారం రాబట్టుకోవడానికి ఉదయం 9గంటల నుంచి కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌లో 2016నుంచి పనిచేసిన ఇంజనీర్లు అధికారులు హాజరై వివరాలు అందించాలని నిపుణుల కమిటీ ఆదేశించింది. దీని కోసం బదిలీఅయినవారు పదవి విరమణ చేసినవారు కూడా రావాలని నిపుణులు ఆదేశించారు. హైడ్రోలోజి డిజైన్, మోడల్‌స్టడీస్,డ్యామ్ కన్‌స్ట్రక్షన్,ఇన్వెస్టిగేషన్,ఆపరేషన్ అండ్ మేంటనెన్స్, క్వాలిటీ కంట్రోల్ విభాగాల్లోని ఇంజనీర్లతో నిపుణుల కమిటీ సమీక్ష చేసివారి రికార్డులను పరిశీలించారు. చంద్రశేఖర్ అయ్యర్ తో కూడిన ఆరుగురు సభ్యులు కలిగిన నిపుణుల కమిటీ తెలంగాణ ఇరిగేషన్ కార్యదర్శి రాహుల్ బొజ్జాతో సమీక్ష చేశారు. తరువాత ఇఎన్‌సిలను ఒక్కొక్కరితో సమావేశమై సమాచారం తీసుకున్నారు. మేడిగడ్డ బ్యారేజి పిల్లరు కుంగుబాటుకు కారణాలు లోపాలు ప్రాజెక్టు నిర్మాణంలో పాలుపంచుకున్న ప్రతి ఇంజనీరు అధికారితో సమీక్ష చేశారు. అదేవిధంగా అన్నారం సరస్వతీ బ్యారేజిలో బుంగలను ఐదు బ్లాక్‌లోని 38వ పియర్ డౌన్ స్ట్రీమ్ వెంట్‌పై కూడా వారు అధికారులతో చర్చించారు.మేడిగడ్డ, కాపర్ డ్యామ్,ఏడవ బ్లాక్ 18,19,20,21 పియర్స్ ఎనిమిదవ బ్లాక్ సంబంధించిన వీడియోలు ఫోటోలతో పగుళ్ళ కొలతలుపై కూడా వారు సంబంధిత ఇంజనీర్లతో కీలకమైన అంశాలను చర్చించారు. ఎన్‌డిఎస్‌ఏ నిపుణుల కమిటి శనివారం సాయంత్రం తిరిగి ఢిల్లీకి వెళ్ళిపోయారు. నాలుగునెలలో వారు నివేదిక ఇవ్వనున్నారు. మరోమారు సమావేశం జరిగే అవకాశం ఉంది.రిటైర్డు అయినవారితో కమిటీ సమావేశంలో మాట్లాడలేదు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డికి బీఫారం అందజేసిన కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి9:** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డికి భారత్ రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు బీ ఫారం అందజేశారు. ఇటీవల బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నవీన్‌కుమార్‌రెడ్డిని కెసిఆర్ ఖరారు చేసిన విషయం తెలిసిందే. నవీన్‌కుమార్ స్వస్థలం నందిగామ మండలం మామిడిపల్లి.ఆయన ఉమ్మడి పాలమూరు జెడ్పీ వైస్ చైర్మన్‌గా సేవలందించారు.

## వారం - వర్జ్యం

తేది: 10-03-2024,ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
అమావాస్య మ 2:30 ,
పూర్వాభాద్ర రా 1:54
వ,ఉ 10:31 -11:55,
దు:సా 04:45 - 05:33,
శుభసమయం- లేదు,
రాహుకాలం - సా . 04:30-6:00 వరకు

## వార్తాఫలం

**మేషం:**పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**వృషభ:**ప్రయాణాలు లాభిస్తాయి.ఆరోగ్య సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**మిథునం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. శుభవార్త వింటారు.

**కర్కాటకం:** బాధ్యతలు పెరిగిన సమర్థవంతంగా నిర్వహిస్తారు.కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

**సింహం:** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. నూతన బాధ్యతలు పెరుగుతాయి.

**కన్య:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయం కలుగును.శిరో వేదన కలుగుతుంది.

**తుల :** నూతన వ్యాపారం ప్రారంభించి విజయవంతంగా కొనసాగిస్తారు.

**వృశ్చికం:**బంధువులను కలిసి కష్టసుఖాలనుపంచుకుంటారు.నేత్ర వ్యాధులు బాధిస్తాయి.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. పనులలో ప్రయత్న లోపం ఏర్పడుతుంది.

**మకరం :**పనులలో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు.కార్యజయం కలుగుతుంది.

**కుంభం:**సోదరుల నుంచి ధనలాభం పొందుతారు.పొగడ్తలకు పొంగిపోవద్దు.

**మీనం :**బంధువులతో ఏర్పడిన వివాదాలుపరిష్కరించుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కౌం, హైదరాబాద్

## కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్‌గోయల్ రాజీనామా

>> సుప్రీంకూడా అసంతృప్తి వ్యక్తంచేసింది. 24 గంటలు కూడా గడవక ముందే మొత్తం నియామక ప్రక్రియ ఎలా పూర్తిచేసారని రాజ్యాంగ ధర్మాసనం ఆశ్చర్యం ప్రకటించింది. అయితే గోయల్ నియామకాన్ని రద్దుచేయలేమని సుప్రీం చెపుతూనే పిటిషన్‌ను పరిశీలనకు తీసుకుంది.

## 13 సీట్లపై ఫ్లాష్ సర్వే

>> పేర్లను హోల్డ్‌లో పెట్టి జహీరాబాద్‌కు సురేశ్ షెట్కార్, మహబూబ్‌నగర్ నుంచి వంశీచందర్‌రెడ్డి, నల్లగొండ నుంచి కుందూరు రఘువీర్‌రెడ్డి, మహబూబాబాద్ నుంచి బల్‌రాం నాయక్ పేర్లను ఖరారు చేసింది. మిగతా స్థానాలు పెండింగ్‌లో పెట్టింది. ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ పంపిన సింగిల్ నేమ్స్‌లో బిఆర్‌ఎస్ నుంచి ఇటీవలే పార్టీలో చేరిన నలుగురు పేర్లు ఉండటం. వారంతా వరుసగా ఉన్న సెగ్మెంట్లలో పోటీకి దించాలని ప్రదేశ్ ఎన్నికల కమిటీ ఏకాభిప్రాయానికి రావడం ఈ సర్వేకు కారణమైనట్లు తెలుస్తోంది. సికింద్రాబాద్ నుంచి బొంతు రామ్మోహన్, చేవెళ్ల నుంచి సునీతా మహేందర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి నుంచి కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి,మెదక్ నుంచి నీలం మధును పోటీకి దించాలని నిర్ణయించింది. ఈ నలుగురు కూడా ఇటీవలే బిఆర్‌ఎస్ పార్టీనుంచి కాంగ్రెస్‌లో చేరిన వారే. అయితే ఈ నాలుగు స్థానాల నుంచి పోటీ చేసేందుకు సిద్ధమైన పార్టీ సీనియర్లు ఆగ్రహంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆ నాలుగు స్థానాలపై అధిష్ఠానం తర్జనభర్జన చేస్తోంది. తాజాగా ప్రకటించిన నాలుగు స్థానాలు కాకుండా మిగతా 13 స్థానాలలో ఫ్లాష్ సర్వే చేయించాలని నిర్ణయించింది. కాంగ్రెస్ పొలిటికల్ స్ట్రాటజిస్ట్ సునీల్ కొనుగోలు నేతృత్వంలోని సర్వే టీం రంగంలోకి దిగింది. సర్వే ఆధారంగానే టికెట్లను ఫైనల్ చేసే అవకాశం ఉంది. పార్టీలో చేరడానికి సంప్రదింపులు జరుపుతున్న వారి అంశాన్ని కూడా సర్వే బృందాలు ప్రస్తావించి ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోనున్నట్లు సమాచారం. మరికొన్ని సెగ్మెంట్లలోనూ జాయిన్ చేసుకోబోయే లీడర్ల గురించి వారిని అభ్యర్థులుగా ఖరారు చేస్తే ఎలా ఉంటుంది? అనే అంశాలపైనా ఫీడ్ బ్యాక్ తీసుకొని సర్వే నివేదికను సమర్పించే అవకాశం ఉంది. పెండింగ్‌లో పెట్టిన స్థానాలపై చర్చించేందుకు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఈనెల 11న మరోమారు భేటీ అయ్యే అవకాశం ఉంది. అప్పటిలోగా ఫ్లాష్ సర్వే పూర్తి చేయాలని సునీల్ కనుగోలు టీంకు సూచించినట్లు తెలుస్తోంది. ఫ్లాష్ సర్వే నివేదికపై సమావేశంలో చర్చించి అభ్యర్థులు తేల్చే అవకాశం ఉందని సమాచారం.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:09/03/24

DAY - SINGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 718927
2nd Prize Rs.7000/- 68971
3rd Prize Rs.3500/-
22089 22945 32383 40842 60773
70942 75263 76758 85221 87834
4th Prize Rs.200/-
0153 1526 1892 3513 3674 4346 6483
7478 8792 9577
5th Prize Rs.100/-
2587 4259 4296 4748 4992 5885 6343
6560 8845 9353
6th Prize Rs.50/-
0167 1692 2892 4689 5799 7571 9081
0237 1757 2918 4810 5978 7672 9148
0291 1807 2940 4904 6210 7810 9202
0294 1902 2942 4917 6262 8180 9387
0417 1962 3100 4919 6424 8183 9422
0513 2102 3144 4935 6463 8383 9512
0564 2196 3236 5006 6725 8446 9624
0595 2214 3675 5019 6907 8454 9642
0682 2419 3745 5048 6929 8583 9783
0999 2455 3862 5064 7118 8780 9896
1057 2470 3964 5118 7162 8831
1256 2487 4113 5220 7231 8833
1264 2538 4560 5320 7366 8877
1472 2664 4574 5439 7429 8885
1480 2791 4600 5793 7448 9066

DAY - KUIL SERIES Dr No:229
1st Prize Rs.100000/- 643452
2nd Prize Rs.7000/- 71896
3rd Prize Rs.3500/-
10018 11066 13229 20241 42581
53640 73588 87832 90981 92034
4th Prize Rs.200/-
0622 1171 1288 1361 2079 3137 4052
4603 6573 6602
5th Prize Rs.100/-
0662 1584 3072 3291 3598 4246 5789
7419 9650 9785
6th Prize Rs.50/-
0020 1538 3618 5398 6714 8033 9075
0145 1551 3633 5624 7057 8069 9114
0267 1578 3725 5710 7140 8090 9566
0297 1585 3797 5809 7196 8134 9676
0338 1652 3915 6101 7219 8144 9687
0484 1708 4028 6160 7301 8199 9769
0614 2164 4109 6193 7350 8217 9866
0630 2471 4339 6198 7421 8415 9906
0850 2548 4422 6228 7478 8491 9915
0907 2914 4646 6323 7518 8562 9985
1020 2977 4654 6398 7522 8603
1093 3003 4754 6420 7530 8783
1369 3358 4814 6494 7536 8854
1416 3474 5022 6645 7742 8877
1419 3487 5036 6695 7872 9062

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:09/03/24

DAY - ROSA SERIES Dr No:229
1st Prize Rs.100000/- 973310
2nd Prize Rs.7000/- 79289
3rd Prize Rs.3500/-
21922 34175 37646 41663 43855
75349 81316 82840 87830 93451
4th Prize Rs.200/-
1454 2203 2676 3022 3693 4127 4496
5057 5844 7580
5th Prize Rs.100/-
2543 3417 3865 4582 4936 5027 6348
7172 8795 8905
6th Prize Rs.50/-
0000 0948 2451 3694 5842 7449 9207
0019 1158 2481 3964 5857 7466 9336
0060 1165 2487 4149 5992 7477 9373
0291 1209 2501 4400 6134 7512 9384
0325 1215 2616 4659 6137 7549 9506
0380 1387 3131 4690 6509 7885 9551
0382 1418 3175 4842 6587 8020 9594
0483 1532 3239 4941 6807 8050 9638
0509 1683 3348 5000 7077 8063 9653
0554 1837 3395 5185 7094 8327 9715
0586 1870 3444 5270 7117 8756
0637 1921 3446 5295 7214 8915
0652 2032 3628 5595 7234 8962
0818 2181 3646 5660 7238 8981
0835 2295 3656 5739 7370 9052

DAY - DEAR SERIES Dr No:229
1st Prize Rs.100000/- 334864
2nd Prize Rs.7000/- 87282
3rd Prize Rs.3500/-
15366 25998 28084 32467 41715
48126 49227 54193 57698 75654
4th Prize Rs.200/-
1322 1651 2428 2725 2852 4589 4871
6687 8693 9603
5th Prize Rs.100/-
1055 1317 2904 4657 5163 5985 6507
7462 8850 9939
6th Prize Rs.50/-
0075 1222 2603 4377 6603 8130 9261
0128 1268 2647 4418 6640 8138 9274
0248 1341 2687 4463 6745 8182 9303
0485 1575 2746 4539 6766 8325 9369
0487 1617 2781 4711 6793 8385 9397
0508 1657 2812 4742 7113 8414 9482
0642 1691 3005 4744 7616 8518 9745
0661 1786 3290 4812 7722 8623 9924
0699 1864 3479 4851 7727 8703 9926
0737 1917 3492 5206 7905 8816 9960
0825 1949 3585 5253 7927 8845
0856 2239 3843 5296 7929 9179
1027 2333 3910 5578 7954 9183
1079 2493 3939 5780 7957 9186
1092 2502 4344 6506 8030 9201

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:09/03/24

DAY - THANGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 362367
2nd Prize Rs.7000/- 39387
3rd Prize Rs.3500/-
14085 19950 23644 28203 32984
41357 42526 81209 98646 99577
4th Prize Rs.200/-
1788 1977 2146 3052 4054 4210 5440
5817 5957 6828
5th Prize Rs.100/-
0054 0331 5438 6978 7310 7805 7914
8527 9375 9584
6th Prize Rs.50/-
0135 2051 3879 5016 6081 7562 9057
0390 2081 4065 5142 6198 7688 9213
0884 2170 4110 5265 6205 7892 9295
1007 2190 4241 5376 6285 7910 9306
1066 2196 4270 5417 6316 7935 9364
1139 2425 4364 5429 6506 8163 9488
1165 2765 4403 5549 6827 8192 9537
1212 2846 4464 5615 6884 8194 9549
1278 3020 4474 5635 7004 8197 9687
1354 3110 4610 5649 7049 8251 9711
1428 3320 4635 5664 7124 8286
1739 3502 4679 5807 7184 8558
1745 3547 4707 5926 7274 8620
1846 3637 4717 5972 7370 8814
1863 3759 4723 6054 7488 8891

DAY - VAIRAM SERIES Dr No:88
1st Prize Rs.50000/- 527200
2nd Prize Rs.7000/- 43760
3rd Prize Rs.3500/-
11540 21813 42310 43430 64101
75947 87299 89095 93716 95505
4th Prize Rs.200/-
1397 2026 4029 4061 4966 6126 6787
6843 7821 7840
5th Prize Rs.100/-
1243 1814 2059 2586 2698 2914 3224
4782 6090 7377
6th Prize Rs.50/-
0255 1664 3723 5293 6659 7943 9183
0292 1745 4016 5425 6873 7962 9274
0357 1924 4077 5467 6983 8115 9416
0552 2025 4168 5471 7177 8550 9509
0565 2085 4228 5616 7252 8574 9528
0698 2091 4310 5806 7297 8608 9620
0976 2118 4705 5834 7411 8634 9651
1101 2127 4719 5861 7455 8638 9660
1102 2174 4759 6018 7459 8673 9745
1306 2202 4908 6212 7493 8686 9882
1340 2339 5090 6271 7545 8711
1368 2780 5174 6335 7605 8783
1493 3311 5180 6361 7659 8851
1558 3458 5227 6413 7759 8934
1607 3498 5232 6471 7841 9056

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:09/03/24

DAY - NALLANERAM SERIES Dr No:229
1st Prize Rs.50000/- 136302
2nd Prize Rs.7000/- 02863
3rd Prize Rs.3500/-
22529 28695 41971 52562 52586
63193 75325 76634 81265 92482
4th Prize Rs.200/-
0207 0695 0923 1604 4021 4295 5342
6231 8581 9157
5th Prize Rs.100/-
2807 3525 3803 4067 4807 5018 5385
6330 7457 9520
6th Prize Rs.50/-
0039 1794 3610 4797 5795 7442 9200
0124 1859 3812 4802 5890 7504 9279
0158 1889 3930 4806 5900 7565 9508
0294 1926 3937 4908 5964 7574 9510
0346 1960 3952 5092 6066 7642 9524
0528 1982 3998 5102 6223 7764 9571
0619 2155 4055 5259 6229 8133 9688
0620 2344 4137 5406 6314 8195 9695
0645 2430 4204 5426 6461 8320 9869
0787 2737 4364 5433 6632 8445 9902
0980 2743 4377 5474 6815 8639
1022 3179 4398 5550 6818 8889
1563 3188 4452 5562 6843 8936
1618 3350 4568 5623 6977 9055
1759 3363 4679 5631 7015 9088

DAY - MANI SERIES Dr No:88
1st Prize Rs.50000/- 262258
2nd Prize Rs.7000/- 37143
3rd Prize Rs.3500/-
00953 22643 44741 54322 54456
56957 74774 83791 92827 93163
4th Prize Rs.200/-
0140 0868 1733 4940 5335 6099 7334
7823 8782 9303
5th Prize Rs.100/-
0112 0275 0586 3471 3884 4299 5750
8051 9748 9846
6th Prize Rs.50/-
0165 1920 3240 4585 6347 7610 9374
0321 1930 3368 4656 6397 7841 9405
0486 1950 3402 4781 6441 7855 9542
0747 1988 3454 4795 6459 8086 9610
1014 2118 3543 4907 6529 8206 9624
1134 2292 3690 4950 6611 8305 9731
1290 2534 3789 4984 6797 8362 9759
1301 2570 3960 5174 6881 8453 9763
1324 2670 3963 5360 6912 8681 9852
1374 2753 4004 5403 7212 8704 9988
1382 2773 4124 5413 7323 8814
1568 2891 4193 5585 7352 8817
1681 3062 4216 6034 7451 9071
1860 3116 4480 6095 7478 9336
1917 3153 4564 6335 7603 9352

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:09/03/24

DAY - KUMARAN SERIES Dr No:229
1st Prize Rs.50000/- 825942
2nd Prize Rs.7000/- 75854
3rd Prize Rs.3500/-
06084 09473 12537 17403 35072
45654 46536 50509 60416 99991
4th Prize Rs.200/-
0349 3000 3585 3936 3976 3979 5047
8508 8980 9413
5th Prize Rs.100/-
2240 2404 2898 3211 3601 3952 4632
6265 7722 8902
6th Prize Rs.50/-
0068 1194 2701 4652 6125 7438 8875
0124 1200 2730 4671 6201 7442 9045
0152 1351 2923 4716 6247 7445 9160
0161 1454 3175 5030 6374 7637 9219
0344 1488 3216 5106 6484 7965 9322
0596 1712 3288 5125 6599 8037 9426
0702 1797 3300 5269 6618 8099 9732
0817 1862 3375 5309 6628 8133 9790
0820 1940 3553 5315 6632 8222 9862
0882 1986 3665 5336 6652 8236 9910
0901 1999 4081 5378 6948 8329
0991 2067 4252 5381 7157 8579
1008 2229 4432 5394 7290 8790
1046 2305 4565 5447 7335 8803
1133 2435 4573 5648 7382 8809

DAY - VISHNU SERIES Dr No:229
1st Prize Rs.50000/- 437919
2nd Prize Rs.7000/- 54522
3rd Prize Rs.3500/-
17909 32050 56324 70607 73500
76486 82926 84424 89829 94098
4th Prize Rs.200/-
0155 1611 3373 3554 4728 4837 5117
5283 7984 8418
5th Prize Rs.100/-
0514 2081 3589 3858 5110 5689 6407
6563 6899 8294
6th Prize Rs.50/-
0019 1691 3118 4777 6382 7473 9315
0044 1777 3438 4884 6484 7588 9388
0090 1810 3671 4993 6512 7704 9454
0166 1824 3688 5018 6678 7970 9487
0261 1923 3703 5020 6692 7975 9538
0505 2012 3753 5021 6711 8027 9580
0580 2252 3783 5219 6735 8089 9745
0587 2490 3855 5398 6835 8610 9856
0652 2502 4067 5422 6970 8613 9874
0750 2510 4189 5541 7148 9070 9948
0758 2589 4475 5775 7236 9076
1077 2644 4608 5777 7290 9138
1313 2676 4664 6306 7317 9239
1370 2759 4696 6343 7410 9253
1615 3088 4717 6376 7439 9275

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:09/03/24

SWARNALAXMI SERIES Dr No:229
1st Prize Rs.50000/- 241808
2nd Prize Rs.7000/- 96617
3rd Prize Rs.3500/-
17442 17752 28748 39301 41329
52438 52969 63995 74725 85952
4th Prize Rs.200/-
0182 0916 1078 3541 3630 4578 8075
8082 8937 9796
5th Prize Rs.100/-
1238 2852 3101 3327 6127 6205 7389
7439 8895 9787
6th Prize Rs.50/-
0177 1564 3022 4756 6097 7691 9227
0366 1646 3217 4895 6104 7723 9234
0663 1847 3654 4932 6132 7765 9268
0667 1862 3777 5101 6242 7788 9345
0708 1882 3962 5311 6955 7902 9387
0780 1980 4019 5358 7016 7982 9470
0815 2139 4025 5629 7056 8027 9646
0851 2325 4245 5649 7199 8200 9914
0930 2405 4249 5716 7224 8374 9961
0982 2458 4372 5727 7343 8500 9994
1323 2547 4456 5756 7351 8688
1421 2776 4513 5783 7435 9041
1515 2835 4564 5963 7437 9123
1558 2856 4601 5989 7523 9148
1560 2904 4657 6064 7577 9179

DAY - LION SERIES Dr No:88
1st Prize Rs.50000/- 527279
2nd Prize Rs.7000/- 84294
3rd Prize Rs.3500/-
16869 38219 49765 51477 62146
73531 84609 95409 95742 95831
4th Prize Rs.200/-
0589 0949 1123 1596 1993 2808 3644
5594 7425 9848
5th Prize Rs.100/-
1597 3414 4197 4439 5766 6661 6921
8440 8757 9957
6th Prize Rs.50/-
0000 1476 3304 4889 6403 7873 9213
0023 1619 3368 5040 6585 7884 9331
0060 1792 3380 5142 6680 8018 9505
0141 1828 3409 5161 6711 8030 9731
0354 1910 3438 5456 6723 8200 9780
0355 1976 3513 5874 6793 8264 9811
0497 2020 3530 5879 7024 8361 9822
0509 2025 3787 5933 7184 8437 9870
0512 2310 4086 6016 7296 8597 9924
1037 2430 4087 6034 7355 8618 9936
1059 2478 4221 6167 7386 8704
1143 2806 4304 6211 7407 8805
1212 2845 4462 6222 7449 8932
1257 2980 4586 6365 7725 9058
1290 3283 4808 6389 7742 9179

# బిజెపికి మాజీమంత్రి రవీంద్రనాయక్ రాజీనామా

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ హయాంలో బంజారాలకు ఎలాంటి న్యాయం జరగలేదని అందుకే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నానని మాజీ మంత్రి బిజెపి నేత ధరవత్ రవీంద్ర నాయక్ తెలిపారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1969 తొలి తెలంగాణ ఉద్యమంతో పాటు 1973లో విద్యార్థినేతగా, బంజారా లంబాడీల సమస్యల పరిష్కారం కోసం గళమెత్తానని గుర్తుచేశారు. బిజెపి ప్రభుత్వం లంబాడా గిరిజనులకు ఏదైనా న్యాయం చేస్తుందని నమ్మి 2019లో ఆపార్టీలో చేరానన్నారు. ఈనాలుగు సంవత్సరాల కాలంలో బంజారా తండాల అభివృద్ధికి తండా ఫైనాన్స్ కార్పొ రేషన్, బంజారా భాషా 'గోర్బోలి'ని రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చుట, సేవాలాల్ మహారాజ్ విడిది చేసిన ప్రాం తమైన హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పదెకరాల స్థలం సేవా లాల్, జగదాంబ భవ్య మందిర నిర్మాణం, ఎపిలోని తిరుపతి కొండపై హాతీరాంజీ మఠానికి సంబంధించిన ఆస్తులు, భూములు, ఆభరణాల రక్షణ కోసం కేంద్ర హోంశాఖ చర్యలు తదితర సమస్యలను కేంద్రం ముందు ఉంచితే ఏఒక్కదానిని పట్టించుకో లేదన్నారు. జీవిత కాలం మొత్తం బంజారాల కోసమే పనిచేసిన తాను బిజెపిలో ఉండి వారి సమస్యలను పరిష్కరించలేక పోయా నని, దీంతో ఆ పార్టీతో ఒరిగేదేముండదని అర్థమైందని అందుకే రాజీనామా చేస్తున్నాని తెలిపారు. తాను ఏ పార్టీలో చేరు తాన న్నది త్వరలో ప్రకటిస్తానని రవీంద్రనాయక్ పేర్కొన్నారు.

**బిజెపిలోకి మాజీ ఎంపి నగేష్..12న అమిత్‌షా సమక్షంలో చేరిక**

ఆదిలాబాద్ మాజీ ఎంపి, బిఆర్ ఎస్ నేత గడ్డం నగేష్ బిజెపిలో చేరనున్నట్లు సమాచారం. ఇప్ప టికే ఆ పార్టీ నేతలతో రెండు సార్లు చర్చలు జరిపారు. ఈనెల 12న కేంద్రమంత్రి అమిత్‌షా సమక్షంలో నగేష్ బిజెపిలో చేరను న్నారు. అదేవిధంగా వరంగల్ జిల్లాలో కీలకనేత సీతారాం నాయక్ సైతం బిజెపి కండువా కప్పుకోనున్నారు. తెలంగాణలో అత్యధిక ఎంపి స్థానాలు గెలుచుకునేలా బిజెపి వ్యూహాలు రచిస్తోంది.

# వారంలో ఐదు రోజులే పనిచేయనున్న బ్యాంకులు

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** వారంలో ఐదు రోజుల పనిదినాలు ఉండేలా చూడాలని బ్యాంకు ఉద్యోగుల సంఘాలు పలుమార్లు విజ్ఞప్తి చేయడంతో అందుకు కేంద్రం సుముఖత కనపరచింది. వారంలో ఐదు రోజుల పని విధానాన్ని ఈ సంవత్సరం నుండి అమలయ్యే అవకాశం ఉన్నట్లు బ్యాంకు ఉద్యోగ సంఘాలు వెల్లడించాయి. దీనికి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపితే జూన్ నెల నుండి అమల్లోకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు స్పష్టం చేశాయి. కాగా పని దినాలు తగ్గినప్పటికీ ఖాతాదరులకు అందించే పని గంటలు తగ్గవని, రోజులో మరో గంటన్నర సమయం పాటు అదనంగా పని చేయడం జరుగుతుందని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాసిన లేఖలో స్పష్టం చేశారు. దీంతో బ్యాంకు ఉద్యోగుల పని దినాలు తగ్గించడంతో పాటు, జీతాల పెంపుదలపై కూడా కేంద్రం త్వరలో ఒక అధికారిక ప్రకటనను విడుదల చేయంది.

# కాంగ్రెస్‌లోకి మార్నేని దంపతులు

**ఆహ్వానించిన రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి**

**వర్ధన్నపేట నియోజకవర్గంలో గులాబీకి దెబ్బ**

**వరంగల్, ప్రభాతవార్త :** ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఆయన సతీమణి ఐనవోలు ఎంపీపీ మధుమతి శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెండ్ మహేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో మార్నేని దంపతులతో పాటు పలువురు డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, మాజీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ గూటికి చేరారు. కాగా, మార్నేని రవీందర్‌రావు మాజీ మంత్రి దయాకర్‌రావు ప్రధాన అనుచరుడు కావడంతో ఉమ్మడి జిల్లాలో ఈ చేరిక హాట్‌టాపిక్ మారింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాగారాజు, యశ్వసినిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌ను కలిసిన కర్ణాటక మంత్రి జమీర్ హామీద్‌ఖాన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 9:** కర్ణాటక మంత్రి జమీర్ హామీద్ ఖాన్ శనివారం ఉదయం తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిశారు. సిఎం రేవంత్‌ను ఆయన మర్యాద పూర్వకంగానే కలిసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కానీ ఈ సందర్భంగా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాల పనితీరు, పథకాల అమలు తీరుపై చర్చించారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ విజయం దిశగా వ్యూహాలపై కూడా వారిద్దరూ చర్చించినట్లు సమాచారం.

# భారతదేశం సంస్కృతి, ఆధ్యాత్మికశక్తికి ప్రతీక

**కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి**

**14 నుంచి 'గ్లోబల్ స్పిరిచువాలిటీ మహోత్సవం'**

**హాజరుకానున్న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్**



శనివారం హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, వేదికపై త్రిదండి చినజీయర్‌స్వామి, రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధ మయానంద తదితరులు

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** భారతదేశం అంటే సంస్కృతి, ఆధ్యాత్మిక శక్తికి ప్రతీక అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. భారత్ స్ఫూర్తితో యావత్ ప్రపంచం ప్రభావితం అవుతుందని తెలిపారు. ఈ మేరకు శనివారం బంజారాహిల్స్‌లోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గ్లోబల్ హార్ట్‌ఫుల్‌నెస్ గైడ్ కమలేష్ డిపటేల్ దాజీ, ప్రఖ్యాత వేదగురువు త్రిదండి చినజీయర్‌స్వామి, రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధ మయానంద తదితరులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 17 వరకు రంగారెడ్డి జిల్లాలోని కన్హా శాంతివనంలో కేంద్ర పర్యాటక శాఖ, హార్ట్‌ఫుల్‌నెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'గ్లోబల్ స్పిరిచు వాలిటీ మహోత్సవ్ 2024'ను నిర్వహించనున్నట్లు తెలి పారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి 15న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ముఖ్యఅతిథిగా హాజరై ఉత్స వాన్ని ప్రారంభిస్తారని... మరుసటి రోజు ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే ముగింపు రోజు 17న ప్రపంచ ప్రఖ్యాత గురువులతో సుమాలోచనలు జరుగుతాయని వెల్లడిం చారు. దేశాన్ని ఆధ్యాత్మిక చింతనతో ఓసానుకూల మార్గం వైపు తీసు కెళ్తున్నామని కిషన్‌రెడ్డి తెలిపారు. ఇది 140కోట్ల ప్రజ లకు గర్వకారణమని సంతోషం వ్యక్తం చేశారు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక చింతన ద్వారా యావత్ ప్రపంచాన్ని మనం ప్రభావితం చేస్తున్నా మన్నాని స్వామి వివేకా నంద మొదలుకుని అనేకమంది మహానుభావులు, గురువులు మన గొప్పతనం, మన సంస్కృతిని ప్రపంచానికి చాటి చెబుతున్నారని తెలిపారు. అందుకే యావత్ ప్రపంచం ఇవాళ భారతదేశంవైపు గౌరవ భావంతో చూస్తుం దన్నారు. కరోనా అనంతరం ప్రజల్లో ఆధ్యాత్మిక భావన మరింత పెరిగిందని భారతదేశంలో హిందూ, ముస్లిం, బౌద్ధ, జైన, సిక్కు మతాలకు పుట్టినిల్లన్నారు. అనేక మతాలు ప్రపంచమంతా విస్తరిం చడం ద్వారా శాంతిని బోధిస్తున్నాయని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# కొండలు, గుట్టలకు రైతుబంధు ఇవ్వకూడదని నిర్ణయించాం

**ప్రజల సొమ్ము దుర్వినియోగం కావడానికి వీలులేదు: భట్టి విక్రమార్క**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 9:** గతంలో రైతుబంధును బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఐదు నెలల పాటు ఇచ్చిందని,తాము వారి కంటే తక్కువ సమయంలోనే అందజేస్తున్నామని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం ఆయన సచివాలయంలో ఆయన మీడియాతో కొండలు, గుట్టలు,రోడ్లకు రైతుబంధు ఇవ్వకూడదని నిర్ణయించుకు న్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం పాత డేటా ప్రకారమే ఇస్తు న్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం కొండలు,గుట్టలు ఉన్న బడాబాబులకు రూ.20వేల కోట్లను రైతుబంధు పేరిట ఇచ్చినట్లు ఇటీవల పేపర్లలో చదివానని పేర్కొన్నారు. ఇది ప్రజల సొమ్ము,ప్రతి పైస ప్రజలకు ఉపయోగపడాలి, దుర్వినియోగం కావడానికి వీలు లేదన్నారు. అందుకనే తాము ప్రకటించిన గ్యారంటీల అమలుకు కొన్ని మార్గదర్శకాలను రూపొందించి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టామని భట్టి తెలిపారు. గత ప్రభుత్వం యాసంగి సీజన్‌లో ఐదు నెలల వరకు రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాల్లో వేసిందన్నారు. కానీ మేము ప్రాధాన్యతా క్రమంలో వ్యవసాయం చేసే వారిని ప్రోత్సాహించాలని రైతు భరోసా డబ్బులను మొదట ఎకరంలోపు, తర్వాత రెండు,మూడు ఎకరాల లోపు ఉన్న రైతులకు జమ చేశామన్నారు. నాలుగు ఎకరాల లోపు ఉన్న రైతులకు జమ చేస్తున్నామన్నారు. ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు త్వరలోనే డబ్బులు జమ చేస్తామని తెలిపారు.

**12న వడ్డీలేని రుణాలు పంపిణీ**

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలకు మహాలక్ష్మీలుగా గుర్తించి గౌరవిస్తున్నామని,ఈ ఐదు సంవత్సరాలలో ఎస్‌హెచ్‌జి మహిళలకు వడ్డీ లేకుండా లక్ష కోట్ల రూపాయలను పంపిణీ చేస్తామని వెల్లడించారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం 10 ఏండ్లుగా ఈ పథకాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఈనెల 12న హైదరాబాద్‌లోని వడ్డీలేని రుణాల పథకాన్ని డ్వాక్రా మహిళ కోసం తిరిగి ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలనకు ఆర్థికంగా చేయూతను అందించి,ఆర్థిక స్వావలంభన కల్పించడానికి ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా కాకుండా పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడానికి మైక్రో స్మాల్ ఇండస్ట్రీ పార్కులను సైతం త్వరలోనే తీసుకువస్తున్నామని వెల్లడిం చారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైన నప్పటికీ వాటిని అధిగమించి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. పదేళ్ల అధికారంలో ఉండి ఇచ్చిన హామీలను అమలుచేయని బిఆర్‌ఎస్‌కు కాంగ్రెస్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. కాంగ్రెస్ ప్రకటిం చిన గ్యారంటీలకు బడ్జెట్‌లో నిధులు సైతం కేటాయించామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగులకు మూడు నెలల్లో 30వేల ఉద్యో గాలు ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం చెల్లించ కుండా రూ. 40వేల కోట్ల బిల్లులను పెండింగ్‌లో తాము అధికారంలోకి రాగానే తొలుత రూ.10 లక్షలలోపుబిల్లులను చెల్లిస్తున్నామని పేర్కొన్నారు.

# ఆస్ట్రేలియాలో విషాదం తెలుగువైద్యురాలు మృతి

**ట్రెక్కింగ్‌కు వెళ్లి కాలుజారి లోయలో పడి మృత్యువాత**

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆస్ట్రేలియాలో తెలుగు వైద్యురాలు మృతి తీవ్ర విషాదం నింపింది.. తన స్నేహితులతోకలిసి సరదాగా గడిపేందుకు ట్రెక్కింగ్‌కు వెళ్లిన యువ వైద్యురాలు ప్రమాదవశాత్తూ లోయలో పడి మృతిచెందింది.. వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లాకు చెందిన వేమూరు ఉజ్వల (23) ఆస్ట్రేలియా గోల్డ్ కోస్ట్‌లోని బాండ్ విశ్వవిద్యాలయంలో ఎంబిబిఎస్ పూర్తి చేసింది. ప్రస్తుతం రాయల్ బ్రిస్బేన్ ఉమెన్స్ హాస్పిటల్‌లో ఆమె పనిచేస్తుంది. మార్చి 2న సరదాగా తోటి స్నేహితులతోకలిసి ట్రెక్కింగ్‌కు వెళ్లారు.. ప్రమాదవశాత్తూ కాలుజారి లోయలో పడి మృతిచెందింది.. అనుకోకుండా జరిగిన ఈ సంఘటనలో ఉజ్వల మరణించటం తల్లిదం డ్రులకు తీరని శోకాన్ని మిగిల్చింది. ఉజ్వల తల్లిదండ్రులు వేమూరు వెంకటేశ్వర రావు, మైధిలి కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాలోనే స్థిర పడ్డారు. కాగా,. ఉజ్వల అంత్యక్రియల నిమిత్తం శని వారం ఆమె భౌతికకాయాన్ని ఉంగుటూరు మం డలం ఎలుకపాడులోని అమ్మమ్మ, తాత య్యల ఇంటికి తీసుకొస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

# ఓరుగల్లు బిఆర్‌ఎస్‌కు బీటలు

**హస్తంలోకి వలుసల జోరు**

**కారుదిగి హస్తం తీర్థం పుచ్చుకుంటున్న గులాబి లీడర్లు**

**పరకాల, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఖాళీ అవుతున్న కారు పార్టీ**

**గులాబి అధినేత కెసిఆర్‌కు షాక్‌ల మీద షాకులు**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** ఒడలు బండ్లు...బండ్లు ఓడలు.. అయితాయన్న నానుడి సామెత గుర్తుకొస్తుంది. ఒకప్పుడు ఉద్యమ పార్టీగా ఉన్న గాలాభిపార్టీకి మాజీ సీఎం బిఆర్‌ఎస్ అధినేత కేసిఆర్‌కు అండదండగా ఉంటూ ఎన్నో తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమాలకు నిలయంగా ఉన్న పోరుగల్లు అయిన ఒరుగల్లులో గులాభి పార్టీ ఎదురులేని శక్తిగా ఎదిగిందన్న విషయం విధితమే. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువైన హస్తం పార్టీవైపు మూడు నెలలు గడువక ముందుకే వలుసలు జోరందుకున్నాయి. చారిత్రాత్మక రాజకీయ చైతన్యం కలిగిన ఒరుగల్లు ఉమ్మడి జిల్లా నుండి బిఆర్‌ఎస్ పార్టీ బడానేతలు మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు ఒరుగల్లు నగర మేయర్‌తో సహా జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, గులాభిని వీడి హస్తం పార్టీ తీర్థం పుచ్చుకోవడం గులాభి అధినేత కేసిఆర్‌కు మింగుడు పడటం లేదు. ముఖ్యంగా వరంగల్, హన్మకొండ జిల్లాలలోని వర్ధన్నపేట, పరకాల, వరంగల్ తూర్పు, పశ్చిమ, నియోజకవర్గాల నుండి గత వారం రోజులుగా గాంధీ భవన్ వేదికగా బిఆర్‌ఎస్ ముఖ్యనేతలందరు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. ప్రధానంగా పరకాల నియోజకవర్గం గులాభి పార్టీకి కంచుకోటలా ఉండేది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో రేవూరి ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాభిష్టం నిర్ణయాలు ఆరు గ్యారంటీల అమలు నిరుద్యోగులకు తీపి కబురు, రైతులకు భరోసా అన్ని వర్గాల ప్రజలను న్యాయం చేసే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు ఆకర్షితులై గులాభి పార్టీని వీడి కాంగ్రెస్‌లోకి క్యూ కడుతున్నారు. అందులో భాగంగానే శనివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూరు మండలాలకు చెందిన బిఆర్‌ఎస్ ముఖ్య నేతలతో పాటు పరకాల మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇటీవలనే నగర మేయర్ గుండు సుధారాణి సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన విషయం విధితమే. వరంగల్ మహానగర మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు వరంగల్ తూర్పు నియోజకవర్గ ముఖ్య నేతలందరు మంత్రి కొండా సురేఖ, మురళీధర్‌రావు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు ముఖ్య నేతలు ఇటీవలనే బిఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. అలాగే వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నేత డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో సహా వర్ధన్నపేట నియోజకవర్గ అన్ని మండలాల ముఖ్య నేతలందరు సీఎం ముఖ్య సలహాదారులు వేంనరేందర్‌రెడ్డి సమక్షంలో శనివారం హస్తం పార్టీలో చేరారు. ఒరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మరికొంత మంది ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడానికి సిద్ధపడుతున్నట్లుగా తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల వేల బిఆర్‌ఎస్ వీడి కాంగ్రెస్ కమలం పార్టీల వైపు చూస్తున్నటువంటి సందర్భంలో ఒరుగల్లు గులాభి పార్టీలో గుబులు మొదలైంది. ఇటీవలనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే మాజీ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సోదరుణి కుమారుడు అభినవ్‌భాస్కర్ కమలం పార్టీలో చేరారు. కాగా ఇటీవలనే ఒరుగల్లు పర్యటనకు విచ్చేసిన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జీ.కిషన్‌రెడ్డి బిఆర్‌ఎస్ సీనియర్ నేత మాజీ ఎంపి ప్రొ.సీతారాంనాయక్‌ను కమలం పార్టీలోకి ఆహ్వానించగా నేడో రేపో ప్రొ.సీతారాంనాయక్ కమలం పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలుస్తోంది. ఇలా అధికార కాంగ్రెస్ పార్టీలోకి, కమలం పార్టీలోకి వలుసలు జోరందుకోవడంతో ఒరుగల్లు గులాబి పార్టీ వాడిపోతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# కనుల విందుగా కాళహస్తి రథోత్సవం

**(శ్రీకాళహస్తి-ప్రభాతవార్త)** 'కైలాస వాసీ భగవాన్ శ్రీకాళహస్తీశ్వరవః కరోతు నిత్యకళ్యాణం కరుణా వరుణాలయః', హర హర మహాదేవ శంభోశంకర,'జై కాళి, జై జై భద్రకాళి' అంటూ గౌరీ శంకరుల రథాలు పురవీధుల్లో ఊరేగాయి.శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగుమాడా వీధుల్లో సుమారు మూడు లక్షల మంది వరకు కైలాసనాధుని రథోత్సవంలో పాల్గొన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా శనివారం రథోత్సవానికి వచ్చిన జనం రాత్రి తెప్పోత్సవం వరకు నిరీక్షించటం కనబడింది. మహాశివరాత్రి జనజాగరణ శుక్రవారం, రథోత్సవం శనివారం రావటంతో జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. ఉత్సవాల్లో యువత అధికంగా కనబడ్డారు. మహాశివరాత్రి జన జాగరణకు వచ్చిన పల్లెల్లోని జనం రథోత్సవం వరకు స్వామి అమ్మవార్ల సేవలో గడిపారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రథోత్స వానికి సంబంధించి హాలాహలాన్ని సేవించిన గరళకంఠుడు పనర్జన్మ ఎత్తినట్లు తమ ఆరాధ్యదైవాన్ని ఊరేగిస్తూ నిర్వహించే ఉత్సవాన్ని రథోత్సవం అని అంటారని చెబుతారు.

**అలంకార మండపంలో ప్రత్యేకాలంకారంః** శుక్ర వారం అర్ధరాత్రి దాటిన తరువాత నందిసేవలో పాల్గొన్న స్వామి అమ్మవార్లను ఉదయం లింగోద్భవ అభిషేకం అనంతరం ప్రకటించిన వేళ ప్రకారం ఉదయం పదిగంటలకే ముస్తాబు చేసారు.దేవాలయంలో ప్రదక్షిణలు జరిపిన తరువాత శాస్త్రోక్తంగా పాతాళవినాయక ఆలయం ఎదురుగా ఉన్న శివయ్యగోపురం గుండా రాజగోపురం నుంచి నిష్క్రాళ, మురారి వారి మండపం వద్దకు తీసుకొచ్చారు. మేళ తాళాలు, మంగళవాయిద్యాలు,వివిధ నాట్యాలు చేసే బృందాలు, భారీ ఎత్తున భక్తులకు కనువిందుచేసే అంశాలతో ముందుకు సాగారు.మండపాల వద్ద వేదపండితులు వేదమంత్రాలను పఠిస్తుండగా ఆలయప్రధార్చకులు డాక్టర్ ఎస్ఎంకె స్వామి నాధన్ గురుకుల్ హోమం పెట్టి పూజలు జరిపి సంకల్పం చేసారు.ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు కోనేటి జగదీశ్వరరావు కుటుంబ సభ్యులు సంకల్పం చేయగా అలాగే అదిధులు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధర్మకర్తల మండలి సభ్యులుతో సంకల్పం చేసి పూజలు జరిపారు.ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు హాజరయ్యారు.

**శాస్త్రోక్త పూజలు - సాగిన గౌరీశంకరుల రథాలు** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించబడుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆరవ రోజు రథోత్సవం ఘనంగా విజయవంతంగా సాగింది.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో బాహాబాహి

**కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం**

**ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ జోక్యంతో సద్దుమణిగిన వివాదం**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్ వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొని తోపులాట వారకు వెళ్లడంతో పోలీసులు ఇరు వర్గాలకు సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణ గింది. జగిత్యాల జిల్లా కేంద్రంలోని అర్బన్, రూరల్ తహశీల్దార్ కార్యాలయాల ఆవరణలో శనివారం జగిత్యాల టౌన్, రూరల్, అర్బన్



వాగ్వాదానికి దిగిన కాంగ్రెస్, బిఆర్‌ఎస్ నాయకులు

మండలాలకు సంబం ధించిన కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ 303 చెక్కులను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇటీవల జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ రెబల్ అభ్యర్థి అడువాల జ్యోతికి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల మద్దతుతో గెలుపొందగా సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్ కళ్యాణలక్ష్మి గురించి మాట్లాడిన విషయాన్ని జీర్ణించుకోలేక అక్కసుతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రస్తావించడంతోపాటు బిఆర్‌ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ముందుందని,కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు విషయం ఏమైందని మాట్లాడుతుండగా కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు.దీంతో ఒక్కసారిగా ఇరు పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఫ్లెక్సీలలో ప్రోటోకాల్ పాటించలేదని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. దీంతో ఒక్కసారిగా బిఆర్‌ఎస్,కాంగ్రెస్‌నాయకులు వేదిక మీద ఉన్న నేతలముందే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది.ఏంజరుగుతుందో తెలియని పరిస్థితి రావడంతో ఇరువర్గాలను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శాంతింపజేశారు. ముఖ్య అతిథిగా ఉన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జోక్యం చేసుకుని సంక్షేమ పథకాల పంపిణీలో ఇటువంటి ఘర్షణ వాతావరణం మంచిది కాదని అందరూ సహకరించాలని సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.అలాగే కళ్యాణలక్ష్మి చెక్కులతో పాటు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ లబ్దిదారులకు కొద్ది దూరంలో మాజీ సిఎం కెసిఆర్,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఫోటోలు ఉన్న బ్యాగులలో చీరలు పంపిణీ చేయడానికి కారులో చీరలు తీసుకురాగా ఇక్కడ పంపిణీ చేయవద్దని,మరోచోట లేదా లబ్దిదారుల ఇండ్లకు వెళ్లి ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు అడ్డుచెప్పడంతో బిఆర్‌ఎస్ నాయకులు తీవ్ర అభ్యంతరం తెలుపడంతో ఇరువర్గాల మధ్య మరోసారి గొడవ జరిగింది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**ఆరు గ్యారంటీలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**మహిళలకు రైల్వేల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి**

**రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకెళ్తా : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత ఆర్థిక భారం పడ్డా ప్రజా సంక్షేమం కోసం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. జగిత్యాలలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శనివారం పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని ఆర్థిక వ్యవస్థ లోటుందని ఆర్థిక భారం అయినప్పటికీ ప్రజలకిచ్చిన వాగ్దానాలను సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నూటికి నూరు శాతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్లలోపు గృహ విద్యుత్ మాఫీ,500 లకే సిలిండర్,10 లక్షలకు ఆరోగ్యశ్రీ పెంపు అమలు చేశామని,11న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంబిస్తామని చెప్పారు.రైతులకు మద్దతు ధర కల్పించి కల్లాల వద్ద ధాన్యం కొనుగోలుచేసి రైతుల కండ్లలో సంతోషాన్ని నింపుతామని లక్ష్మణ్‌కుమార్ ప్రకటించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీటవేస్తూనే అన్నివర్గాలను,అన్నిరంగాలను అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 7 తర్వాత పెళ్లైన పేదింటి ఆడ బిడ్డకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారంపథకం వర్తిస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతమైందని దీనికోసం ప్రభుత్వం ఆర్టీసికి 300 కోట్లు రిపేమెంట్ చేసిందన్నారు.200 యూనిట్ల లోపు వాడుకున్న గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సౌకర్యం తెలంగాణలో చేపట్టగా 90 శాతం ప్రజలకు ఉపయోగపడుతుందని 200 యూనిట్ల కంటే ఎక్కువ కాల్చిన ఈ 200 యూనిట్లు ఉచితం మిగతాది డబ్బులు కట్టాలి,కానీ తెల్ల రేషన్‌కార్డు ఉండాలన్నారు.

దేశంలో ఎక్కడా లేని పథకం 500 లకే సిలిండర్ అందిస్తున్నామని అన్నారు.దేశవ్యాప్తంగా రైల్వేలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి జీవన్‌రెడ్డి సూచించారు.రైల్వేలో జనరల్ బోగిల్లో ఈ సౌకర్యం వర్తింపచేస్తే బాగుటుందని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకెళ్తానని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు.

జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ గత బారాసా ప్రభుత్వం ప్రజోపకర పథకాలను ప్రవేశపెట్టిందని చెప్పారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి పథకాన్ని దేశంలో ఎక్కడా లేని రాష్ట్రంలో కేసిఆర్ ప్రవేశపెట్టారన్నారు.కెసిఆర్ ముందు చూపున్న నాయకుడని ప్రశంసించారు.జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి,కౌన్సిలర్లు ఎంపిపి,కాంగ్రెస్ బిఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెండువేల ఇరవైమూడులో వర్షాభావ పరిస్థితుల కారణంగా కర్ణాటకలో అత్యంత తీవ్రమైన నీటి ఎద్దడి నెల కొంది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నివాసంలో కూడా వాటర్ ట్యాంకర్లతో నీరు రవాణ చేయాల్సిన పరిస్థితి దాపురించింది. బెంగుళూర్‌లో ఒకప్పుడు 7వందల నుంచి 8వందల వరకు తీసుకునే ట్యాంకర్ ధర నీటి కొరత కారణంగా 15 వందల నుంచి 18 వందలకు పెరిగింది. నీరు ప్రకృతి ప్రసాదం. మానవ నాగరికత జలంతో ముడిపడి ఉంది. నీటిని కొత్తగా సృష్టించలేం. నీటి వనరులు కాలుష్య కాసారాలుగా మారినాయి. తాగునీటి ఎద్దడి గండం నుంచి తప్పించుకోవాలంటే జలసిరులతో రాజకీయాలు చేయడం మానుకోవాలి. బహుళార్థక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ చేసే (శవపరీక్ష) ఆధారంగా గణన చేసి ప్రయోజనం వ్యయ నిష్పత్తికి (బిసిఆర్) పరిమితం చేసి పంచభూతాల్లో ఒకటైన జలం విలువను కించపరచడం తగదు. జలమే జీవమన్న స్పృహ ప్రతి ఒక్కరిలో రావాలి.ఎండలు ముదురుతుండడంతోనే తెలుగు రాష్ట్రాలలో గొంతులు ఎండుతున్నాయి. రిజర్వాయర్లు, భూగర్భజలాలు అడుగంటి తరిగిపోతున్నాయి. ఖమ్మం జిల్లాలో గత ఏడేళ్లుగా ఏ నీటిఇబ్బందులు ఎదుర్కొని రైతాంగం వరిపైరు ఎండి మాడిపోవడంతో పొట్ట దశలో ఉన్న వరిపంట కాపాడటానికి పాలేరు జలాశయంపై దండెత్తి గేట్లు ధ్వంసం చేసి ఎత్తినీటి విడుదల చేసుకొనడం తీవ్రకలకలం రేపింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా తాగునీటి సాగునీటి గండం పాలకులను ఇరుకున పెడుతున్నది. హైదరాబాద్, విశాఖపట్నం కర్నూల్ అనంతపురం,నిజామాబాద్ ఆదిలాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ముప్పైఏడు పట్టణ, నగరాల్లో తాగునీరు కొరత మెడపై కత్తిలా వేలాడుతోన్నది.

# తెలుగు రాష్ట్రాలకు జల 'గండం'

భాగ్యనగర్ భాస్కర్‌కుమార్

'నీళ్లు లేని ఎడారిలో కన్నీళ్ళైనా తాగి బ్రతకాలి " సి. నారాయణరెడ్డి అన్నట్లు వేసవి వాకిట్లోనే జనం తాగు నీటికి మైళ్ళు నడిచే పరిస్థితి దాపురించింది. భారతదేశం మొత్తం దాహార్తిలో ఉంది. తెలుగురాష్ట్రాలలో జలాశయాలలో నీరు నిండుకోవడం మరోవైపు భూగర్భజలాలు పాతాళంలోకి పడిపోవడంతో కోటి 43లక్షల మంది ఉభయ రాష్ట్రాలలో తాగునీటి కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా కాంపోజిటివ్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ 2018లో వెల్లడించిన నివేదిక ఇప్పుడు యథార్థం అని కళ్లకుకట్టినట్లు మనకు అనుభవపూర్వకంగా తెలుపుతోంది. దేశచరిత్రలోనే అత్యధిక తాగు నీటి సంక్షోభాన్ని 2024వేసవి నుంచి చవిచూడబోతున్నామని వారి నివేదిక తెలిపింది. రక్షిత మంచి నీరు లభించక దేశంలో రెండులక్షల మంది ఏటా మరణిస్తారని వారు నివేదికలో పేర్కొన్నారు. దేశంలో 60కోట్ల మంది తాగునీరు దొరకక మలమలా డిపోతారని భవిష్యత్ చిత్రీకరణ చేశారు.ప్రభుత్వాలు తేరుకోవాలని లేకపోతే 2025 నాటికి కోట్లాది మంది తీవ్రమైన నీటి ఎద్దడిబారిన పడి జీవన్మరణ సమస్య ఎదుర్కొంటారని ఆ సంస్థ హెచ్చరికలు చేసింది. ముఖ్యంగా భూగర్భజలాల నీటి మట్టాలు ప్రమాదకరంగా పడిపోకుండా చర్యలు చేపట్టాలని తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలవైపు రైతులను మళ్ళించాలని ప్రభుత్వాలకు సలహాలు ఇచ్చింది. విద్యుత్ రాయితీలు, సాగు నీటిరాయితీలపై పునఃసమీక్ష చేసుకోవాలని లేకపోతే ఇప్పటికే ప్రపంచంలో 180 దేశాలలో రక్షిత మంచినీటి వాటా సూచికలో 141స్థానంలో ఉన్న భారత దేశం మరింత దిగజారేపరిస్థితి నెల కొంటుంది. తెలుగు రాష్ట్రాలలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. అందుబాటులో ఉన్న నీటి నిల్వలలో దాదాపు 73శాతం కలుషితమైన నీరే మన చుట్టు ఉంది. దీనికి తోడు కృష్ణాబేసిన్‌లో ఈ యేడు వర్షాపాతం తగ్గడంతో దక్షిణ తెలంగాణ జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కర్నూల్, ఉమ్మడిప్రకాశం,ఉమ్మడి గుంటూరు,ఉమ్మడి కృష్ణా జిల్లాలో నీటి కటకట ఫిబ్రవరి రెండో వారం నుంచి ఏర్పడింది. 2023అక్టోబర్ 6న కృష్ణా నదియాజమాన్య బోర్డు త్రిసభ్యకమిటీ సమావేశంలో ఈ యేడు కృష్ణాజలాలను సాగునీటికి వినియోగించకూడదని తీర్మానం చేసినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులను నియంత్రించలేకపోయింది. ఫలితంగా ఇప్పటికే 51 టిఎంసిలను కృష్ణాబేసిన్ బయటకు తరలించడంతో తాగునీటి కటకట మొదలైంది, కర్నూల్ జిల్లా గోనెగండ్ల మండలంలోని హెచ్‌కైరావడి గ్రామంలో తీవ్రనీటి ఎద్దడి ఉండటంతో అక్కడి సర్పంచ్ సువర్ణమ్మ కూడా గ్రామం విడిచి వలసవెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. గ్రామ అవసరాల



కోసం హంద్రీనదిలో వేసిన తొమ్మిది బోర్లలో ఐదు ఎండిపోయాయి. మిగిలిన నాలుగు బోర్లు రోజుకు గంటకంటే ఎక్కువ నీటిని తోడుకోలేని పరిస్థితి దాపురించింది. ఈ గ్రామంలో ఆరు వేల జనాభా వుంటే ఫిబ్రవరి రెండోవారం నుంచే నాలుగు రోజులకొకసారి తాగునీటిని విడుదల చేస్తున్నారు. జిల్లా పంచాయతీ అధికారులు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తక్షణమే సమస్య పరిష్కరించాలనుకున్నా నీటివనరుల లభ్యత ఇబ్బందిగా మారింది. కృష్ణా జిల్లా కూడా తాగునీటి సమస్య పరిష్కారం కోసం జడ్పీచైర్‌పర్సన్ ఉప్పాల హారికతో కలిసి కలెక్టర్ పి రాజాబాబు తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రాంతాలలో పర్యటించి సమస్య పరిష్కారం కోసం కార్యాచరణ చేస్తున్నారు. బంటుమిల్లి మండలం మల్లేశ్వరం మెగా రక్షిత మంచినీటి చెరువు కృత్తివెన్ను మండలం శీతనపల్లి మెగా రక్షిత మంచినీటి చెరవు,పల్లెపాలెం చెరువులపై విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసి సాగునీటికి వినియోగించడంతో తాగునీరు అందక ప్రజలు దాహార్తితో విలవిలలాడుతున్నారు. అల్లూరి సీతారామారాజు జిల్లా గూడెం కొత్తవీధిలో పంచాయతీ చిన్న అగ్రహారం ఆదివాసిలు తాగునీటికి అల్లాడిపోతున్నారు. కిలోమీటర్లు పొలాలగట్లపై నడిచి దూరంగా ఉండే ఊటగెడ్డకు పోయి నీళ్లు తెచ్చుకుంటున్నారు. సత్యసాయి జిల్లా ఆగళి మండలంలో ఆరునెలలుగా ఎన్టీఆర్ సుజల స్రవంతి నీరు రాకపోవడంతో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు.ఇనగలూరులో తాగునీటిసమస్య తీవ్రంగాఉంది. వేసవి ప్రారంభంలోనే సత్యసాయి జిల్లా మడకశిర మండలంలోని గ్రామాలలో తాగునీటి ఎద్దడి తీవ్రమవుతోంది నీకంఠాపురం, దాసప్పపాళ్యం కదిరేపల్లి, కంబాలపల్లి, వైబీహళ్ళీ కోడిగానిపల్లి, టిడిపల్లి,డిరామగిరి అచ్చంపల్లి యురంగాపురం గ్రామాలలో తీవ్రవర్షాభావ పరిస్థితి కారణంగా భూగర్భజలాలు బాగాతగ్గాయి. చాలా గ్రామాలలో బోర్లు కూడా ఎండిపోయాయి. బిందెడు నీటి కోసం చాలా సేపు వేచి వుండాల్సి వస్తున్నది.పెనుకొండ పట్టణంలో తాగునీటి కొరత బాధను చూడలేక ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శితెలిపారు. శ్రీశైలం నాగార్జునసాగర్ జలాశయాలలో నీరు అడుగంటడంతో హైదరాబాద్ మహానగరంతోపాటు మహబూబ్‌నగర్,నల్లగొండ జిల్లాలో కూడా తాగునీటికి ఇబ్బంది నెలకొంది. నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 518 అడుగుల మేరకు నీటి మట్టం ఉన్నది. ఎన్‌ఎస్‌పిలో డెడ్‌స్టోరేజి లెవల్ 510 అడుగులుకు చేరితే హైదరాబాద్ నీటి సరఫరాపై ప్రభావం చూపుతుంది. సాగర్ ఫోర్‌షోర్‌లో అత్యవసర మోటార్లు ఏర్పాటు చేసి తాగునీరు హైదరాబాద్‌కు అందించాల్సి వుంటుంది. జూన్‌లో వర్షాకాలం మొదలవుతుంది. నాగార్జునసాగర్‌కు జులై ఆగస్టులో వరద వచ్చే అవకాశం ఉంటుంది. అంటే వచ్చే ఆరునెలలు ప్రస్తుతం ఉన్ననీటితో దాహార్తి తీర్చుకోవడం దక్షిణ తెలంగాణ జిల్లాలకు కష్టమే. జూరాలనుంచి 0.4 టిఎంసి తాగునీరు, రామనపాడు నుంచి 0.208టి.ఎం.సి శ్రీశైలం ఎల్లవేరు రిజర్వాయర్ నుంచి 1.765టి. ఎం.సిలు, పాలేరు రిజార్వాయర్ నుంచి 1.443 టిఎంసిలు, ఉదయసముద్రం నుంచి 0.35, అక్కమ్మపల్లి నుంచి 7.584, పెండ్లిపాక నుంచి 0.0191టిఎంసిలు మొత్తం 11.769 టిఎంసిలు తాగు నీరు అవసరం ఉంది. దీనికోసం పొరుగున ఉన్న కర్ణాటక నుంచి నీరు తెచ్చుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యోచిస్తున్నారు. ఆ దిశగా చర్యలు కూడా చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం భీంపూర్, బొజ్జ కొలాంగూడలో గిరిజనులు తీవ్రంగా తాగునీటి ఇబ్బంది పడుతున్నారు. తాంశి తలమడుగు బేలా ఏరియాలో కూడా భూగర్భజలాలు అడుగంటాయి. ఎస్సారెస్పీలో కూడా నీరు అడుగంటడంతో ఉత్తర తెలంగాణలో నీటి ఎద్దడి దశాబ్దం తరువాత మొదలైంది. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడంతో అందులో నిల్వ ఉన్న 11 టిఎంసిల నీటిని కిందికి వదిలారు. అదే విధంగా అన్నారం బ్యారేజి, సుందిళ్ల బ్యారేజి నుంచి కూడా నీటిని వదిలిలేశారు. ఎల్లంపల్లిలో 11టి.ఎం.సి నీరు ఉంది పెద్దపల్లికి రోజు 120 ఎంఎల్‌డి, మంచిర్యాల పట్టణం 80 ఎంల్‌డి, ఇది కాకుండా గ్రామాలకు మిషన్ భగీరథ కోసం సరఫరా చేయడం కూడా ఇబ్బందిగా మారింది. కరీంనగర్, జగిత్యాల జిల్లాలో తాగునీటి ఎద్దడి మొదలైంది. ఓదెల జూలపల్లి, కాల్వా శ్రీరాంపూర్, చిన్నరాతుపల్లి, శనిగరం, ఉప్పుల, కమలాపూర్, జమ్మికుంట, హుజురాబాద్, రేగొండ, భూపాలపల్లి, పరకాల బెల్ట్‌లో తాగునీటి సమస్య మొదలైంది. మార్చి మొదటివారం లోనే ఉత్తర తెలంగాణలో 3907 హబిటేషన్‌లలో ట్యాంకర్లతో నీటిని రవాణ చేస్తున్నారు. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలో బావులను వ్యవసాయ బావులను అద్దెకు తీసుకొని గ్రామీణుల తాగునీటి అవసరాలు తీర్చేందుకు మిషన్‌భగీరథ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దక్షిణ తెలంగాణతోపాటు హైదారాబాద్ దాహార్తి తీర్చడానికి అలమట్టి నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి నీళ్లు తెప్పించుకుంటామనే ధీమా నానాటికి సన్నగిల్లుతోంది. బెంగుళూర్ నగరంతోపాటు కర్ణాటక రాష్ట్రంలో నానాటికి నీటిసమస్య పెరిగిపోతున్నది. నీటి ఎద్దడి కారణంగా ఇప్పటికే స్కూళ్లు, కోచింగ్‌సెంటర్లు మూసిసేని ఆన్‌లైన్ విధానంలో క్లాస్‌లు నిర్వహిస్తున్నారు. బెంగుళూర్‌లో నీటిని కార్లు కడగటానికి గార్డెనింగ్‌కు నిర్మాణ పనుల క్యూరింగ్‌కు, వాటర్ పౌంటెన్లకు రోడ్ల నిర్మాణంకు ఉపయోగించకూడదని నిషేధం విధించింది. ఒకవేళ ఎవరైనా నిషేధంను ఉల్లంఘిస్తే ఐదువేల రూపాయల జరిమాను ప్రకటించింది. బెంగుళూర్‌లో వేలాది బోర్‌వెల్స్ ఎండిపోయాయి. ●

# 'న్యాయ' రాజకీయం!

పశ్చిమబెంగాల్

ఎ.వి.వి ప్రసాద్

ఒక రాజకీయ నాయకుడు పార్టీ మారితే అది ఆశ్చర్యపోవలసిన విషయమేమీ కాదు. కానీ సమాజంలో 'మూడవ పిల్లర్'గాఉండే న్యాయవ్యవస్థకు చెందిన ఒకఉన్నత స్థాయి వ్యక్తి హఠాత్తుగా రాజకీయాల్లోకి ప్రవేశిస్తే? అది సంచలనమేకాదు, అనేక అనుమానాలు కూడా కలిగిస్తుంది. కోల్‌కతాలో అభిజిత్ గంగోపాధ్యాయ్ అనే హైకోర్టుజడ్జిరెండు రోజుల క్రితం తన భవిష్యత్ దిశను మార్చుకుంటూ తీసుకొన్న చర్య దేశం యావత్తు ఆయనపై దృష్టిని కేంద్రీకరించేట్లు చేసింది.గతమంగళవారం ఆయన పదవికి రాజీనామా చేసి,తర్వాత రెండు రోజుల్లోనే గురువారం (7,మార్చి) బిజెపిలో చేరారు. రాజీనామా చేయడం, ఓ రాజకీయ పార్టీలో చేరడం ఆయన వ్యక్తిగత విషయమే కావొచ్చు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఆయన ఇచ్చిన కొన్ని తీర్పులు రాజకీయంగా వివాదస్పదం కావడంతో, ఇప్పుడు చేసిన రాజకీయ అరంగేట్రం అందరికి ఆశ్చర్యం కలిగించింది. రాజకీయ పార్టీలలో అవినీతిపరులు ఎక్కువనీ,ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌లో అవినీతి మరింత ఎక్కువనీ ఆయన అభిప్రాయం. గతంలో వివిధ కేసులకు సంబంధించి ఆయన ఇచ్చినతీర్పులు కూడాఅటువంటివే. టిఎంసికి వ్యతిరేకంగా తాను ఎంత పోరాటమైనా చేస్తానని రెండు నెలలక్రితం ఒక సందర్భంలో అన్నప్పుడే ఆయన కదలికలపై చాలామందికి అనుమానం కలిగింది. ప్రధాని మోడీని ప్రశంసిస్తూ కొన్నిసమావేశాలలో ఆయన చేసినవ్యాఖ్యలు అటువంటి అనుమానాలకు బలం చేకూర్చాయి. అంతలోనే ఆయన రాజీనామా చేయడం, బిజెపిలో చేరడం కూడా జరిగిపోయాయి. ఉపాధ్యాయ భర్తీ కుంభకోణంపై గతంలో ఆయన ఇచ్చినతీర్పు చాలా సంచలనం కలిగించింది. ఆ తరువాత కూడా ఆ మూసలోనేఆయన మరికొన్ని తీర్పులు ఇచ్చారు. తృణమూల్ కాంగ్రెస్‌ను, ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఇరుకున పెట్టే విధంగా ఆయన చేస్తున్నవ్యాఖ్యలతో ఏం జరగబోతున్నదో అందరూ గ్రహించినా, ఇంత త్వరగా పదవి నుంచి తప్పుకొని బిజెపిలో చేరతారని ఎవరూ అనుకోలేదనే చెప్పాలి. జస్టిస్ గంగోపాధ్యాయ కోల్‌కతా హైకోర్టులో 2018 మే 2న అడిషనల్ జడ్జిగా చేరారు. తర్వాత రెండేళ్లకే పర్మినెంట్ జడ్జిగా ఆయన పదోన్నతి పొందారు.ఆయన ఇచ్చే తీర్పులు తరచుగా వివాస్పదమైనా, ధైర్యంగా తీర్పులు చెబుతారనే పేరుండడంతో, 'రాజకీయ ఆశ్రయం' రక్షాకవచంగా ఉంటుందని ఆయన భావించిఉండవచ్చుననుకొంటున్నారు. తృణమూల్ కాంగ్రెస్‌లో 'రెండోబాస్'గా ఉన్న అభిషేక్ బెనర్జీతోగలతగాదా వల్లనే అభిజిత్ రాజకీయాలలోకి వచ్చి ఉంటారని కూడా పలువురు భావిస్తున్నారు. మరో ఇద్దరు అరెస్టయితే టిఎంసియే ఇక ఉండదని అభిజిత్ తరచుగా వ్యాఖ్యానించడం అందుకేననీ,వ్యక్తిగతభద్రత పెంచుకొనడానికే రాజకీయాల్లోకి వచ్చారనీ వారు పేర్కొంటున్నారు. జస్టిస్ అభిజిత్ ఇచ్చిన తీర్పుల వల్ల గతంలో పలువురు టిఎంసి నేతలు అరెస్టవడంతో ఒక జడ్జిగా ఆయనకు తగినంత భద్రత ఉన్నా, ప్రమాదం ఎదురవబోతుందనే అనుమానం కూడాఉంది. తృణమూల్ సర్కార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి 14 ఉదంతాల్లో సిబిఐ దర్యాప్తునకు ఆయన ఆదేశించడంతో 'రాజకీయ శత్రువులు' అధికంగా ఉండడంలో ఆశ్చర్యంలేకపోయినా, ఆయనే రాజకీయాల్లోకి ప్రవేశించడం అందరికి ఆశ్చర్యంకలిగిస్తోంది.ముల్లును ముల్లుతోనే తీయాలనే విధానం ఆయనలో ఎక్కువగా కనిపిస్తోంది. ఆయన ఉత్తర్వులకారణంగానే,2022లో ఉన్నత విద్యాశాఖమంత్రిగా ఉన్న పార్థా ఛటర్జీతోపాటు మరికొందరు అరెస్టయ్యారని చెప్పుకొన్నారు. అవినీతికి వ్యతిరేకంగా జరిపే పోరాటంలో తాను ముందుటానని ప్రకటించిన అభిజిత్ సొంతంగా ఉద్యమం నడిపితే బాగుండేదని కూడా కొందరు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.గతంలో అటువంటి ఉద్యమాలు నడిపిన ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల తర్వాత అధికారంలోకి వచ్చి ఎలా మారారో అందరూ చూస్తూనే ఉన్నారు గనుక అభిజిత్ కూడా అదేదారిలో వెళ్తారని వారు అనుకున్నారు.కానీ ఆయనసొంత ఉద్యమమో, సంస్థనో నడపడంగాక ఏకంగా బిజెపిలో చేరడంతో ఆయనచాలా వ్యూహాత్మకంగానే ముందుకు వెళ్తున్నారని కూడా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. చాలా అత్యున్నతస్థానంలో ఉన్న అభిజిత్ రాజకీయాల్లోకివచ్చి ఎన్నికలలో పోటీచేస్తే దానిప్రభావం ఇతరులపై అధికంగానేపడే అవకాశం ఉంది. గతంలో జస్టిస్‌రంగనాథ్ మిశ్రా,జస్టిస్‌కోకాసుబ్బారావు,జస్టిస్ ఫాతిమా, జస్టిస్ రంజన్ గొగొయ్ వంటి కొందరు కీలక వ్యక్తులు కూడా రాజకీయ ప్రవేశం చేసినా,వారు ఇలా పదవిని మధ్యలోనే వదిలిరాలేదు. తాము అధిష్టించిన పదవులలో రిటైర్ అయిన తర్వాత, కాలక్షేపంగా రాజకీయ ప్రవేశంచేసినావారు ఎక్కువ ప్రభావం చూపలేదు. కానీ అభిజిత్ ఇంకా కొంత సర్వీసు ఉండగానే దానిని త్యజించి రాజకీయాలలోకి రావడంతో ఆయనపై ఎలాంటిఒత్తిడులు పనిచేసి ఉంటాయనే కోణంనుంచి కూడా పలువురు ఆలోచిస్తున్నారు. జడ్జిల వంటి రాజ్యాంగ పదవులనధిష్టించినవారు ఎన్నోఅధికారిక రహస్యాలను గోప్యంగా ఉంచవలసి ఉంటుంది. అందువల్ల వారు రాజకీయాలలోకి రాకుండా ఉండడమే మంచిదని పలువురు నిపుణులు అంటున్నారు. అభిజిత్ వంటి వారు రాజకీయపదవులు పొంది అధికారంలోకి వస్తే దాని ప్రభావం న్యాయవ్యవస్థపై ఏవిధంగా ఉంటుందనే అంశం కూడా చర్చనీయాంశమవుతోంది. రాజ్యాంగ పదవి, రాజకీయ పదవి ఏది లాభసాటిగా ఉంటుందనేవిషయం పక్కన పెడితే, ఏది ఎక్కువ ప్రభావం చూపుతుందనేది ఆలోచించ వలసి ఉంది. ఆయన లోక్‌సభకు తమ్లుక్ లేదా తూర్పు మిద్నపూర్ నుంచి బిజెపి తరపున పోటీ చేయవచ్చునని కూడా తెలుస్తోంది. అదే నిజమైతే రానున్న ఎన్నికల్లో మమత ప్రభుత్వానికి గడ్డు పరిస్థితి ఎదురవుతుందనే అంతా భావిస్తున్నారు. మమతా బెనర్జీ పార్టీకి చెందిన పలువురు నేతలు ఇప్పటికే అరెస్టయ్యారు. అభిజిత్ ప్రచారంలోకి దిగితే చాలా మంది రంగులే బయటపడవచ్చు. ●



అభిజిత్ గంగోపాధ్యాయ

# ఎన్నికలకు 'కన్సర్వేటివ్' ఉక్కుమహిళ గుడ్‌బై!

బ్రిటన్

గన్ని మోహన్

బ్రిటన్ రాజకీయాల్లో ఆమె పేరు తెలియనివారుండరు. ఆమె తీసుకునే సంక్లిష్ట నిర్ణయాలు కొంత మందికి రుచించకపోయినా మద్దతివ్వక తప్పని అనివార్యపరిస్థితులను సైతం ఆమెసృష్టించే శక్తిమంతురాలు. అత్యంత కీలకమైన సమయంలో బ్రెగ్జిట్ ఒప్పందాలను అమలుచేయాల్సిన తరుణంలో ఆమె బ్రిటన్ ప్రధానిగా వచ్చారు.ఉన్నట్టుండి ఒక్కసారిగాతాను క్రియాశీలక రాజకీయాల నుంచి నిష్క్రమించదలుచుకున్నానని, వచ్చే ఎన్నికల్లో తాను పోటీచేయబోవడంలేదని కన్సర్వేటివ్ పార్టీ ఎంపి వెల్లడించడం బ్రిటన్ రాజకీయాలను ఒక్కకుదుపు కుదిపింది.బ్రిటన్ పార్లమెంటు హౌస్ ఆఫ్ కామన్స్‌కు 27 ఏళ్లపాటు కన్సర్వేటివ్‌పార్టీ ఎంపిగా కొనసాగిన ఆమె ఒక్కసారిగా రాజకీయాలనుంచి నిష్క్రమిస్తున్నట్లుచేసిన ప్రకటన ఎవ్వరికీ అంతు బట్టడంలేదు.ఇలా అత్యవసర నిర్ణయాలకు దారితీసిన పరిస్థితులు ఏమిటి? థెరిస్సా మేకు ఒత్తిళ్లు అధికం అయ్యాయా? ఎవరి ఒత్తిడితో ఆమె ఈ నిష్క్రమణ నిర్ణయం తీసుకున్నారన్నది ఇప్పుడు బ్రిటన్ రాజకీయాల్లో ప్రధాన చర్చగానడుస్తోంది. 1997 నుంచి ఏడు పర్యాయాలు అధికార కన్సర్వేటివ్‌పార్టీ ఎంపిగా కొనసాగుతూ వచ్చిన ఆమె మార్గరెట్ థాచర్ తర్వాత బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రెండో మహిళగా రికార్డు నెలకొల్పారు. 2016 సంవత్సరం జూన్‌లో జరిగిన రెఫరెండమ్ నేపథ్యంలో కుదిరిన బ్రెగ్జిట్ ఒప్పందాన్ని పార్లమెంటు తిరస్కరించడంతో అప్పటినుంచి బ్రిటన్ రాజకీయాలే మారిపోయాయి. రాజకీయాల నుంచి వైదొలుగుతున్నా తన మద్దతు ప్రస్తుత ప్రధాని రిషిసునక్‌కు కొనసాగుతుందని ఆమె స్పష్టంచేసారు. 2016నుంచి2019 వరకూ ప్రధానిగా పనిచేసిన మెయిడెన్‌హెడ్ నియోజకవర్గ ఎంపి థెరిస్సా మొక్కవోని ధైర్యంతో ముందుకు నడిచిన మహిళగా పేరుంది. బ్రిటన్ ఐరన్‌లేడీగా పేరుతెచ్చుకున్నారు. 1997 నుంచి బెర్క్‌షైర్ ఎంపిగా కొనసాగుతూవచ్చారు. పదవినుంచి వైదొలిగినా తాను బ్యాక్ బెంచ్ మహిళగానే ఉంటానని అందుకు బాధపడాల్సిన అవసరం లేదని వెల్లడించారు. మానవ అక్రమ రవాణా, ఆధునిక బానిసత్వానికి వ్యతిరేకంగా ఆమె తన కార్యాచరణను ప్రారంభించారు.వీటిపై మరింతగా కష్టపడి పనిచేసేందుకు ఎంపిగా తన సమయం వినియోగించలేకపోతున్నానని అందువల్లనే వైదొలగడం సరైన నిర్ణయమని భావించినట్లు వెల్లడించారు.2010నుంచి 2016 వరకూ డేవిడ్ కేమరూన్ కేబినెట్‌లో అంతర్గత వ్యవహారాల మంత్రిగాకూడా పనిచేసారు.కేమరూన్‌యూరోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ వేరుపడాలన్న రిఫరెండమ్ ఫలితాలతో రాజీపడలేక2016లో రాజీనామా తర్వాత నెలరోజులకే ఉక్కుమహిళగా పేరుతెచ్చుకున్న థెరిస్సా మే ప్రధానిగా బాధ్యతలు చేపట్టి సంక్లిష్టమైన బ్రెగ్జిట్ తీర్మానం ఆమోదింపచేసుకునేందుకు ఎనలేని కృషిచేసారు. తీరా హౌస్‌ఆఫ్ కామన్స్‌లో తీర్మానం ఆమోదం పొందకపోవడం వల్లనే ఆమె రాజీనామా చేసి హుందాగా దిగిపోయారు. 1986నుంచి1994వరకూ డర్బ్బిపోర్డ్ వార్డుకు ఎన్నికయ్యారు. 1992లో పోటీచేసినా విజయవంతం కాలేదు. అయినా కూడా పట్టువీడకుండా మెయిడెన్‌హెడ్ నియోజకవర్గం నుంచే పోటీచేసి గెలిచారు. 1997నుంచి అదే నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. షాడో కేబినెట్‌లో కొనసాగారు. విద్య, ఉపాధి, రవాణ పోర్టుఫోలియోల్లో విశేష కృషిచేసి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక లివ్వడంలో కీలకపాత్ర పోషించారు. 2002లో ఏకంగా కన్సర్వేటివ్ పార్టీకి తొలి ఛైర్‌పర్సన్‌గా ఎంపికయ్యారు. ఆ తర్వాత నుంచి కూడా 2003,2004 సంవత్సరాల్లోకూడా పర్యావరణం, రవాణా, హోంశాఖ, కుటుంబ సంక్షేమం వంటి వాటికిషాడో మంత్రిగానే వ్యవహరించారు. మహిళల సమానత్వశాఖలో కూడా ఆమె 2007వరకూ కొనసాగారు. 2010లో అత్యంత కీలకమైన హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మహిళల సమానత్వ హక్కుల శాఖనుసైతం నిర్వహించారు. గడచిన 60 ఏళ్లలో సుదీర్ఘకాలం హోంశాఖలోకొనసాగిన మహిళా మంత్రిగా ఆమెకు పేరుంది. లేబర్‌పార్టీ ప్రభుత్వాల్లో చేసిన చట్టాలను సవరించారు. యాంటిసోషల్ బిహేవియర్ చట్టాన్ని పునఃసమీక్షకు ఆమోదించారు. ఔషధాల దుర్వినియోగం, డ్రగ్స్ దుర్వినియోగంపై ఉన్న సలహా మండలిలో గంజాయి సాగును తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే పెరుగుతున్న అక్రమ వలసలను కట్టడి చేసేందుకు థెరిస్సా ఎంతో కృషిచేసారు. ఐరోపాయేతర దేశాలేకాకుండా ఈయూ సభ్యదేశాల నుంచి కూడా బ్రిటన్‌కు వలసలు ఒక్కసారిగా పెరిగాయి. 43వేలకు తక్కువ ఉండే వలసలు ఒక్కసారిగా 2.51 లక్షలకు పెరగడంతో థెరిస్సా తన ఫోకస్‌ను పెంచి లక్షకు మించకుండా కట్టడి చేసారు. అలాగే తప్పనిసరిగా శరణార్థుల కోటా ఉండాలన్న యూరోపియన్ యూనియన్ ప్రతిపాదనను నిష్కర్షగా తిరస్కరించారు. ఎన్నో కీలకమైన నిర్ణయాలను అలవోకగా అమలు చేసిన ఉక్కుమహిళ ఇప్పుడు హఠాత్తుగా తానుక్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని, వచ్చే ఎన్నికల్లో పోటీచేయబోనని ప్రకటించడం వెంటాడుతున్న వయోభారమా? లేక అంతకు మించిన పార్టీలో వచ్చిన ముసలమా అన్నదే అంతుబట్టకుండా ఉంది. ఇప్పటికే 60 మంది ఎంపిలు వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు మాజీ ప్రధానితోపాటు మాజీకేబినెట్ మంత్రులు బెన్‌వాలెస్, సాజిద్ జావిద్, డొమినిక్‌రాబ్, క్వాసి క్వార్టెంగ్‌లు కూడా గుడ్‌బై బాటలోనే కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఎంతయినా బ్రెగ్జిట్ పరిణామాల తర్వాత బ్రిటన్‌లో రాజకీయాలు కూడా శరవేగంగా మారిపోయాయి. డేవిడ్ కామెరూన్ నిష్క్రమణ తర్వాత నుంచే శరవేగంగా మార్పులు సంభవించాయి. మొత్తంగా చూస్తే ఇప్పుడు బ్రిటన్‌లో సుదీర్ఘకాలం పాలించిన కన్సర్వేటివ్ పార్టీ ఎంపిలు ఇలా ఒక్కొక్కరుగా ఎన్నికల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడాన్ని చూస్తే టోరీలకు చీకటిభవిష్యత్తు తప్పదన్న సంకేతాలను పంపిస్తున్నాయి. ●



థెరిస్సా మే

# రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

బొల్లిముంత సాంబశివరావు

మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, పంటల మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని ఇంకా అనేక డిమాండ్లతో 2021లో దేశవ్యాప్తంగా 18నెలల పాటుసాగిన రైతాంగ ఉద్యమం కేంద్ర ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టించింది. ఢిల్లీ,హర్యానా సరిహద్దుల్లో కదంతొక్కిన రైతాంగం కేంద్ర ప్రభుత్వ పాలననే స్తంభింప చేసింది. ఈ ఉద్యమంలో 700 దాకా రైతులు ప్రాణ త్యాగం చేశారు, వేలాదిమంది రైతులు పోలీసు నిర్బంధానికి గురై అరెస్టులు, అక్రమ కేసులకు గురైయ్యారు. నిర్బంధానికి భయపడకుండా సాగిన రైతాంగ ఉద్యమానికి కేంద్ర ప్రభుత్వం లొంగక తప్పలేదు. మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి, పార్లమెంట్‌లో వాటిని ఉపసంహరించుకుంది. రైతుల ప్రధాన డిమాండ్ అయిన పంటల మద్దతు ధరల చట్టబద్ధత విషయం పరిశీలించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తానని ప్రకటించింది. రైతాంగ ఉద్యమానికి భయపడి మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకున్నా దొడ్డిదారిన కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు జరుపుతూనే ఉంది. మద్దతు ధరలకు చట్టబద్ధత గురించి కమిషన్ ఏర్పాటు చేస్తానని చెప్పి సంవత్సరాలు గడిచినా దాని ఊసే ఎత్తలేదు.చట్టబద్ధత గురించి రైతాంగం దాన్ని సాధించుకునేందుకు తిరిగి ఉద్యమబాట పట్టక తప్పలేదు.ఈ మేరకు కార్యాచరణ ప్రకటించి కేంద్ర ప్రభుత్వానికి కూడా తెలియజేశారు. రైతు సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక నిర్ణయం ప్రకారం రైతాంగఆందోళన ప్రారంభించారు. పంజాబ్, హర్యానా సరిహద్దుల వద్దకు రెండు రాష్ట్రాలకు చెందిన రైతాంగం వేలాది ట్రాక్టర్లతో ముందుకు సాగారు. రైతులను అడ్డుకునేందుకు వేలాది మంది పోలీసులను హర్యానా ప్రభుత్వం సరిహద్దుల వద్దకు పంపింది. రైతుల ఉద్యమ నేపథ్యంలో కేంద్రం కుట్ర పూరితమైన ప్రకటన చేసింది. పప్పు ధాన్యాలు, నూనె గింజలు, మొక్కజొన్న, పత్తి వంటి వైవిధ్య పంటలు పండిస్తే ప్రభుత్వరంగ సంస్థలు ఐదు సంవత్సరాల వరకు మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించింది. ఇది చట్టబద్ధత అంశాన్ని మరుగు పర్చటమే. పైన పేర్కొన్న పంటలకు కేంద్రం మద్దతు ధరలను ప్రకటించినప్పుడు ప్రభుత్వరంగ సంస్థలు ఆ పంటను కొనుగోలు చేయాలి గదా!అలా ఎందుకు చేయలేదు. వాటిని ఇప్పటికే పండిస్తున్నారు గదా!దీన్ని గమనిస్తే మద్దతు ధరల పేరుతో రైతులను మభ్యపెట్టడమే గదా! ప్రభుత్వం కొంటామన్న పంటను కూడా కొంటుందన్న గ్యారంటీ ఏమిటీ? వీటిని తప్ప మిగతా పంటలను కొనుగోలు చేయమని చెప్పటమే గదా!ఏ పంట కూడా చట్టబద్ధత కల్పిస్తామన్న హామీ ఎందుకు ఇవ్వటంలేదు. అందుకే ప్రభుత్వ ప్రతిపాదనను రైతు సంఘాలు వ్యతిరేకించాయి. వ్యవసాయ నిపుణుల పేరుతో కొందరు ప్రభుత్వ వైఖరిని సమర్థిస్తున్నారు. 1960 కాలంలో దేశం తీవ్ర ఆహారధాన్యాల కొరత ఎదుర్కొంటున్న సమయంలో ఉత్పత్తులను పెంచటానికి ఎంఎస్‌పీ ప్రకటించవలసి వచ్చిందని, ఇప్పుడు ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించి ఎగుమతి చేసే స్థాయికి దేశం చేరిందని, అందువల్ల కనీస మద్దతు ధరలు చట్ట బద్ధత చేయాల్సిన అవసరం లేదని, జాతీయ ఆహార భద్రతా చట్టం కింద సేకరించాల్సిన దానికన్నా ఎక్కువ సేకరణ జరుగుతున్నదని, దేశంలో ఆహారధాన్యాలకు నిల్వకు, అందుకు తగ్గ సౌకర్యాలు లేకపోవటం వలన పెద్ద మొత్తంలో ధాన్యం వృథాఅవుతున్నదని వారు మాట్లాడుతున్నారు. రైతుల నుంచి ధాన్యసేకరణ చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ రైతు వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ధాన్య నిల్వకు కావాల్సిన ఏర్పాటు అనేది ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యత నిర్వహణలో విఫలమైన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించకుండా రైతుల నుంచి ధాన్య సేకరణను ఈ కుహనా మేధావులు వ్యతిరేకిస్తున్నారు. దేశంలో ఆకలి కేకలు వీరికి కనిపించటం లేదు. వినిపించడం లేదు. విదేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుమతులు ఎందుకు జరుగుతున్నాయో చెప్పటానికి వీరినోరు మూగపో



తున్నది. అసలు ప్రభుత్వమద్దతు ధరల నిర్ణయమే వంచన పూరితమైంది. సేద్యపు ఖర్చు అంటే, అందుకు బ్యాంకులు ఇచ్చే 25 వేలనే ప్రామాణికంగా తీసుకున్నది. ఈ ప్రామాణికం రైతులకు నష్టదాయకమైంది. సేద్యపు ఖర్చుల్లోకుటుంబ శ్రమ, భూమి అద్దె, అప్పులకు వడ్డీలు కలసి ఉంటాయి. కాని ప్రభుత్వం అలా సేద్యపు ఖర్చులను పరిగణనలోకి తీసుకోకుండా ప్రకటించే మద్దతు ధరలు రైతులను నష్టదాయకంగాను, బడా వ్యాపారులకు లాభసాటిగా మారింది. ఇలా ప్రకటించే ధరలకు కూడా చట్టబద్ధత లేకపోవడం వల్ల వ్యాపారులు పంటల ధరలను తమ ఇష్టానుసారంగా ప్రకటిస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధరల మోసాన్ని గ్రహించిన రైతాంగం న్యాయమైన మద్దతు ధరలు ప్రకటించి వాటికి చట్టబద్ధత కల్పించాలని కోరటం న్యాయమైనది. దీన్ని ప్రజలు గుర్తించి మద్దతు ఇవ్వాలి.మద్దతుధరలకుచట్టబ్దత కల్పిస్తే తన ఇష్టులైన బడావ్యాపారుల లాభాలు తగ్గుతాయనిఅందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్నది. పంటకు చట్టబద్ధత కల్పిస్తే ఆహార ధాన్యాల ధరలు పెరిగి వినియోగదారులపై భారం పడుతుందని కుహనా మేధావులు చెబుతున్నారు. పంటకు న్యాయమైన ధరలు లభించక రైతులు నష్టపోతుంటే, వినియోగదారులు అధిక ధరలకు ఎందుకు కొనుగోలు చేయాల్సి వస్తున్నది. బడా వ్యాపారులు రైతులను, వినియోగదారులను దోచుకుంటున్నారు. రైతుల పంటకు చట్టబద్ధత కల్పిస్తే ధరలు పెరగవు, సేద్యానికి కావల్సిన వాటి ధరలు తగ్గిస్తే ఉత్పత్తి ఖర్చులు తగ్గిమార్కెట్లో వినియోగదారులకు అవసరమైన ధరలకే ఆహార ధాన్యాలు లభిస్తాయి. బడా పారిశ్రామిక వేత్తలకు లక్షలు కోట్లు మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీలు పెంచితే ధరలు పెరగాల్సిన అవసరం ఉండదు. ఈ వాస్తవాన్ని కుహనా మేధావులు ఎందుకు గుర్తించరు. ప్రసుత్తం మద్దతు ధరలకు కూడా పది శాతం మంది రైతులు మాత్రమే పంటను అమ్ముకోగలుగుతున్నారని వ్యవసాయ ఉత్పత్తుల ధరల మాజీ ఛైర్మన్ అశోక్ గులాటీ ఇటీవల జర్నలిస్టు థావర్‌తో 'దివైర్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. 23 పంటలకు చట్టపరంగా మద్దతు ధరలు అడుగుతున్నారని, అవి కేవలం వ్యవసాయ ఉత్పత్తిలో 22.8% మాత్రమేనని గులాటి పేర్కొన్నారు. 2022లో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరల లభించక వారికి 14లక్షల కోట్ల రూపాయల నష్టం వచ్చిందని ఒక రిపోర్టు చెబుతున్నది. పప్పుల ధాన్యాలు, నూనె గింజలు, మొక్కజొన్న, పత్తి పంటల వైపు ఎక్కువగా మళ్లమని కేంద్ర ప్రభుత్వం రైతులకు చెప్పటమంటే ఆహార ధాన్యాలను తమ దేశం నుంచి దిగుమతి చెసుకోమని అమెరికా చెప్పేదానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదించటమే. మొక్కజొన్న, నూనె గింజల, పత్తి వంటి పంట సాగుకి రైతులు ఎందుకు వెనకాడుతున్నారో మంత్రి పీయూష్ గోయల్ చెప్పాలని, పప్పులు నూనె గింజలు అమ్మటం వలన రైతులకు ఎక్కువ లాభంవస్తే వరి గోధుమలు రైతులు ఎందుకు పండిస్తారని కేంద్రమంత్రుల చర్చల్లో పాల్గొన్న భారతీయ కిసాన్ యూనియన్ ఎక్తాఅధ్యక్షుడు జర్జిత్ సింగ్ డల్లె వాల్ మంత్రులను ప్రశ్నించాడు.గతంలో ఇచ్చిన మాటలను నిలబెట్టుకోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ కోర్కెల సాధన కోసం తిరిగి ఉద్యమ బాట పట్టాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడింది. రైతుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుండా ఉద్యమ అణచివేతకు కేంద్ర ప్రభుత్వం పూనుకుంటున్నది. పంజాబ్‌లోని రైతులు తమ ఢిల్లీ యాత్రను ప్రారంభించటంతో సరిహద్దుల్లో బలగాల మోహరింపుతో ఢిల్లీకి వెళ్లే రహదారులన్నీ వాహనాలతో నిండిపోయాయి.ఉద్యమాన్ని ముందుకుసాగనీయకుండా రోడ్లపై ముళ్ళ కంచెలను,పెద్ద మేకులను నాటారు.రైతులు ముందుకు రాకుండా అడ్డు కోవటానికి హర్యానా పోలీసులు మూడుసార్లు టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీసుల దాడిలో శుభకరణ్ సింగ్( 22సం) అనే రైతు యువకుడు మరణించాడు. పలువురు రైతుల వీపులు చిట్లి గాయాలతో ఎర్రబారాయి. మమ్మలను ఢిల్లీ వెళ్లనీయకపోతే రాజకీయ నాయకులను గ్రామాలకు రానీయమని రైతులు రైతుసంఘాల నాయకులు హెచ్చరికలు చేశారు. యువరైతు మరణం, పలువురు రైతుల గాయాలతో పరిస్థితి ఉధృతంగా మారటంతో మరోసారి చర్చలకు కేంద్ర ప్రభుత్వం రైతులను ఆహ్వానించింది. కేంద్రప్రభుత్వం చర్చలపేరుతో కాలయాపన చేస్తూ రైతుల ఉద్యమాన్ని పక్కదారి పట్టించాలనేప్రయత్నం చేస్తున్నది. ఇంతకు ముందు ఇలానే చేసింది. ●

# అరుణాచల్‌కు వస్తే మోడీ గ్యారంటీ ఏమిటో తెలిసేది!

## రాహుల్‌పై ప్రధాని మోడీ పరోక్ష విసుర్లు

**ఇటానగర్, మార్చి 9:** ఎన్డీయేప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని చేయాలంటే కాంగ్రెస్ పార్టీకి 20 ఏళ్లు పట్టేదని ప్రధాని నరేంద్రమోడీ ఎద్దేవాచేసారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో పలు అభివృద్ధిపనులకు ప్రారంభోత్సవాలుచేసిన ప్రధాని అనంతరం రాజధాని ఇటానగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొని ప్రసంగించారు. దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలతో మన వాణిజ్య పర్యాటక తదితర సంబంధాలకు ఈశాన్య భారత దేశం బలిమైన లింకుగా మారబోతున్నదని ప్రధానిచెప్పారు. ఇవాళ అక్కడ 55,600 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగిందన్నారు. ఒకసారి అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటిస్తే ఒకాయనకు మోడీ గ్యారంటీ ఏమిటో స్పష్టంగా అర్థం అవుతుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రధాని వ్యాఖ్యలు చేసారు. మోడీ గ్యారంటీ ఎలా పనిచేస్తోందో యావత్ ఈశాన్య భారత్‌దేశం చూస్తున్నదని ఆయన వ్యాఖ్యానించారు. మేం దేశం అభివృద్ధికోసం పనిచేస్తుంటే ప్రతిపక్ష కూటమి మాపై దాడులుచేస్తోందని ప్రధాని విమర్శించారు. అరుణాచల్ పర్యటనలో భాగంగానే అదిపెద్ద టన్నెల్‌ను ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్లలో చేయలేని పనులను తాను ఐదేళ్లలో చేసి చూపించా



నన్నారు. ఎన్నికల్లో విజయం కోసం పనిచేయనని, ప్రజలకోసం మాత్రమే పనిచేస్తానని అన్నారు. యుపిఎ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ఈశాన్యరాష్ట్రాల్లో నేడు అభివృద్ధికోసమే 55వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసామన్నారు. అష్టలక్ష్మీపథకం ద్వారా ఈశాన్య రాష్ట్రాలను అభివృద్ధిచేయడమే నా లక్ష్యమని, పర్యాటకరంగం పరంగా దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలతో ఈశాన్యరాష్ట్రాలకు ఎంతో ధృఢమైన సంబంధాలున్నాయని పర్యాటకరంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 400 స్థానాలు గెలవడం కూడా సాధ్యమేనని మోడీ మరోసారి గుర్తుచేసారు. అంతకు ముందు మోడీ అస్సాంలోని కజిరంగా నేషనల్ పార్కులో పర్యటించారు. ఏనుగుపై సవారీచేసారు. నేషనల్ పార్కులో తిరుగుతూ కొద్ది సమయం అక్కడే గడిపారు.

# ధరలు పెంచబోమని మోడీ తన మేనిఫెస్టోలో చెపుతారా?

## కేంద్ర మాజీ మంత్రి చిదంబరం సూటిప్రశ్నలు



**చెన్నై,మార్చి 9:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఎల్పీజీ సిలిండర్‌ధరను రూ. 100 తగ్గిస్తూ కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, అయితే తమ పార్టీ అధికారంలోకి వస్తే ధరలు పెంచబోమని ప్రధాని మోడీ హామీ ఇవ్వాలని కాంగ్రెస్‌సీనియర్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి చిదంబరం డిమాండ్ చేసారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీ అధినేత రాహుల్ గాంధీ దేశానికి ఐదు హామీలు ఇచ్చారు. వాటన్నింటినీ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేరుస్తున్నట్లు చెన్నైలో సత్యమూర్తి భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. 30 లక్షల ఉద్యోగాలను భర్తీచేయడం ద్వారా నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికికాంగ్రెస్ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రశ్నాపత్రం లీక్ వంటి చర్యలు అరికట్టేందుకు కూడా కొత్త చట్టాలు చేయనున్నట్లు తెలిపారు. ఇవన్నీ జరగాలంటే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. గ్యాస్‌ధరలను వంద తగ్గించిన బిజెపి ప్రభుత్వం ఇంధన ధరల తగ్గింపు యువతకు రెండుకోట్ల ఉద్యోగాలు, 15 లక్షల రూపాయలు ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని చిదంబరం మండిపడ్డారు. ఫిబ్రవరి 22నుంచి మార్చి ఏడువరకూ తమయిళనాడుకు రూ.17,300 కోట్లతో సహా దేశానికి 5.90 లక్షలకోట్ల ప్రాజెక్టులను ప్రధాని ప్రకటించారు. వీటి ప్రస్తావన నాకు కనిపించలేదని అన్నారు.

# 'న్యాయానికి మొదటి అడుగు' కులగణన

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ



**పాట్నా, మార్చి 9:** దేశంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే హామీలన్నీ నెరవేరుతాయని రాహుల్‌గాంధీ శనివారం అన్నారు. బీహార్ కుల గణనను దేశానికి 'ఎక్స్ రే' గా అభివర్ణించారు. పేదలు ఎవరని మనం ఎప్పుడైనా ఆలోచించామా? ఎంతమంది పేదలు ఉన్నారు. వారంతా ఏ స్థితిలో ఉన్నారు. వీటన్నింటిని తెలుసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. బీహార్‌లో నిర్వహించిన కుల గణనలో 88శాతం మంది పేదలు (దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాలు) ఉన్నట్లు తెలిసిందని రాహుల్‌గాంధీ వెల్లడించారు. బీహార్ కులగణన నివేదిక కేవలం చిన్న సంగ్రహావలోకనమే అని రాహుల్‌గాంధీ అన్నారు. కాబట్టి 'క్యాస్ట్ కౌంటింగ్, ఎకనామిక్ మ్యాపింగ్' అవసరమని, దీని ఆధారంగా 50 శాతం రిజర్వేషన్ పరిమితిని నిర్మూలిస్తామని ఆయన అన్నారు. దీని ద్వారా రిజర్వేషన్‌లు, హక్కులు వంటి వాటిని ప్రతి ఒక్కరికి కల్పించడానికి వీలుంటుందని అన్నారు. ఈ కులగణన మిమ్మల్ని కష్టాల చీకట్లోంచి వెలుగువైపు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుందని, ఇది 'న్యాయానికి మొదటి అడుగు' అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. అంతేకాకుండా సాధారణ కుటుంబ నేపథ్యాల నుంచి వచ్చిన యువత కూడా తమ సొంత వ్యాపారాలను ప్రారంభించేందుకు వీలుగా వారిలో వ్యవస్థాపకతను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక కార్పస్‌ను రూపొందిస్తామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు.

## అరుణాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నబామ్ టుకి రాజీనామా



**ఇటానగర్, మార్చి 9:** అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నబామ్ టుకీ రాజీనామా చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి బిజెపిలో చేరడంతో అందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటున్నట్లు నబామ్ టుకీ తెలిపారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను ఎఐసిసి కార్యాలయానికి పంపించారు. బిజెపిలో చేరిన ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీ మారకుండా నిలువరించలేకపోయినందుకు నైతిక బాధ్యత వహిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నబామ్ టుకీ రాజీనామా చేశారని ఆ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గ్యామార్ తానా చెప్పారు. ఈనెల మొదట్లో సీనియర్ ఎమ్మెల్యే, అరుణాచల్ కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత లోంబో తాయెంగ్ బిజెపిలో చేరారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ఈస్ట్ సియాంగ్ జిల్లాలోని మెబో నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతకు ముందు అంటే ఫిబ్రవరిలో నినాంగ్ ఎరింగ్, వాంగ్లిన్ లోవాంగ్‌డాంగ్ కూడా కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరారు.



# గాజాలో మరో విషాదం..ఆహార పార్సిళ్ల పారాచ్యూట్ కూలి పలువురు మృతి

**జెరూసలెం, మార్చి 9:** గాజాలో మరో విషాదం చోటు చేసుకొంది. మానవతా సాయం కోసం క్యూలో ఎదురుచూస్తున్న గాజా వాసులపై విమానాల నుంచి జారవిడిచిన ఆహార ప్యాకెట్ల పారాచ్యూట్ కూలింది. భారీ పార్సిళ్లు పడడంతో ఐదుగురు అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. మీడియా కథనాల ప్రకారం, ఇజ్రాయెల్ దాడులతో గాజా వాసుల పరిస్థితి దయనీయంగా మారింది. ఆకలి బాధను తీర్చేందుకు కొన్ని దేశాలు ముందుకొచ్చి ఎయిర్‌డ్రాప్‌ల ద్వారా ఆమార పొట్లాలను జారవిడుస్తున్నాయి. వీటిలో అమెరికా,జోర్డాన్, బెల్జియం, ఈజిప్ట్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ ఉన్నాయి. ఉత్తర గాజాలోని ఒక శిబిరం వద్ద ఆహారప్యాకెట్ల కోసం ఎదురుచూస్తున్న పౌరులపై పారాచ్యూట్ కూలింది. సమయానికి అది తెరుచుకోకపోవడమే ఈ ప్రమాదానికి కారణం. దీంతో ఐదుగురు మృతి చెందగా, పది మంది గాయపడ్డారు. క్షతగాత్రులను ఆల్-షిపా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పాలస్తీనా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌డ్రాప్ ఆకటి సమస్యకు పరిష్కారం కాదని, ఇది పనికిరాని చర్య అంటూ మండిపడింది. వాయు మార్గాన చేసే సాయం ప్రజలకు ముప్పు కలిగిస్తుందని హెచ్చరించినట్లు తెలిపింది.

మానవతా సాయం పేరిట ప్రచారం పొందుతున్నాయంటూ ఆరోపించింది. ఎయిర్‌డ్రాప్ ప్రమాదానికి దారి తీస్తుందని రఫా సరిహద్దు నుంచి మరిన్ని ఆహార ట్రక్కులను అనుమతించాలని ఇజ్రాయెల్‌ను ఐక్యరాజ్యసమితి కోరిన విషయం విదితమే. కూలిన పారాచ్యూట్ తాము జారవిడిచింది కాదంటూ జోర్డాన్, అమెరికా సైన్యాలు ప్రకటించాయి. బెల్జియం, ఈజిప్ట్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ కలిసి చేపట్టిన సాయంలో ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నాయి. ఇటీవల ఆహారం కోసం ట్రక్కుల వద్ద గుమిగూడిన వారిపై ఐడిఎఫ్ విచక్షణా రహితంగా కాల్పులు జరిపిన సంగతి విదితమే. ఈ ఘటనలో 100మందికిపైగా ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. తాజాగా జరిగిన ప్రమా దంలో ఐదుగురు మరణించడం బాధాకరం.

# కాంగ్రెస్‌కు మరో షాక్.. బిజెపిలో చేరిన కేంద్ర మాజీ మంత్రి

**భోపాల్, మార్చి 9:**కాంగ్రెస్‌కు మరోషాక్ తగిలింది. మధ్యప్రదేశ్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి సురేశ్ పచౌరీ బిజెపిలో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, మాజీ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పాటు ఎంపీ గజేంద్ర సింగ్ రాజ్‌ఖేడి కూడా బిజెపిలో చేరారు. చేరిక అనంతరం సురేశ్ మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'దేశానికి నా వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టా. కుల,వర్గ భేదాలు లేని సమాజాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యం. కానీ గత కొన్నిరోజులుగా కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆమోదయోగ్యంగా లేవు. బాల రాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకను తిరస్కరించడానికి పార్టీ ఉపయోగించిన భాష ఎంతో నిరాశపరించింది. అసలు కేంద్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని తిరస్కరించాల్సిన అవసరం ఏంటి? కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆందోళన కలిగిస్తున్నాయి' అని విమర్శించారు. గాంధీల కుటుంబానికి సురేశ్ పచౌరీ సన్నిహితుడు. కాంగ్రెస్ హయాంలో ఆయనకేంద్ర రక్షణ శాఖ సహాయమంత్రిగా వ్యవహరించారు. నాలుగుసార్లు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. సురేశ్ పచౌరీ బిజెపిలో చేరడంపై శివరాజ్ సింగ్ చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ నాయకత్వంతో ఆపార్టీ నేతలు విసిగిపోయారు. హస్తంపార్టీ అంతరించే దశకు చేరుకుంది. దాన్ని పూర్తిగా నాశనం చేసిన తర్వాతే రాహుల్ గాంధీ ఊపిరి పీల్చుకునేలా ఉన్నారు' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ మాజీఎమ్మెల్యేలు సంజయ్‌శుక్లా, విశాల్ పటేల్, అర్జున్ పాలియా, రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ మాజీ అధ్యక్షుడు అతుల్ శర్మ, భోపాల్ కాంగ్రెస్ శాఖ మాజీ అధ్యక్షుడు కైలాష్ శర్మ మరికొందరు బిజెపిలో చేరనున్నట్లు తెలుస్తోంది.

# రూ.2వేల కోట్ల డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో సినీ నిర్మాత అరెస్టు

**చెన్నై, మార్చి 9:** అంతర్జాతీయ డ్రగ్స్ దంతాలో తమిళనాడుకు చెందిన సినీ నిర్మాత ఏఆర్ జాఫర్ సాదిక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అంతర్జాతీయ డ్రగ్స్ దందాలో తమిళనాడుకు చెందిన సినీ నిర్మాత ఏఆర్ జాపర్ సాదిక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. రూ.2వేల కోట్ల విలువైన డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో జాఫర్‌ను అరెస్టు చేసినట్లు ఎన్‌సీబీ అధికారులు శనివారం వెల్లడించారు. దేశంలో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టైన విషయం తెలిసిందే. ఢిల్లీ పోలీసులు, ఎన్‌సీబీ అధికారులు గత నెలలో సంయుక్త ఆపరేషన్ చేపిట్టి అంతర్జాతీయ డ్రగ్స్ నెట్‌వర్క్‌ను చేధించారు. ఈ కేసులో ఇప్పటికే అధికారులు కొందరిని అదుపులోకి తీసుకు



న్నారు. వారి నుంచి 50కిలోల సూడో ఎఫెడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దందాలో జాఫర్ సాదిక్ కీలకసూత్రధారిగా గుర్తించిన పోలీసులు అతడికోసం గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు అతడిని అదుపులో తీసుకున్నట్లు ఎన్‌సీబీ అధికారులు ఇవాళ వెల్లడించారు.కాగా, ఈ డ్రగ్ నెట్‌వర్క్ భారతదేశం, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, మలేషియాలకు విస్తరించినట్లు పోలీసులు తెలిపారు. హెల్త్ మిక్స్‌పౌడర్, ఎండు కొబ్బరి వంటి ఆహార పదార్థాల ముసుగులో కొన్ని సరకుల ద్వారా దీనిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. గత ఏళ్లలో మొత్తం 45 సరకులు పంపారని, అందులో సుమారు 3,500కిలోల సూడో ఎఫెడ్రిన్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.దాని విలువ అంతర్జాతయా మార్కెట్‌లో రూ.2000 కోట్లకు పైగా ఉంటుందని చెప్పారు.

## కమల్‌హాసన్ పార్టీ డీఎంకే కూటమిలో చేరిక

**చెన్నై, మార్చి 9:** లోక్‌సభ ఎన్నికల వేళ ప్రముఖ నటుడు,రాజకీయ నాయకుడు కమల్ హాసన్ నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడులోని అధికార డీఎంకే సారథ్యంలోని కూటమి కమల్ పార్టీ 'మక్కల్ నీథి మయ్యం' శనివారం నాడు చేరింది. పొత్తులో భాగంగా 2025 రాజ్యసభ ఎన్నికల్లో ఎంఎన్ఎంకు ఒక సీటు కేటాయించనున్నారు. డీఎంకేతో సమావేశానంతరం కమల్‌హాసన్ మాట్లాడుతూ, తమ పార్టీకానీ, తాను కానీ ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అయితే కూటమి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. డీఎంకే కూటమితో చేరడం పదవుల కోసం కాదని, దేశం కోసమని చెప్పారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణాచలం మాట్లాడుతూ, ఎంఎన్ఏం పార్టీ ఈ ఎన్నికల్లో పోటీచేయడం లేదన్నారు. ప్రచారంలో పాల్గొంటామని చెప్పారు. కూటమిలో భాగంగా 2025లో రాజ్యసభలో ఎంఎన్ఎస్‌కు ఒక సీటు కేటాయింపు ఉంటుందని చెప్పారు.

## సార్వత్రిక ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం

### బిఎస్పీ అధినేత్రి మాయావతి

**ఉత్తరప్రదేశ్,మార్చి9:** రానున్న లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ప్రకటించింది.ఈ మేరకు ఆ పార్టీ అధినేత్రి మాయావతి తేల్చిచెప్పేశారు. తమ పార్టీ పొత్తుతో వెళ్తుందని వస్తున్న వదంతులన్నీ అబద్ధమని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ఎ ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఈ మేరకు మాయావతి పోస్ట్ చేశారు. రానున్న లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలలో బీఎస్పీ తన సొంత బలంతో పోటీచేస్తుంది. ఇందుకోసం పార్టీ పూర్తి సన్నద్ధత, బలంతో ఉంది. ఇటువంటి పరిస్థితి



లో పొత్తులు, మూడవ ఫ్రంట్ ఏర్పాటు గురించి వస్తున్నవి తప్పుడు వార్తలు. ఇలాంటి వార్తలతో మీడియా తన విశ్వసనీయత కోల్పోకూడదు. ప్రజలు కూడా జాగ్రత్తగా గమనించాలి' అని తన రాసుకొచ్చాడు.ఉత్తరప్రదేశ్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రణాళికల గురించి మాయావతి పేర్కొంటూ 'ముఖ్యంగా యూపీ బీఎస్పీ ఒంటరిగా ఎన్నికలలో పోటీ చేస్తుండటంతో ఇతర పక్షాలు అసహనానికి గురవుతున్నాయి. అందుకే రోజూ రకరకాల పుకార్లు పుట్టిస్తూ ప్రజలను తప్పుతోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే బహుజనవర్గాలు ప్రయోజాల దృష్ట్యా ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేయాలని నిశ్చయమైంది అన్నారు.

# రామేశ్వరం కేఫ్ కేసులో అనుమానితుడి కొత్త ఫొటోలు

## దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్ఐఎ




**న్యూఢిల్లీ:** బెంగళూరు రామేశ్వరం కేఫ్ పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ శనివారం కీలక ప్రకటన చేసింది. అనుమానితుడి కొత్త పొటోను విడుదల చేసి.. ఆచూకి తెలిస్తే తమకు సమాచారం అందజేయాలని ప్రజలను కోరింది. ఇందుకు గానూ రూ.10 లక్షల రివార్డు కూడా ఉంటుందని ఫోన్ నెంబర్లు, మెయిల్ అడ్రస్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. మార్చ్ 1వ తేదీ మధ్యాహ్నం రామేశ్వరం కేఫ్‌లో పేలుడు జరిగింది. బస్సులో వచ్చిన ఓ వ్యక్తి తన బ్యాగ్‌ను కేఫ్‌లో వదిలివెళ్లడం.. కాసేపటికే అది పేలడం సీసీటీవీల్లో రికార్డు అయ్యింది. ఈ పేలుడు ఘటనలో 10మందికి గాయాలయ్యాయి. అయితే పుటేజీల ఆధారంగా అనుమానితు సంచరించినట్లు పేర్కొంటూ ఓ పుటేజీని నిన్న జాతీయ దర్యాప్తు సంస్థ విడుదల చేసింది. ఈ ఘటన తర్వాత తుమకూరు, బళ్లారి, బీదర్, భట్కాల్, ఇలా బస్సులు ప్రాంతాలు మారుతూ మధ్యలో దుస్తులు మార్చుకుంటూ పోలీసులు దొరక్కుండా తప్పించుకు తిరగాడని దర్యాప్తు అధికారులు చెబుతున్నారు. చివరకు అతను పుణే వెళ్లి ఉండొచ్చని భావిస్తు న్నారు. వీలైనంత త్వరలో అతన్ని పట్టుకుని తీరతామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అనుమానితుడికి సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా సరే తమకు తెలియజేయాలని ఎన్ఐఏ ప్రజల్ని కోరుతుంది. పేలుడు జరిగిన రెండ్రోజులకు .. అంటే మార్చి 3వ తేదీన రామేశ్వరం బాస్ట్ కేసులోకి యాంటీ టెర్రర్ ఏజెన్సీ దిగింది.ఈ కేసును బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్‌తో కలిసి సంయుక్తంగా దర్యాప్తు చేస్తోంది. ఎన్ఐఏ. రెండేళ్ల కిందటి బళ్లారి బాంబు పేలుడుతో పోలిక ఉండేసరికి.. ఆ పేలుడికి కారణమైన నిందితుడ్ని జైల్లోనే అదుపులోకి తీసుకుని ఎన్ఐఏ ప్రశ్నిస్తోంది. ఇక మరోవైపు బెంగళూరులో స్కూళ్లకు బాంబు బెదిరింపు సంబంధించిన కేసుల్ని సైతం పరిశీలిస్తోంది. అంతేకాదు నిషేధిత పాపుల్ ఫ్రంట్ ఆఫ్ ఇండయాతో సంబంధాలున్న ఓ గ్రూప్‌ను సైతం ఎన్ఐఏ అరెస్టు చేసింది. ఇక ఇప్పుడు రామేశ్వరం కేఫ్‌లో అనుమానితుడి చిత్రాలు విడుదల చేసి ఆచూకీ తెలిపిన వారి వివారాల్ని గోప్యంగా ఉంచడంతోపాటు పదిలక్షల రివార్డు ప్రకటించింది ఎన్ఐఎ.

# హిమాచల్‌లో కూలనున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## రిసార్ట్‌లకు చేరిన 11 మంది ఎమ్మెల్యేలు


**సిమ్లా, మార్చి 9:** ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల సందర్భంగా తలెత్తిన రాజకీయ సంక్షోభం హిమాచల్ ప్రదేశ్‌లో మరింత ముదురుతోంది. కాంగ్రెస్ హై కమాండ్ రంగంలోకి దిగి రంగంలోకి దిగి పరిస్థితిని చక్కబెట్టే ప్రయత్నాలు చేసినా అవి ఆగడం లేదు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఉన్న ఒకే ఒక్క రాజ్యసభ స్థానాన్ని దక్కించుకోలేక బిజెపికి అప్పగించేసిన తరుణంలో త్వరలోనే ఆ రాష్ట్రంలో అధికారం కూడా బిజెపి వశం కానుందనే ఊహాగానాలు నెలకొన్నాయి. ఇప్పటికే రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి మద్దతుగా క్రాస్ ఓటింగ్ చేసిన ఆరుగురు ఎమ్మెల్యేలతో పాటు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు సహా మొత్తం 11 మంది ప్రస్తుతం బిజెపి పాలిత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లోని రిసార్టులకు వెళ్లడం పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో హిమాచల్ హిమాచల్‌ప్రదేశ్ నుంచి కాంగ్రెస్ పార్టీ బరిలో ఉంచిన అభిషేక్ మను సింఘ్వి కాకుండా బిజెపి నిలిపిన హర్ష్ మహాజన్ విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు



ఎమ్మెల్యేలు, బిజెపి అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు ఓటు వేశారు. అయితే ఇప్పుడు ఆ ఆరుగురు ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. దీంతో హిమాచల్‌ప్రదేశ్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తింది. ఆ ఆరుగురు ఎమ్మెల్యేలు బిజెపికి మద్దతుగా ఉన్నట్లు వార్తలు రావడం పెను దుమారానికి కారణం అయింది. తాజాగా ఆ ఆరుగురు శాసనసభ సభ్యులతోపాటుమరో ఐదుగురు ఎమ్మెల్యేలు శనివారం ఉత్తరాఖం డ్‌లోని రిషికేష్ సమీపంలో ఉన్న ఓ రిసార్టుకు వెళ్లడంతో హిమాచల్ ప్రదేశ్‌లోని సుఖ్వీం దర్‌సింగ్ సుఖు ప్రభుత్వం కూలిపోనుందని వార్తలు గుప్పుమంటున్నాయి. వీరికి మరికొంత మంది ఎమ్మెల్యేలు కూడా కలిసి వారంతా బిజెపిలో చేరే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. దీంతో త్వరలోనే హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయి ఆ స్థానంలో బిజెపి సర్కార్ కొలువుదీరే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక హిమాచల్ ప్రదేశ్ బడ్జెట్‌పై ఓటింగ్‌కు దూరంగా ఉన్న ఆ ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజిందర్ రాణా, సుధీర్ శర్మ, దేవీందర్ కుమార్ భుత్తు, ఇందర్ దత్ లఖన్‌పాల్, రవి ఠాకూర్, చైతన్యశర్మలను ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్‌సింగ్ పఠానియా సస్పెండ్ చేశారు. వీరితోపాటు మరో ముగ్గురు స్వతంత్ర్య ఎమ్మెల్యేలు హోషియార్ సింగ్, కెవల్‌ఠాకూర్, ఆశిష్‌శర్మ ఫిబ్రవరి 27వ తేదీన జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు మద్దతుగా ఓటు వేశారు. బిజెపి హైకమాండ్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ ఆరోపించారు. ఆరుగురు ఎమ్మెల్యేలు సొంత రాష్ట్రానికి తిరిగి రావాలని వారి కుటుంబ సభ్యులు కోరు కుంటున్నారని సుఖ్వీందర్ తెలిపారు. హిమా చల్‌ప్రదేశ్ అసెంబ్లీలో మొత్తం 68 స్థానాలు ఉండగా కాంగ్రెస్ పార్టీకి 40 మంది ఎమ్మెల్యేలు ఉండగా బిజెపికి 25 మంది ఎమ్మె ల్యేలు, ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు ముగ్గురు ఉన్నారు. మ్యాజిక్ ఫిగర్ 35 కాగా రాజ్యసభ ఎంపి అభ్యర్థి ఓడిపోవడంతో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో బలంలేదని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు.

# కుటుంబ శ్రేయస్సుకోసమే పనిచేసిన కాంగ్రెస్, ఆర్జేడీలు

## సోనియా గాంధీ, లాలూ లక్ష్యాలివే: పాట్నాలో అమిత్‌షా




**పాట్నా,మార్చి 9:** కేంద్ర మంత్రి అమిత్ షా నేడు బీహార్‌లో పర్యటించారు. తమ బీజేపీ ప్రభుత్వమే ప్రజలకు మేలు చేస్తుందని వెల్లడించారు.కాంగ్రెస్, ఆర్జేడీ అగ్రనాయకులు తమ కుటుంబాల ఎదుగుదల కోసమే పాటుపడ్డారని, పేదలకోసం ఏమీ చేయలేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దుయ్యబట్టారు. ప్రధాని మోడీ బీజేపీ మాత్రమే పేదలకు మంచి చేయగలవన్నారు. శనివారం బీహార్‌లో పర్యటించిన ఆయన బీజేపీ ఓబీసీ మోర్చా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్‌లోని అగ్రనాయకులు ఎప్పుడూ వారి కుటుంబం కోసమే పని చేశారు. వెనబడిన వర్గాల పేరు చెప్పి.. లాలూతన జీవితమంతా కుటుంబం కోసమే పాటుపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధానిని చేయడం సోనియాగాంధీ ఏకైక లక్ష్యం. మరోవైపు లాలూజీ లక్ష్యం తన కుమారుడి తేజస్వీయాదవ్‌ను సీఎం చేయడం. పేదలకు మంచి చేయగలిగేది కేవలం మోడీ, బీజేపీ మాత్రమే. పేదల నుంచి భూమిని లాగేసుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయి. ఆ దిశగా ప్రభుత్వం ఒక మకిటీని ఏర్పాటు చేస్తుంది. లాలూ యాదవ్‌ను హెచ్చరించేందుకు ఇక్కడికి వచ్చాను.

మరోసారి ఇక్కడ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతుంది. ల్యాండ్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటుంది. అని అమిత్‌షా అన్నారు. అలాగే సుదీర్ఘకాలం కాంగ్రెస్-ఆర్జేడీ రాష్ట్రంలో అధికారం ఉన్నప్పటికీ బీహార్ మాజీ సీఎం,దివంగత నేత కర్పూరీ ఠాకూర్‌ను గౌరవించలేదని విమర్శించారు. మోడీ ఆయనకు భారత రత్న పురస్కారం ప్రకటించారు.

# నాడు టివి యాంకర్..నేడు అసెంబ్లీ స్పీకర్!

**ఐజ్వాల్, మార్చి 9:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ఈశాన్య రాష్ట్రం మిజోరాం రాజకీయాల్లో చరిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుంది. 40మంది సభ్యులున్న మిజోరాం రాష్ట్ర అసెంబ్లీకి మొట్టమొదటిసారిగా, ఎమ్మెల్యే బారిని వన్నెహసాంగి మార్చి 7న జిరిగిన అసెంబ్లీ సేషన్‌లో స్పీకర్ స్థానాన్ని అధిష్టించారు. మిజోరాం మహిళా అసెంబ్లీ స్పీకర్‌గా నియమితులయ్యారు.రాష్ట్రంలో మరింత మంది మహిళలు రాజకీయాల్లోకి వచ్చేందుకు మార్గం చూపారు. గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు మహిళలు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. వీరిలో జోరెమ్ పీపుల్స్ మూవ్‌మెంట్‌కి చెందిన వన్నెహసంగి ఒకరు. మిజో నేషనల్ ఫ్రంట్ అభ్యర్థి ఎఫ్ లాల్నున్మావియాపై ఆమె9,370 ఓట్లతో తేడాతో గెలుపొందారు. రాష్ట్రంలో అత్యంత పిన్నవయస్కురాలైన ఎమ్మెల్యేగా కూడా 32 ఏళ్ల బారిల్ వన్నెహసాంగి చరిత్ర సృష్టించారు. రాజకీయ రంగంలోకి అడుగు పెట్టక ముందు వన్నెహసాంగి ఐజ్వాల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్పొరేటర్‌గా పని చేశారు. మేఘలయలోని షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్టర్న్ హిల్ యూనివర్శిటీ నుండి ఆర్ట్స్‌లో మాస్టర్స్ డిగ్రీచేసిన ఆమె టెలివిజన్ యాంకర్‌గా పనిచేశారు. వన్నెహసాంగికి ఆకట్టుకునే సోషల్ మీడియా ఫాలోయింగ్ ఉంది.

# 100 రోజుల్లోనే హామీలను అమలుచేస్తున్న ప్రభుత్వం

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 9, ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. కూకట్‌పల్లిలోని వివేకానంద సేవా సమితి చైర్మన్ సిహెచ్ హన్మంతరావు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తెలంగాణలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటంబాలను ఆదుకోవడానికి వారికి ఆర్థిక సహాయం అందించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్‌బాబు, శాంతా బయోటెక్నిక్స్ చైర్మన్ కెవి వరప్రసాదరెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రైతు కుటుంబాలను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన వివేకానంద సేవా సమితి చైర్మన్ హన్మంతరావును అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమం ముమ్ముందు రాకూడదని, ఎందుకంటే రైతులు ఇకముందు ఆత్మహత్యలు చేసుకోకూడదని, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామి ఇచ్చారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారెంటీలు అమలు చేయడం జరిగిందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరూ సహకరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తామని, అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తామని, ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివేకానంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కవిత సలహాలు తీసుకొనే కర్మ కాంగ్రెస్‌కు పట్టలేదు

### మాజీమంత్రి పుష్పలీల

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత దిక్కుమాలిన సలహాలు తీసుకొనే కర్మ కాంగ్రెస్‌కు పట్టలేదని మాజీ మంత్రి పుష్పలీల విమర్శించారు. గాంధీభవన్‌లో ఆమె మాట్లాడుతూ లిక్కర్ రాణి కవితకి స్త్రీ సమానత్వం గురించి మాట్లాడే నైతికత లేదని ఆ విషయంలో కాంగ్రెస్‌ను ప్రశ్నించే హక్కు కూడా లేదని ఆమె విమర్శించారు. బిజెపి బిఆర్‌ఎస్ ఒక్కటే అనడానికి నిదర్శనం ఏంటంటే రైతులకు ధర్నా చేయడానికి లభించని అవకాశం ఒక్కరోజులోనే కవితకు రావడం అని ఆమె తెలిపారు. ట్రైబల్ అసైన్మెంట్ చట్టంలోకి స్త్రీకి గౌరవం ఇచ్చింది ఇందిరాగాంధీ అని ఆమె గుర్తు చేశారు. ట్రైబల్ బిసి మహిళలు ఎస్‌సి మహిళకి చదువుకోవడానికి కోసం అవకాశం కల్పించినది కాంగ్రెస్ అని ఆమె అన్నారు. కెసిఆర్ లాంటి ద్రోహి బిడ్డవి నువ్వు కెటిఆర్‌ను మించినవ్ కొంగ దొంగజపంలాగా మహా శివరాత్రిరోజు నీ అబద్దాల ధర్నా ఉందని ఆమె ఎద్దేవా చేశారు.

## ఇపి సెట్-2024కి 67,896 దరఖాస్తులు

### ఇంజినీరింగ్‌కి 43,675.. అగ్రికల్చర్, ఫార్మసీకి 24,150

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ ఒకనసాగుతోంది. గత ఫిబ్రవరి నెల 26 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకు 67,896 దరఖాస్తులు వచ్చినట్టు ఈఏపీ సెట్-2024 అధికారులు తెలిపారు. ఈఏపీ సెట్‌లో ఇంజనీరింగ్‌కి సంబంధించి 43,675 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 24,150 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. రెండింటికి కలిపి దరఖాస్తు చేసుకున్నవారు ఇప్పటి వరకు 71 మంది ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఈఏపీసెట్-2024కి సంబంధించిన నోటిఫికేషన్ గత ఫిబ్రవరి నెల 21 జారీ చేయగా.. అదే నెల 26 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 6 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 5 వరు దరఖాస్తు లను స్వీకరించన్నారు. పరీక్షలను మే 9 నుంచి 12 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను ప్రతి రోజూ రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం, మధ్యాహ్నం సెషన్‌లలో పరీక్షలను నిర్వహించనున్నారు.

## డిఎడ్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 70 శాతం ఉత్తీర్ణత

### ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఐఈడీ) మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షలు జనవరి-2024 ఫలితాలను విడుదల చేశారు. పరీక్షల్లో 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు కృష్ణారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాల వివరాలను శనివారం అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు తెలిపారు. విద్యార్థులు రీకౌంటింగ్ కోసం ఈ నెల 26లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జనవరి 24 పరీక్షలకు 2745 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 189 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలకు 2556 మంది హాజరయ్యారు. పరీక్షలకు హాజరైన వారిలో 1781 మంది పాసయ్యారు. పరీక్షలకు హాజరైన వారిలో 773 మంది ఫెయిలైనట్టు కృష్ణారావు తెలిపారు. పరీక్షల్లో 70 శాతం ఉత్తీర్ణత సాధించారు.

# మహిళా స్వావలంబనకు పలు సంక్షేమ పథకాలు

### పాలకుర్తి, వర్ధన్నపేట బిఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్‌లోకి: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** మహిళా స్వావలంబన కోసం పలు సంక్షేమ పథకాలు ప్రకటించి కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోన్నదని పాలకుర్తి ఎమ్మెల్యే యశ్విని రెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో పాలకుర్తి, వర్ధన్నపేట నియోజకవర్గాలకు చెందిన బిఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు వందలాది మంది ఎమ్మెల్యేలు యశస్వినిరెడ్డి నాగరాజు నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారికి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపాదాస్‌మున్షి టిపిసిసి వర్కింగ్‌ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌లు కందువా కప్పిఆహ్వానించినారు. ఈ సందర్భంగా యశిస్విని రెడ్డి మాట్లాడుతూ కవిత వెయ్యి ఎలుకలు తిని పుణ్యం కోసం తీర్థయాత్రలకు వెళ్ళినట్లు ఇప్పుడు ధర్నాలు ఆందోళనలు అంటూ బయలు దేరిందని విమర్శించారు.
ఇంత కాలం తెలంగాణ జాగృతిని పక్కన బెటిందని ఏనాడైనా మహిళలకు అన్యాయం జరుగుతుంటే గతపదేళ్లలో ఆమె గొంతు జాగృతి నుంచి విప్పారా అని నిలదీశారు. కాంగ్రెస్ మహిళలకు రూ500కు గ్యాస్ ఉచితన గృహవిద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తూ మహిళలు ఆర్థికశక్తులుగా ఎదిగేందుకు తన వంతు సహకారం అందిస్తున్నదని ఆమె తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదట మహిళలకు ప్రాధాన్యత ఇచ్చారు అని గుర్తుచేశారు. కవిత ధర్నా చేయడం అది శివరాత్రి రోజు ఎంచుకోవడం స్వామికార్యం సకార్యం పుణ్యం పురుషార్థం కోసం చేసినట్లు ఉందని ఇది ఒకింత హాస్యం గొలుపుతుందని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి అమలు చేసే అభివృద్ది సంక్షేమపథకాలు చూసి అనేక మంది ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వస్తున్నారని ఆమె తెలిపారు. కవిత మహిళ కోసం ఎలాంటి రాజకీయాలు చేయాల్సి న అవసరం లేదు అని ఆమె సలహా ఇచ్చారు.

## ఆస్తి కోసం తండ్రిని హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన కొడుకు

**హైదరాబాద్ (వనస్థలిపురం), మార్చి 9, ప్రభాత వార్త:** ఆస్తికోసం తండ్రిని హత్య చేసి ఆత్మ హత్యగా చిత్రీకరించిన కసాయి కొడుకును వనస్థలిపరం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌ఉ తరలంచారు. వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సాహెబ్‌నగర్ వెంకటేశ్వర వీకర్ సెక్షన్ కాలనీలో రుద్రపల్లి మైసయ్య (67) తన కుమారుడు శేఖర్ (42)తో కలిసి నివాసముంటున్నాడు. కాగా మైసయ్యకు మహేశ్వరం మండలం మాదాపూర్‌లో 1.20 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిని మైసయ్య విక్రయించి ఆ డబ్బును కుమారుడు శేఖర్‌కు ఇచ్చాడు. అయితే మైసయ్య విక్రయించిన భూమి ప్రభుత్వ భూమి అని తేలడంతో డబ్బును తిరిగి ఇవ్వాలని భూమిని కొన్న వ్యక్తి మైసయ్యను అడిగాడు. మైసయ్య తన కుమారుడు శేఖర్‌ను డబ్బు ఇవ్వమని లేకుంటే ఉరి వేసుకుంటానని తరచూ కొడుకుతో గొడవ పడేవాడు. ఈ క్రమంలో ఈ నెల 15వ తేదీన తండ్రి కొడుకులకు మధ్య గొడవ జరిగింది. శేఖర్ తన తండ్రి మైసయ్యను గొంతు నులిమి చంపి లుంగీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించాడు. వనస్థలిపురం పోలీసుకలు తన తండ్రి ఉరి వేసుకుని చనిపోయినట్లు ఫిర్యాదు చేసాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న తరుణంలో పోస్టుమార్టం నివేదిక వచ్చింది. పోస్ట్‌మార్టం నివేదికలో మైసయ్యను గొంతు నులిమి హత్య చేసినట్లు రావడంతో పోలీసులు శేఖర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా శేఖర్ తన తండ్రిని హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో పోలీసులు శేఖర్‌ను అతనికి సహకరించిన మరో వ్యక్తి అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు.

# అభివృద్ధే లక్ష్యంగా అడుగులు

### హుజూర్‌నగర్‌లో రహదారులకు రూ.5.30 కోట్లు విడుదల

### కోదాడలో షాదీఖానాకు రూ.3 కోట్లు విడుదల

### నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

### హుజూర్‌నగర్, సూర్యాపేటల్లో మంత్రి ఉత్తమ్ పర్యటన



శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నాం ... పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం. అధికారులపై ఇక రాజకీయ పరమైన ఒత్తిడిలు ఉండవు. ప్రజలకు ప్రజాపాలన అందించండి. అధికారులు చిత్తశుద్ధితో నిజాయతీగా పనిచేయండి. అభివృద్ధి పనులను సమర్థవంతంగా అమలు చేయండి. అర్హులందరికి ప్రభుత్వ పథకాలు, గ్యారెంటీలు అందేలా చూడండి. అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ రాజీ పడదు. తెలంగాణ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పును శాసనసభ ఎన్నికల్లో ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అధికారులు తమ పనితీరులో ఎక్కడ కూడా నిజాయతీ తగ్గకుండా చిత్తశుద్ధితో పనిచేయాలి. ముందుకు సాగాలి. అందరి ప్రశంసలను పొందాలి. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్ళు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం హుజూర్‌నగర్, సూర్యాపేట నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి శంకుస్థాపనలు చేశారు. అధికారులతో నిర్వహించిన సమీక్షా, సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. పలు సూచనలు ఇచ్చారు. రెండు నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.2.25 కోట్లతో సిటీస్కాన్ మిషన్‌ను మంజూరు చేయించామన్నారు. రాజకీయాలకు అతీతంగా మీ హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. మేళ్ళచెరువు మహాశివరాత్రి జాతరకు రూ.1కోటి మంజూరు చేయించామన్నారు. ముస్లీం బజార్‌లో షాధిఖానా మంజూరు చేయించారు. కోదాడలోని ఈద్గాలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రూ.2కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కోదాడలో షాదీఖానాకు రూ.3కోట్లు మంజూరు చేయించినట్లు మంత్రి స్పష్టం చేశారు. క్రిష్టియన్ స్మశాన వాటికకు రూ.50లక్షలు మంజూరు చేశారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కృష్ణానదిలో పులిచెంతల బ్యాక్ వాటర్ నందు గతంలో పైపల ద్వారా త్రాగునీరు సరఫరా చేసినందున తిరిగి అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కోదాడలో రూ.5కోట్లతో నూతనంగా నిర్మాణం చేసిన కోదండ రామచంద్రస్వామి వారి దేవాలయాన్ని మంత్రి సందర్శించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలికారు. కోదాడ ఈద్గాను పరిశీలించారు. మత పెద్దలతో ప్రజాప్రతినిధులతో చర్చించారు. సూర్యాపేటలో భరోసా షీటింగ్ కార్యాలయాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. సూర్యాపేట జీజీహెచ్ ఆసుపత్రి ఆవరణలో నిర్మాణ పనులు చేపట్టనున్న సూపర్ స్పెషాలిటీ టీచింగ్ ఆసుపత్రి స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేల్, కలెక్టర్ ఎస్.వెంకటరావు, ఎస్పీ రాహూల హెగ్డే, జీజీహెచ్ పర్యవేక్షకులు మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అది కాలం కరవు కాదు.. కాంగ్రెస్ తెచ్చింది

### పార్లమెంట్‌లో బండి సంజయ్ హాజరు ఐదు శాతమే

### బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**సిరిసిల్ల బ్యూరో, మార్చి 9, ప్రభాతవార్త :** ప్రస్తుతం కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు ఆరోపించారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రాల్లో జరిగిన కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ ఇపుడు కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువని పెర్కొన్నారు. రైతులపై ప్రేమ ఉన్న సిఎం అయితే అధికారంలోకి రాగానే వాతవరణ పరిస్థితులు తెలుసుకుని వెంటనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు రిపేరు చేయించాలన్నారు. ఇప్పటి వరకు కూడ రైతు రుణమాఫీ చేయలేదని ఎప్పుడు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి నాలుగో నెలలో పడ్డదని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో 15 రిజర్వాయర్‌లు, మూడు బ్యారేజ్‌లు, 21 పంప్ హౌజ్‌లు ఉన్నాయని వివరించారు. ఇందులో దెబ్బతిన్న రెండు పిల్లర్లు రిపేర్ చేసి నీరు సరఫరా చేస్తే నీటి సమస్య ఉండేది కాదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో నాపై కోపంతో కొద్ది మెజారిటీ తగ్గించారని పార్లమెంట్ ఎన్నికల్లో నాకంటే అధిక మెజారిటీ ఇచ్చి గెలిపించాలన్నారు. బండి సంజయ్‌కు బుద్ది చెప్పాలంటే వినోద్ కుమార్ ఎక్కువ మెజారిటీ ఇవ్వాలని చెప్పారు. ఎంపీగా ఉన్న బండి సంజయ్ వీర్నపల్లికి ఒక్క రూపాయి కూడ ఇవ్వలేదని విమర్శించారు. పార్లమెంట్‌లో మాట్లాడాలంటే బండికి హిందీ, ఇంగ్లీషు రాదని ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో బండి సంజయ్ హజరు శాతం ఐదు మాత్రమేనని తెలిపారు. బిజెపి దేవుళ్ల పేరుతో ఓట్ల రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. ఒక టిఎంసి వాటర్ అంటే హైదరాబాద్‌లో ఉన్న హుస్సేన్‌సాగర్ నీళ్లతో సమానమని కెసిఆర్ ఉంటే ఏదో రకంగా నీళ్ల తెచ్చేవారని తెలంగాణ ప్రజలు అనుకుంటున్నట్లు కెటిఆర్ వివరించారు. కెసిఆర్ ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టను వీలైనంత తొందరగా రిపేరుచేసి రైతులకు నీళ్ల ఇచ్చేవారని తెలిపారు. ఈ నెల 12న కరీంనగర్‌లో నిర్వహిస్తున్న కదనబేరి సభను విజయవంతం చేయాలని కెటిఆర్ కోరారు.

## మైనార్టీ వెల్ఫేర్ ప్రత్యేక కార్యదర్శిగా ఇక్బాల్

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** తెలంగాణ మైనార్టీ సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీగా తఫ్సీర్ ఇక్బాల్‌ను నియమించింది. ప్రస్తుతం ఆయన ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ (ఐఎస్‌డబ్ల్యూ) డిఐజీగా పనిచేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు విడుదల చేశారు. కాగా ఇప్పటి వరకూ మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా పదవీ విరమణ చేసిన ఐఏఎస్ అధికిరి ఒమర్ జలీల్ ఈ బాధ్యతలను నిర్వర్తించారు. తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకూ ఇక్బాల్ ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్‌లో డిఐజీగా అదనపు బాధ్యతల్లో కొనసాగుతారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఉద్యోగులపై మాజీమంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు అనుచితం

### నిరసన కార్యక్రమం చేపట్టిన యుటిఎఫ్ టిఎస్

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగులకు మొదటి తారీఖున వేతనాలను ఇవ్వడానికి ఓర్వలేని మాజీ మంత్రి హరీష్ రావు ఉద్యోగులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. వెంటనే హరీష్ రావు ఉద్యోగులకు క్షమాపణ చెప్పాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. హరీష్ రావు వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ రాష్ట్రకమిటీ అధ్వర్యంలో హైదరాబాద్‌లో నిరసన ర్యాలీని నిర్వహించారు. మాజీ మంత్రి హరీష్ రావు రాజకీయ ప్రయోజనాల కోసం రైతుల నుంచి ఉద్యోగులను వేరేచేసే పద్ధతిలో మాట్లాడటం చూస్తుంటే ఓటమి నుంచి తేరుకున్నట్టు లేదని అనిపిస్తుందన్నారు.

**ఉద్యోగులకు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టొద్దు: గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం**

రాష్ట్రంలోని రైతులు, ఉద్యోగులకు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా బిఆర్‌ఎస్ పార్టీ నేత తన్నీరు హరీష్‌రావు వ్యాఖ్యలు చేయడం సరికాదని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని తెలిపింది. రాష్ట్రంలోని రైతులకు రైతు బంధు పథకం పెట్టుబడి సాయం ఇవ్వకుండా, ఏసీ గదుల్లో కూర్చునే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడమేమిటని హరీష్‌రావు వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో దీనిపై తెలంగాణ గెజిటెట్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు శనివారం ఖండించారు.

## కాంగ్రెస్ మిత్రధర్మం పాటించి ఒక లోక్‌సభ స్థానం కేటాయించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మిత్రధర్మం పాటించి తమకు ఒక లోక్‌సభ స్థానం కేటాయించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్ పార్టీని కోరారు. రాష్ట్రంలో బీజేపీని నిలువరించాలని తమకు సీటు కేటాయించాలన్నారు. తాము పోటీ చేసేందుకు వీలున్న 5 లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకెళ్లామని.. వాటిలో ఒకటి కేటాయించాలని కూనంనేని కోరారు. పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ, ఎన్ బాలమల్లేష్‌తో కలిసి కూనంనేని సాంబశివరావు శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రకటించిన 4 ఎంపీ స్థానాల్లో ఒకటి తాము కోరిన సీటు ఉందని కూనంనేని గుర్తు చేశారు. బీజేపీ మరింత దూకుడుగా సాగుతోందని, ఇండియా కూటమిలో పార్టీలను చీల్చడమో లేదా బెదిరించి లొంగదీసుకోవడమో చేస్తుందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని నిలువరించేందుకు కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా ఆచరయోగ్యంగా ఆలోచించాలని సూచించారు. అన్నీ పార్టీలను కలుపుకున్నచోట కాంగ్రెస్ విజయం సాధించిందని.. కలుపుకోనిచోట దెబ్బతిన్నదని కూనంనేని గుర్తు చేశారు. ఇదే విషయం ఇటీవల జరిగిన ఎన్నికల్లో నిరూపితం అయిందన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌తో బీఎస్‌పీ కలవడం దురదృష్టకరమన్నారు. నిన్న, మొన్నటి వరకు బీఆర్‌ఎస్‌కి వ్యతిరేకించిన బీఎస్‌పీ వైఖరిలో ఇంతలోనే ఎందుకు అంత మార్పు వచ్చిందని విస్మయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముద్దాయిని చేసేందుకు బీఆర్‌ఎస్ కుట్ర చేస్తోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రజల్లో అనుమానాలు సృష్టించే రీతిలో బీఆర్‌ఎస్ నేతలు ప్రకటనలు చేస్తున్నారని కూనంనేని మండిపడ్డారు. రాష్ట్రంలో నీటిఎద్దడి సమస్యలను పరిష్కరించడం కోసం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకి జాతీయ హోదా ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోడీని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కేవలం ఎన్నికలకు ముందు మాత్రమే ప్రధాని రాష్ట్రానికి వచ్చిపోతున్నారు తప్ప.. తెలంగాణకు అవసరమైన పనులు, హామీలను అమలు చేయడం లేదని కూనంనేని సాంబశివరావు విమర్శించారు.




## పన్ను ఎగవేతదారులపై సర్కార్ దృష్టి

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** ఆదాయాన్ని పెంచేందుకు తెలంగాణ సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా పన్ను ఎగవేతలను అరికట్టడంపై ప్రత్యేక దృష్టిసారించింది. దీనికిగాను పన్ను ఎగవేతదారులపై దాడులు చేసేందుకు మొబైల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యూనిట్లను పెంచాలని నిర్ణయించింది. జీఎస్టీ, ఇతర పన్నుల ఎగవేతలను అరికట్టేందుకు నిఘా నెట్‌వర్క్‌ను మెరుగుపరచాలని, అలాగే వారిపై నిఘా పెంచాలని అధికారులను ఇప్పటికే ప్రభుత్వం ఆదేశించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు దాడులు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఇసుకు తవ్వకాలు, విక్రయాల ద్వారా రోజుకు కోటి రూపాయల మేర ఆదాయం రాగా, ప్రస్తుతం రోజుకు 3 కోట్ల రూపాయలకు పెరిగింది. అలాగే పన్ను ఎగవేతదారులపై దాడులు చేస్తున్న పరిస్థితుల్లో జీఎస్టీ వసూళ్లు నెలకు దాదాపు 350 కోట్ల రూపాయల మేర పెరిగాయి.

## గొర్రెల స్కామ్‌లో మరో పశుసంవర్ధక అధికారి

### కొనుగోలుదారులకు సొమ్ములిచ్చేందుకు లంచం

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త :** గొర్రెల కుంభకోణంలో లోతుగా విచారణ చేసేకొద్దీ మరికొందరు పశు సంవర్థక శాఖలోని అధికారుల అవినీతి పాత్ర ఒక్కొక్కటిగా వెలుగు చేస్తున్నాయి. తాజాగా మరో అసిస్టెంట్ డైరక్టర్ పాత్ర ఈ కుంభకోణంలో ఉన్నటున విచారణ అధికారులు గుర్తించారు. తెలంగాణలో సంచలనంగా తయారైన బిఆర్‌ఎస్ ప్రభుత్వ గొర్రెల పంపిణీ కుంభకోణానికి సంబంధించిన కేసు దర్యాప్తును అవినీతి నిరోధక శాఖ వేగవంతం చేసింది. ఈ కేసులో ఒక్కొక్కటిగా అవినీతి చిట్టా బయటకొస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో పశు సంవర్ధక శాఖ అధికారి అవినీతికి పాల్పడినట్లు బయట పడింది. ఇందులో పశు సంవర్ధక శాఖలో అసిస్టెంట్ డైరక్టర్ (ఎడి)గా పనిచేస్తున్న అధికారి పాత్ర ఉన్నట్లు వెలుగులోకి తీసుకొచ్చిరు. ప్రధానంగా గొర్రెలను లబ్దిదా రులకు పంపిణీ చేసిన తదుపరి వాటికి నిధులు ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

## అప్పల ఊబిలో కూరుకుపోయిన దేశం, ఏపి

### తెలుగు రాష్ట్రాల్లో ప్రజాశాంతి పార్టీ పోటీ

### విశాఖ ఎంపిగా కె.ఎ.పాల్, వరంగల్ ఎంపిగా బాబుమోహన్ ఎన్నికల బరిలోకి



సమావేశంలో మాట్లాడుతున్న డా.కె.ఎ.పాల్. చిత్రంలో బాబుమోహన్

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 9, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తమ పార్టీ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటి చేస్తుందని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.కె.ఎ.పాల్ చెప్పారు. తమ పార్టీ ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకునేందుకు సిద్ధంగా ఉందని, ఈ మేరకు తమ పార్టీ కోర్ కమిటీ కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్‌తో చర్చలు జరుపుతున్నదని ఆయన తెలిపారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీమ ంత్రి, సినీనటుడు బాబుమోహన్‌తో కలిసి కె.ఎ.పాల్ మాట్లాడారు. తాను విశాఖపట్నం లోక్‌సభ నియోజకవర్గం నుంచి, బాబు మోహన్ వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటి చేస్తారని, ఎపిలో ఏ పార్టీతో పొత్తు లేకుండా ఒంటరిగానే 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకు పోటి చేస్తామని తెలిపారు.
దేశం, ఉభయ తెలుగు రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయని, గతంలో కాంగ్రెస్ పార్టీ సంవత్స రానికి ఒక లక్ష కోట్లు అప్పు చేస్తే, బిజెపి, వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వాలునెలకు లక్ష రూపాయల చొప్పున అప్పులు చేశాయని, దేశంలో, రాష్ట్రాలలో అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు పెరిగిపోయాయని, ప్రజల సంక్షేమానికి, అప్పుల నుంచి దేశాన్ని కాపాడుకోవడానికి తమ పార్టీ ఎన్నికల బరిలోకి దిగిందని పాల్ వివరించారు. 7 దశాబ్దాలుగా కుటుంబ పాలనలకు ప్రజలు ఓట్లు వేసి అధికారం కట్టబెట్టారని, ఇకనైనా ఒక్కసారి తమ పార్టీకి అధికారం అందించాలని కోరారు. బాబుమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు అవినీతిలో కూరుకుపోయాయని, వరంగల్‌లో పుట్టి పెరిగిన తాను ఆ ప్రాంత ప్రజలకు సేవలు చేయడానికి ప్రజా శాంతి పార్టీలో చేరి వరంగల్ నుంచి పోటి చేస్తున్నానని చెప్పారు. దేశంలో అవినీతి, అప్పులు లేని పాలన రావాలంటే కె.ఎ.పాల్ అధికారంలోకి రావాలని సూచించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి రోశయ్య పార్టీ ప్రధాన కార్యదర్శి మమతా వెంకట్‌రెడ్డి, కోశాధికారి జ్యోతి బెగల్, రాష్ట్ర కో-ఆర్డినేటర్లు పి.వి.రావు, ధన్‌రాజ్, సుబ్బారావు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో నగరాభివృద్ధి

## ఉప్పల్ నల్లచెరువు వద్ద సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ (ఉప్పల్), మార్చి 9 ప్రభాతవార్త :** హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉప్పల్ నల్ల చెరువు వద్ద రూ.119.80 కోట్ల వ్యయంతో నిర్మించిన సివరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను రాష్ట్ర మంత్రులు డి.శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి పి.మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని, తర్వాత అభివృద్ధి వైపే దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. వచ్చే 25 ఏళ్లలో హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకుని వెళ్తామని పేర్కొన్నారు. తెలంగాణలో వేగంగా సమస్యలు పరిష్కరించుకుంటూ నగరాన్ని అభివృద్ధి పథంలో తీసుకుని వెళుతున్నామని పేర్కొన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్న సమయంలో గోదావరి, కృష్ణాజలాలతో ప్రజల దాహార్తిని తీర్చామని గుర్తు చేశారు. నగరంతోపాటు, శివారు ప్రాంతాల్లో చెరువులు, ప్రభుత్వ స్థలాల కబ్జాల విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో చెరువులు, ప్రభుత్వ స్థలాలను కబ్జాలకు గురి అవుతున్నాయని, వీటిని అరికట్టాలని విన్నవించారు. దీనిపై సిఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి ఎమ్మెల్యే నుంచి రాత పూర్వకంగా తీసుకుని వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా పలువురు పార్టీ నేతలను ముందస్తు అరెస్ట్ చేశారు. కాగా ఎస్టీపీల ప్రాజెక్ట్‌లతో ఇప్పటికే కోకాపేట్, దుర్గం చెరువు ఎస్టీపీలు అందుబాటులోకి రాగా, శనివారం మరో రెండు ఎస్టీపీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పురపాలక ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జలమండలి ఎండి సుదర్శన్‌రెడ్డి, ఈడి లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు, మేయర్ విజయలక్ష్మి, గ్రేటర్ కమిషనర్ రోనాల్డ్ రాస్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్లు శాంతి సాయిజెన్ శేఖర్, బన్నాల గీత పలువురు అధికారులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.



శనివారం ఉప్పల్ నల్ల చెరువు సివరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంటు ప్రారంబోత్సంలో పాల్గొన్న సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు

# రామంతాపూర్ ఎస్‌బిఐలో భారీ కుంభకోణం

### ఖాతాదారుల పేరుతో రుణం తీసుకున్న ఇద్దరు మేనేజర్లు రూ.2.88 కోట్లు బ్యాంక్‌కు బురిడీ : కేసు నమోదు

**హైదరాబాద్ (ఉప్పల్), మార్చి 9 ప్రభాతవార్త :** పనిచేస్తున్న బ్యాంక్‌కే బురిడి కొట్టించి రూ.2 కోట్ల 88లక్షల రూపాయల డబ్బులు కొల్లగొట్టిన ఇద్దరు బ్యాంక్ మేనేజర్ల బాగోతం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామంతాపూర్ లోని ఎస్‌బిఐ బ్యాంక్‌లో మేనేజర్‌గా భగీరద్ గంగమల్లయ్య గత ఏడాది జూలై 27 నుంచి ఈ ఏడాడి ఫిబ్రవరి వరకు పనిచేశారు. ఇదే సమయంలో షేక్ సైదులు ఎస్‌బిఐకి సంబంధించిన సిసిజి బ్రాంచీలో మేనేజర్‌గా పనిచేసినట్లు తెలిపారు. వీరిద్దరు కలిసి బ్యాంక్‌లో ఖాతాదారులకు తెలియకుండా రూ.2.80లక్షల పలువురు ఖాతాదారుల అకౌంట్ల నుంచి రుణం తీసుకున్నారు. రుణం కోసం దరఖాస్తు చేసుకున్న ఖాతాదారులు నుంచి డాక్యుమెంట్లు తీసుకున్న సదరు మేనేజర్లు ఫామ్ 16ను పోర్జరీ చేసి తప్పుడు స్టేట్‌మెట్‌లతో రుణం తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తీసుకున్న రుణం డబ్బులను షేక్ సైదులు తన భార్య సుష్మ, కొడుకు పీరయ్య ఖాతాలకు బదలీ చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం 19 మంది వినియోదారులకు సంబంధించి మొత్తం 2,84,80,000 దబ్బును సుష్మ, పీరయ్య అకౌంట్లకు మళ్లీంచినట్లు పోలీసులు తెలిపారు. ఇదంతా కూడా గంగ మల్లయ్య సహకారంతోనే షేక్ సైదులు దారి మళ్లించినట్లు పోలీసులు తెలిపారు. పోర్జరీ డాక్యుమెంట్లతో దాదాపు 16 మంది పేర్లతో ఇద్దరు మేనేజర్లు రుణాలు తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

**కొత్త మేనేజర్ రాకతో కుంభకోణం వెలుగులోకి :** బ్యాంక్ మేనేజర్‌గా పనిచేస్తున్న గంగ మల్లయ్య బదిలీ అనంతరం వీర వసంత రాయుడు కొద్ది రోజుల క్రితం బ్యాంక్‌కు కొత్త మేనే జర్‌గా బదిలీపై వచ్చారు. గతంలో రుణాలు తీసుకున్న వారి వివరాలతోపాటు, రుణం కోసం దరఖాస్తు చేసుకున్న వారు బ్యాంక్‌కు రావడంతో మేనేజర్‌ను కలిసి ఆరా తీశారు. పరిశీలించి చూస్తే అప్పటికే రుణం తీసుకుని తిరిగి చెల్లించని స్థితిలో బ్యాంక్ జాబితాలో కనిపించాయి. దీంతో వినియోగదారులకు ఫోన్ చేయడంతో వారు షాక్‌కు గురైయ్యారు. దీనిపై ముందుగా బ్యాంక్ మేనేజర్ సిసిఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం విచారణ జరిపి రూ.2.88 కోట్లు దారి మళ్లాయనే విషయాన్ని గుర్తించారు. కేసును ఉప్పల్ పోలీస స్టేషన్‌కు బదిలీ చేశారు. దీంతో పోలీసులు బ్యాంక్ మేనేజర్లు షేక్ సైదులు, సుష్మ,పీరయ్య, మరో మేనేజర్ గంగమల్లయ్యకోసం గాలింపు చేపట్టారు.

## నకిలీ సర్టిఫికెట్ల ముఠా గుట్టు రట్టు: నలుగురు నిందితుల అరెస్టు, పరారీలో మరో ఇద్దరు

### జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నకిలీ సర్టిఫికేట్ల ముఠాను పట్టుకొని అరెస్టు చేసినట్లు జగిత్యాల ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని నూతన ఎస్పీ కార్యాలయంలో శనివారం నలుగురు నిందితులను అరెస్టు చూపించి అనంతరం విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జైన గ్రామానికి చెందిన కొడిదల మహేష్ గల్ఫ్ దేశం వెళ్లుటకు పాస్‌పోర్టు, పదవ తరగతి సర్టిఫికేట్ అవసరం ఉండగా అతను తొమ్మిదవ తరగతి వరకే చదివినాడు. మహేష్ తనకు పాస్‌పోర్టు పొందుటకు పదవ తరగతి సర్టిఫికేట్ అవసరం ఉందని జైన గ్రామానికి చెందిన కొక్కరకని చంద్రయ్య అలియాస్ చందుకు తెలుపగా అతను తన దగ్గరి బంధవు అయిన బత్తినోజు రజిత నకిలీ సర్టిఫికేట్‌లను ఇప్పిస్తుందని తెలుసుకొని చంద్రయ్య రజితకు ఫోన్ చేయగా తన నకిలీ సర్టిఫికేట్ ఇస్తాను దానికి బదులు 30 వేలు ఇవ్వమనగా, చంద్రయ్య 28 వేలు ఇస్తామని చెప్పగా దానికి రజిత అంగీకారం తెలపడంతో ఫోన్‌పే నుండి 28 వేలు పంపించాడు.27 రోజుల తరువాత రజిత నేషనల్ ఇన్స్టి ట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్,రూల్ నెంబర్ 160097125873 గల నకిలీ ఓపెన్ ఎస్ఎస్‌సి సర్టిపికేట్స్ ఇప్పించింది.మహేష్ ఇసిఎన్ఆర్ పాస్‌పోర్టు కొరకు అప్లై చేసుకోగా ఎస్బీ హెడ్ కానిస్టేబుల్ ఆర్.నర్సింగరావు పాస్‌పోర్టు ఎంక్వయిరీకి వెళ్లగా ఎంక్వయిరీలో అట్టి సర్టిపికేట్ నకిలీ అని తేలిందని అన్నారు. పూర్తిగా విచా రించగా బత్తినోజు రజిత బత్తినోజు శ్రావణ్ కుమార్‌లు భార్యభర్తలు . అలా ఈ మూడు మూడు సంవత్సరాల్లో సుమారు 100 మందికి పైగా నకిలీ సర్టిఫికేట్‌లు ఇప్పించినట్లు తెలిపారు.ఒక్కో సర్టిఫికేట్స్‌కు సుమారు 1 లక్ష 30 వేల వరకు కూడా తీసుకున్నారు. శనివారం నిందితులను కరీంనగర్‌లో వారి ఇంటి దగ్గర ఉండగా దర్మపురి సిఐ,రాంనర్సింహారెడ్డి, ధర్మపురి ఎస్సై పి.ఉదయ్‌కుమార్,సిబ్బంది నిందితులను పట్టుకొని వారి వద్ద నుండి 395 నకిలీ సర్టిపికేట్‌లు,ఐదు సెల్‌ఫోన్లు,1 మోటార్ సైకిల్,1 లాప్‌టాప్‌లు,1 సిపియు,25 వేలు నగదు స్వాధీనపరుచుకున్నారు.



శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి సన్‌ప్రీత్‌సింగ్

# మేడ్చల్‌ను కోకాపేట్‌లా మారుస్తా..

## కండ్లకోయలో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో సిఎం రేవంత్



శనివారం కండ్లకోయలో జరిగిన సభలో మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి

**మేడ్చల్, మార్చి 9, ప్రభాతవార్త:** మేడ్చల్ ప్రాంతాన్ని కోకాపేట్‌లో మారుస్తానని, నగరానికి నలువైపులా కారిడార్‌ల ఏర్పాటు, ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధిని చేపట్టి బాధ్యతను తీసుకుంటానని, విలువైన భూములుగా పలికేలా మారుస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం రాత్రి మేడ్చల్ జిల్లా గుండ్లపోచంలిపల్లి మున్సిపాల్టీలోని కండ్లకోయలో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగ సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎన్డీయే బిజెపి పొత్తులతో అతుకుల బొంతగ మారిందని, ఎన్డీయేకు కేంద్రంలో 400సీట్లు వస్తే మరి రాష్ట్రాలతో (ఎపి) పొత్తులు ఎందుకని విమర్శించారు. కేంద్రంలో బిజెపికి కాలం చెల్లిందని, 140కోట్ల మంది ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని ఆయన విమర్శించారు. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవితల మాటల తీరుపై మండి పడ్డారు. చెప్పేది ఒకటి చేసేది మరొకటిలా వారి తీరు ఉంటుందని, ప్రతిపక్ష నాయకునిగా అసెంబ్లీ సమావేశాలకు రాకపోవటం ఎంత వరకు సబబు అని, బిఆర్ఎస్ వారు మాట్లాడే ముందు అసెంబ్లీకి రావాలని అన్నారు. తెలంగాణలో 14ఎంపి సీట్ల విజయానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి కసరత్తు చేస్తుందన్నారు. ఈ బహిరంగసభలో రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, మైనంపల్లి హన్మంత్‌రావు, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, డిసిసి అధ్యక్షులు ఎస్. హరివర్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, పిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఉద్దెమర్రి నర్సింహ్మారెడ్డి, మేడ్చల్ ఎ బ్లాక్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లాలోని వివిధ నియో జకవర్గాల కాంగ్రెస్ ఇన్‌చార్జిలు, వివిధ మండలాల, మున్సిపాల్టీల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కవులకు, కళాకారులకు స్ఫూర్తిగా "ఆస్కార్‌హౌజ్" నిర్మిస్తాం: మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, మార్చి 9,ప్రభాతవార్త:** కవులకు కళాకారులకు స్ఫూర్తినిచ్చి వారిలో ప్రతిభకు మరింత మెరుగులు దిద్దేలా చేసేందుకు హైదరాబాద్‌లో ఆస్కార్‌హౌజ్‌ను నిర్మించడానికి స్థలం కేటాయిస్తానని ఆర్అండ్ బి సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శనివారం బంజారాహిల్స్‌లో మంత్రి కొం డాసురేఖతో కలిసి మంత్రి కొమటిరెడ్డి మర్యాదపూర్వకంగా సినిమా పాటల రచయిత చంద్రబోస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ వాడుకభాషలో సామాన్యుడికి అర్థమయ్యే రీతిలో చంద్రబోస్ అద్భుత సాహిత్యం సృష్టించారని కొనియాడారు.

చంద్రబోస్ రాసిన నాటునాటు పాట ఉత్తమ ఒరిజినల్ సాంగ్‌గా ఆస్కార్ అవార్డు గెలవడం మన తెలుగుభాషకు ప్రపంచఖ్యాతి లభించిందని ఆయన తెలిపారు. తెలుగు భాష సాహిత్యం కారణంగా అం తర్జాతీయ అవార్డుతీసుకొని రావడంతో దేశానికే గొప్పతనం లభించిందని ఆయన వివరించారు.

# ఆఫ్రికా దేశాల నుంచి ప్రమాదకరరీతిలో డ్రగ్స్ స్మగ్లింగ్

## సినిమాలను తలపిస్తున్న డ్రగ్స్ మాఫియా దందాలు

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** ఆఫ్రికా దేశాలకు చెందిన డ్రగ్స్ మాఫియా డాన్‌లు తమ దేశాల నుంచి మాదకద్రవ్యాలను స్మగ్లర్ల ద్వారా ప్రమాదకర పరిస్థితుల్లో భారత్‌కు రవాణా చేస్తున్న తీరు పోలీసులు, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. దక్షిణాఫ్రికా, టాంజానియా, కెన్యా తదితర దేశాల పేదలను ఎంచుకుని వారి పొట్ట, మల ద్వారాల వద్ద కొకైన్, హెరాయిన్ వంటి డ్రగ్స్‌ను వుంచి భారత్‌కు పంపుతూ ఇక్కడి సర్కారీ విభాగాలకు కొత్త సవాళ్ల విసురుతున్నారు. ఇప్పటివరకు వందమందికిపైగా ఆఫ్రికా దేశాల స్మగ్లర్లు భారత్‌లోని పలు జైళ్లలో మగ్గుతున్నారు. మరోవైపు డ్రగ్స్‌ను స్మగ్లింగ్ చేస్తున్న వారి శరీరాల్లో వుంచిన డ్రగ్స్‌ను వెలికి తీసేందుకు పోలీసులు వారిని నాలుగైదు రోజులపాటు ఆసుపత్రుల్లో వుంచాల్సి వస్తోంది. డ్రగ్స్ మాఫియా ఆగదాలు, అడ్డగోలు వ్యవహారాలు సినిమాల్లో చిత్రవిచిత్రంగా వుండడం తెలిసిందే. తమ ఏజెంట్ల కడుపులో లేదా శరీరంలోని మరేదైనా భాగంలో మాదకద్రవ్యాలను దాచి వుంచు తారు. ఆ తరువాత తమ ఏజెంట్లను తాము పంపాల్సిన చోటుకు నిర్ణీతవ్యవధిలో పంపుతారు. అయితే కొన్నిసార్లు నిర్ణీత సమ యంలో స్మగ్లర్లు చేరకపోతే వారి ఆరోగ్యంపాడై ఉన్నచోటే మరణి స్తుంటారు. ఈ తరహా టెక్నిక్‌లను ఇప్పుడు ఆఫ్రికాకు చెందిన మాదకద్రవ్యాల డాన్‌లు అనుసరించసాగారు. తమ తమ దేశాల్లో బీద వారిని ముఖ్యంగా మహిళలు, మధ్య వయస్సు వారిని ఎంచు కుని ఆ కుటుంబాలలో ఒకరు లేదా ఇద్దరిని ఎంచుకుని వారి కడుపులో మాదకద్రవ్యాలను మింగించడం లేదా ఆపరేషన్లు చేసి కడుపులో దాచి వుంచుతారు. ఆ తరువాత వారిని దుబాయ్ మీదుగా భారత్‌లోని పలు నగరాలకు పంపుతుంటారు. ఇక్కడకు వారు రాగానే డాన్‌ల అనుచరులు రహస్య ప్రాంతానికి తీసుకెళ్లి తమకు బాగా పరిచయం వున్న వైద్యుల ద్వారా ఆపరేషన్లు చేయించి వారి కడుపులో వున్న డ్రగ్స్‌ను వెలికితీస్తారు. తరువాత ఆ వ్యక్తులకు వారం, పదిరోజులపాటు ఆసుపత్రుల్లోనే వైద్యం అందించి తిరిగి వారి దేశాలకు పంపిస్తారు. సదరు వ్యక్తులకు మూడు లక్షల రూపాయల నుంచి ఐదు లక్షల రూపాయల వరకు అందుతుంది. ఏదైనా తేడావచ్చి ఎవరైనా చనిపోతే వారి కుటుంబాలకు పది లక్షల రూపాయల వరకు అందజేస్తారు. ఇలా కడుపులో డ్రగ్స్‌ను దాచుకుని ప్రయాణాలు చేస్తున్న వారు రెండు లేదా మూడు రోజుల వ్యవధిలోనే డ్రగ్స్‌ను బయటకు తీయకుంటే మరణిస్తారు. ఢిల్లీ, ముంబయితో బెంగళూరు, చెన్నై శంషాబాద్ విమానాశ్రయాల్లో తరచూ శరీరాలలో హెరాయిన్, కొకైన్ సహా పలు రకాల డ్రగ్స్‌ను మాత్రలు, లేదా పొట్లాల రూపంలో దాచుకుని వస్తూ ఇక్కడ కస్టమ్స్ అధికారులకు దొరికిపోతున్న తీరు డ్రగ్ మాఫియా ఆగ డాలు ఏ స్థాయికి చేరాయో ఊహించుకోవచ్చు.

శంషాబాద్ విమానాశ్రయంలో ఏడాది క్రితం టాంజానియాకు చెందిన ముగ్గురు వ్యక్తులు కడుపులో హెరాయిన్ దాచి వుంచి హైదరాబాద్‌కు రాగా అప్పటికే వారి ప్రయాణం మూడు రోజులు దాటడంతో తీవ్ర అస్వస్తకు లోనవడం, సరిగ్గా నడవలేక పోవడంతో డిఆర్ఐ అధికారులు అనుమానించి వెంటనే విమానాశ్ర యంలోనే స్కానింగ్ చేయగా వారి కడుపులో డ్రగ్స్ వున్న విషయం రట్టయింది. ఇందులో మొదటి వ్యక్తి కడుపులో 57 మాత్రలు, రెండవ వ్యక్తి కడు పులో 108 మాత్రలు వున్నాయి. వీరిద్దరిని వారం రోజుల పాటు ఆసుపత్రిలో వుంచి చిన్నపాటి ఆపరేషన్లు చేసి కడుపులోని మాదకద్రవ్యాల మాత్ర లను వెలికితీశారు. వీరిద్దరు కోలుకుని ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీలుగా వున్నారు. వీరిపై నమోదైన కేసులు కోర్టులో రుజువైతే జీవితఖైదు శిక్ష అనుభ వించాల్సి వుంటుంది. ఇలా ప్రమాదకరంగా మాదకద్రవ్యాలను తరలిస్తూ దొరికిపోయిన వారు కొందరేనని చెప్పాలి. పోలీసులతో పాటు డిఆర్ఐ అధికారులకు చిక్కకుండా వెళ్లిపోతున్న వారు ఇంకొందరు వున్నారు. అయితే ఇలా డ్రగ్స్‌ను స్మగ్లింగ్ చేస్తున్న వారు దొరికిపోవడం లేదా పోలీసుల కళ్లుగప్పి పారిపోవడం వంటివి జరిగినా, ఇంతవరకు ఎవరూ మరణించక పోవడం గమనార్హం.



శనివారం హైదరాబాద్‌లో జరిగిన సదస్సులో ప్రసంగిస్తున్న సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

## ఆదేశిక సూత్రాలు ప్రకారం పౌరుల పరిరక్షణకు పాటుపడాలి

### సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 9 ప్రభాతవార్త:** రాజ్యాంగం ద్వారా సక్రమించిన ఆదేశిక సూత్రాలు ప్రకారం పౌరుల పరిరక్షణ కోసం పాటుపడాలని, కాని నేడు ఆ పరిస్థితి కనిపించడం లేదని సుప్రీంకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పౌరహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రెండు రోజుల పాటు జరిగే రాష్ట్ర సదస్సు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పాలకులు ప్రజా సమస్యలు గాలికొదిలేసి వ్యాపారదృక్పదంతో ముందుకు సాగుతున్నాయే తప్ప ప్రగతి, సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగడం లేదన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 9 అమలు కావాల్సిందేనని అన్నారు. ప్రజల స్వేచ్ఛను పాలకులు విస్మరిస్తూ నేడు ప్రభుత్వాలు 'ఉపా' లాంటి ప్రయోగిస్తూ స్వేచ్ఛను హరించి వేస్తున్నారన్నారు. మత కలహాలు జరిగిన సందర్భాల్లో 'ఉపా' చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నారన్నారు. 'ఉపా' చట్టాన్ని ఎత్తివేయాలని అడిగామని, పోలీసు ఆలోచనలో ఒక్క శాతం మార్పు రాలేదని, వాళ్ళు మారాలన్నారు. ప్రముఖ న్యాయ నిపుణులు, రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వం మీడియాను స్వాధీనం చేసుకుని రియల్ ఎస్టేట్‌గా మార్చిందన్నారు. ప్రభుత్వాలకు ప్రభుత్వ భూములను అమ్ముకునే హక్కులేదని, ప్రజలకు మాత్రమే ఆస్తి హక్కు ఉందన్నారు. ప్రొఫెసర్ మనోరంజన్ మహంతి, ప్రొఫెసర్ నందిని సుందర్, హర్షబందర్, దర్శన్ పాల్, ప్రొఫెసర్ మధుప్రసాద్, ప్రొఫెసర్ మాధురి,అలోక్ శుక్లా, అర్ఫా ఖానూమ్ షేర్వానీ, డాక్టర్ కె.శ్రీనివాస్, ఐఎఫ్‌టియు ప్రసాద్, ప్రొఫెసర్ సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

## చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలి

### సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి9:** ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి చార్జీలు లేకుండా లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) అమలు చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారంనాడు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. 'ఎల్ఆర్ఎస్ అంటే దోపిడీ అని గతంలో మీరన్నారు. ఇవాళ ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రజలను ఎందుకు దోపిడీ చేస్తున్నారు. ప్రజల కోరిక మేరకు ఈ పథకాన్ని ఉచితంగా అమలు చేయాలి.

ప్రజల ఆకాంక్షలకు అను గుణంగా పనిచేస్తామని మీరు అసెంబ్లీలో చెప్పిన మాట వాస్తవమే అయితే వెంటనే మార్గదర్శకాలు విడుదల చేయాలి' అని లేఖలో పేర్కొన్నారు.

## ఎస్ఐబిలో కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసం వ్యవహారం

### మాజీ డిఎస్‌పి ప్రణీత్ రావు సహా నాటి బడా అధికారులపై చర్యలు?

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసం కేసులో మాజీ డిఎస్ పి ప్రణీత్ రావు సహా అప్పట్లో ఈ విభాగంలో కీలక హోదాల్లో వున్న అధికారులపై చర్యలు తీసుకునేందుకు సర్కారు మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది. ఈ విషయమై నిఘా వర్గాలు అందించిన నివేదిక ఆధారంగా ఎస్ఐబిలో జరిగిన అక్రమాలపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసేందుకు సర్కారు నుంచి పోలీసు శాఖకు అనుమతి లభించినట్లుగా సమాచారం. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించకున్నా ఒకటి రెండు రోజుల్లో దీనిపై ఎఫ్ఐఆర్ నమోదయ్యే వీలుందని తెలిసింది. మరో వైపు ఎస్ఐబిలో జరిగిన విధ్వంసంపై పోలీసు కేసు నమోదు చేసి విచారణ చేబట్టాలని న్యాయవాది అరుణ్ కుమార్ చేసిన ఫిర్యాదుపై నిపుణుల సలహా తీసుకుని ముందుకు సాగాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు.

## లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కో సీటు కోరుతున్న సీపీఐ, సీపీఎం!

### కాంగ్రెస్‌తో చర్చలకు ప్రయత్నిస్తున్న కమ్యూనిస్టులు

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ, సీపీఎం పార్టీలు కూడా పోటీ చేయాలని ఆలోచిస్తున్నాయి. అయితే రెండు పార్టీలు కూడా తమకు ఒక్కో సీటును కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని కోరుతున్నాయి. ఇప్పటికే అటువంటి ప్రతిపాదనలను సీపీఐ, సీపీఎం రాష్ట్ర పార్టీలు.. రాష్ట్ర కాంగ్రెస్‌కి అందించాయి. వాటిలో కనీసం ఒక్క స్థానం తమకు కేటాయించాలని రెండు పార్టీలు కోరుతున్నాయి. అయితే సీపీఎం, సీపీఐ పార్టీలు కోరుతున్న స్థానాల్లో ఏ స్థానాలను వారికి కేటాయిస్తారో కాంగ్రెస్ స్పష్టంగా ఇప్పటి వరకు చెప్పలేదు. రాష్ట్రంలోని ఖమ్మం, నల్గొండ, భువనగిరి, వరంగల్, పెద్దపల్లి నియోజకవర్గాల్లో తమ ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఆ 5 నియోజకవర్గాల్లో ఏదో ఒక లోక్‌సభ స్థానం తమకు కేటాయించాలని సీపీఐ కాంగ్రెస్‌ని కోరుతోంది. ఇప్పటికే సీపీఐ పార్టీ ఆ పార్టీ తరపున కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటు గురించి చర్చించడానికి కమిటీని ఏర్పాటు చేసింది.

అయితే రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ 39 మందితో మొదటి జాబితాను ప్రకటించింది. అందులో సీపీఐ ప్రతిపాదించిన నల్గొండ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ సీనియర్ నేత కె జానారెడ్డి తనయుడు రఘువీర్‌కి కేటాయించింది. దీంతో మిగిలిన నాలుగు సీట్లలో సీపీఐకి ఒక సీటును కేటాయిస్తారా? లేదా? అనేది వేచి చూడాలి.

## 12న సిఎం రేవంత్ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి9:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ ఈనెల 12న భేటీ కానుంది. మధ్యాహ్నం 12 గంటలకు జరిగే ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిసింది. ఆరుగ్యారంటీల్లో భాగంగా మహిళలకు రూ.2,500చొప్పున అందించే ఆర్థిక సహాయ పథకంపై చర్చించే అవకాశం ఉంది. ఇందిరమ్మ ఇళ్లు, నారా యణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాలను ఆమోదించనున్నట్లు సమాచారం.

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ

### బైరామల్‌గూడ చౌరస్తాలో సెకండ్ లెవల్ ఫ్లై ఓవర్ ప్రారంభించిన సిఎం రేవంత్

**సైదాబాద్, మార్చి 9 ప్రభాతవార్త:** తెలంగాణా దేశానికి ఆదర్శంగా నిలిచేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి(ఎస్ఆర్ డిపి) లో భాగంగా సాగర్ రింగు రోడ్డు(బైరామల్‌గూడ చౌరస్తా)లో నిర్మించిన సెకండ్ లెవల్ ఫ్లై ఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభిమానంతోనే తాను ముఖ్యమంత్రిని కావడం జరిగిందన్నారు. ఎల్‌బినగర్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఎల్‌బినగర్ నుంచి హయత్‌నగర్ వరకు, నాగోలు నుంచి ఎల్‌బినగర్ వరకు అక్కడ నుంచి చాంద్రాయణ గుట్ట వరకు, అక్కడ నుంచి ఎయిర్‌పోర్టు వరకు మెట్రోను విస్తరిస్తామని అన్నారు. రూ.40 నుంచి 50 వే కోట్లతో మూసీని అభివృద్ధి చేస్తామన్నారు. మార్చి 11వ తేదీన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తామని అన్నారు. ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించడంలో భాగంగా ఎల్‌బినగర్‌లో ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎఐసిసి అధికార ప్రతినిధి మధుయాష్కీ, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి, జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో టిడిపి-బిజెపి పొత్తుకు సై

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు మరో సంచలన ఘట్టానికి తెర తీశాయి. ముఖ్యంగా జాతీయపార్టీ బిజెపి, టిడిపి-జనసేన పొత్తుతో నూతన పరిణా మాలు చోటుచేసుకోబోతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతిపక్షపార్టీ తెలుగుదేశంతో పొత్తుపై మూడు రోజుల సుదీర్ఘ భేటీల అనంతరం శని వారం సాయంత్రం బిజెపి కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా లేఖరూపంలో అధికారిక ప్రకటనచేశారు. ఎన్డీఎలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిజెపి అధిష్ఠానం తన అభిప్రాయాన్ని వెల్లడించింది.ప్రధాని మోడీ నేతృత్వంలో ఇక ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి-టిడిపి-జనసేన పార్టీలు ఉమ్మడిగా దేశాభి వృద్ధికి కట్టుబడి ఉంటాయని పేర్కొన్నారు. అంతే కాకుండా ఎపి అభివృద్ధికి ఎన్డీఎ తగిన విధంగా కృషిచేస్తుందని జాతీయ అధ్యక్షుడు నడ్డా విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా మూడు రోజులుగా హస్తిన వేదికగా బిజెపి దిగ్గజ నేతలతో టిడిపి జాతీయ అధ్యక్షుడుచంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వరుస భేటీలతోచర్చలు సాగించిన విషయం విదితమే. ఈ సమావేశంలో సీట్ల సర్దుబాటుపై స్పష్టత వచ్చింది. బిజెపి,జనసేన కలిసి 8 లోక్‌సభ, 30 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. మిగిలిన 17లోక్‌సభ, 145 అసెంబ్లీ స్థానాల్లో టిడిపి పోటీ చేస్తుందని అధికారికంగా ప్రకటిస్తామన్నారు.

# 'భీమా'ను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు : గోపీచంద్

మాచో హీరో గోపీచంద్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా. ఎ.హర్ష దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్నిశ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్‌నిర్మించారు. ప్రియాభవానీ




శంకర్,మాళవిక శర్మ హీరోయిన్లుగా నటించారు.. ఈనేపత్యలో యూనిట్‌మీడియాతో మాట్లాడింది..ఇంత మంచి చిత్రాన్ని ఆదురిస్తున్నప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. కార్య క్రమంలో నిర్మాత కెకె రాధామోహన్, డాక్టర్ నరేష్ వీకే తదితరులు మాట్లాడారు.

# 'వెయ్ దరువెయ్..' రిలీజ్ డేట్

సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బాపటేల్ జోడీగా నటించిన చిత్రం వెయ్ దరు వెయ్...లక్ష్మీనారాయణ పొత్తూరు సమర్పణలో సాయి తేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నవీన్‌రెడ్డి దర్శకత్వంలో దేవరాజ్ పోతూరు నిర్మించిన చిత్రం వెయ్ దరువెయ్.. మార్చి 15న విడుదల




కానుంది. ఈసందర్భంగా నిర్మాత దేవరాజ్ పోతూరు మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే.. మా సాయితేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో మేం చేసిన రెండో సినిమా అని అన్నారు. నవీన్‌రెడ్డిగారు చెప్పి కథ వినగానే చాలా నచ్చిందనాననరు. ఈ సయంలో రెండు విషయాలపై క్లారిటీగా ఉండాల నుకుంటున్నట్టు తెలిపారు.. 36రోజుల్ల సినిమాను పూరినతచేయాలనేది రెండో విషయం అని అన్నారు.. అందరై సెట్స్‌లో ఉండేలా ముందుగా మాట్లాడుకున్నామనితెలిపారు. సాయిరామ్ శంకర్‌తో నాకు మంచి రిలేషన్ ఉందని, ఫిట్నెస్‌ను ఇప్పటికీ అలాగే మెయిన్‌టైన్ చేస్తున్నారని తెలిపారు.. ఈ సినిమాతో ఆయన కమ్ బ్యాక్ అవుతారనే నమ్మకం ఉందన్నారు.

# ప్రిన్స్, నరేష్ అగస్త్య హీరోలుగా 'కలి'

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న తాజా చిత్రం కలి.. ఈచిత్రాన్ని కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ నిర్మిస్తోంది.. శివ శేషు దర్శకత్వం వహిస్తునాననరు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కుతున్నఈసినిమా షూటింగ్ పూర్తిచేసుకుంది.. మహాశివరాత్రి సందర్భంగా స్పెషల్ పోస్టర్‌ను విడుదలచేశారు.. ఈ



పోస్టర్ ఆసక్తికరంగా ఉంది.. పోస్ట్‌ప్రొడక్షన్‌కార్యక్రమాలు జరుపుకుంటోంది... ఈసినిమాను ఏప్రిల్ ద్వితీయార్థంలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. కల్కి పాత్రచుట్టూ అల్లుకున్న ఈ కొత్త కథాంశం సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి అందిస్తుందని టీం పేర్కొంది...

# 'కన్యాకుమారి' నుంచి సాంగ్ రిలీజ్

గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ జంటగా నటిస్తున్న సినిమా కన్యాకుమారి.. ఈచిత్రాన్ని రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై దర్శక, నిర్మాతగా దామోదర రూపొందిస్తున్నారు.. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతోంది. ఈసినిమా అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది. మహా



శివరాత్రి సందర్భంగా కన్యాకుమారి సినిమా నుంచి కత్తిలాంటి పిల్లవే.. అనే లిరికల్ సాంగ్‌ను విడుదలచేశారు.. దామోదర సృజన్ లిరిక్స్ అందించారు.. ధనుంజయ్ ఆలపించారు.. రవి నిడమర్తి బ్యూటిఫుల్‌గా ట్యూన్ చేశారు.. ఈచిత్రం నుంచి ఇప్పటికే హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన వచ్చిదఇ.. ఈ సాంగ్ కూడా ఇన్‌స్టెంట్ హిట్ అయ్యేలా క్యాచీగా ఉంది.. త్వరలోనే ఈచిత్రం రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించనున్నారు.



న్యూ ఫోటో లుక్: అదితి అగర్వాల్

# తెలంగాణ మంత్రి సీతక్కచే 'షరతులు వర్తిస్తాయి' సాంగ్ రిలీజ్

చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి... కుమారస్వామి దర్శకత్వం వహించారు.. ఈచిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల , శ్రీష్‌కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 15న విడుదల కానుంది.. ఈసినిమా నుంచి 'ఆకాశం అందనీ.. ' అనే లిరికల్ సాంగ్‌ను తెలంగాణ మంత్రి సీతక్క విడుదలచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, తరతరాలుగా మహిళ అణచివేతకు గురవుతోందని



తెలిపారు. వారికంటూ ఉన్నప్రత్యేమైన రోజు మహిళా దినోత్సవం అన్నారు. ఈ తరుణంలో ఈచిత్రంలోని పాటను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు.. మనుషుల జీవితాలన్లని కథలు, వెతలు, భావోద్వేగాలన్నీ ఈసినిమాలోఉంటాయన్నారు. హీరో చైతన్య,ఇతర నటీనటులకు, దర్శకుడు కుమారస్వామి,మామిడి హరికృష్ణ లిరిసిస్ట్ చైతన్య పింగలి, అందికి శుభాకాంక్షలు అని అన్నారు. కార్యక్రమంలో మామిడి హరికృష్ణ, దర్శకుడు కుమారస్వామి, హీరో చైతన్యరావు తదితరులు మాట్లాడారు.

# చేతన్ కృష్ణ, హెబ్బాపటేల్ జంటగా 'ధూం..ధాం'

చేతన్‌కృష్ణ, హెబ్బాపటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్నచిత్రం ధూం ,..ధాం... సాయికుమార్ , వెన్నెల కిశోర్, పృధ్వీరాజ్, గోపరాజు రమణ తదితరుల నటిస్తున్నారు. ఈచిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్స్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్‌కుమార్ నిర్మిస్తున్నారు. లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడుసాయి కిశోర్ మచ్చ రూపొందిస్తున్నారు.. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు..



ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉంది.. ఈసినిమా ఈ సమ్మర్‌కు విడుదలకు రెడీ అవుతోంది. తాజాగా ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. పెళ్లి బారాత్‌లో హీరో, హీరోయిన్లు హ్యాపీగా డ్యాన్స్‌చేస్తున్న స్టిల్‌ను విడుదల చేశారు.. కలర్‌ఫుల్‌గా ఉన్న ఈ ఫస్ట్‌లుక్ ప్టోర్ ఆకట్టుకుంటోంది. ఓమంచి లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా

# 'ప్రేమలు'కు తెలుగులోనూ మంచి స్పందన రానుంది: దిల్ రాజు

ఈ ఏడాది ఫిబ్రవరి 9న విడుదలైన మలయాళ చిత్రం ప్రేమలు.. బ్లాక్‌బస్టర్ అందుకుంది.. మంచి కామెడీ, లవ్ అనే అంశాలతో చిత్రం స్టోరీ లైన్, దాన్ని తెరకెక్కించిన విధానాన్ని ప్రేక్షకులు అద్భుతమని మెచ్చుకున్నారు.. ఈచిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు పాన్‌ఇండియా డైరెక్టర్ రాజమౌళి



తనయుడు కార్తికేయ అందించారు. తాజాగా ఈమూవీ తెలుగు వెర్షన్‌కు మంచి స్పందన వస్తోంది. ఈనేపథ్యంలో దిల్‌రాజు మాట్లాడారు.. ఫిబ్రవరి 9న ప్రేమలు విడుదలైన హిట్ అయ్యిందన్నారు. మాలయాళ సినిమా అయినప్పటికీ హైదరాబాద్‌లోనేసినిమా షూటింగ్‌చేశారని తెలిపారు.. మన లొకేషన్స్‌లో చిత్రీకరణ జరిగిందన్నారు. 90శాతం కథ హైదరాబాద్‌లోనే పూర్తయిందని తెలిపారు.. కార్యక్రమంలో ఎస్ఎస్ కార్తికేయ, ఆదిత్య తదితరులు మాట్లాడారు.

# 'గామా' అవార్డుల్లో 'బేబి'కి బెస్ట్ యాక్టర్ అవార్డు అందుకున్న ఆనంద్ దేవరకొండ

దుబాయ్‌లో ఘనంగా జరిగిన గామా అవార్డుల వేడుకలో బెస్ట్ యాన్టర్‌గా ఆనంద్ దేవరకొండ అవార్డును దక్కించుకున్నారు.. బేబి సినిమాలో ఆయన హార్ట్‌టచింగ్ పెర్ఫామెన్స్‌కు ఈ అవార్డు సొంతమైంది.. ఆనంద్‌కు ఇదే తొలి బిగ్ అవార్డు. నటుడిగా ఆనంద్ ప్రతిభకు దక్కబోయే అవార్డుకు ఇదే తొలిమెట్టుగా భావిస్తున్నారు. . దొరసాని సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్ని ఆనంద్ దేవరకొండ తొలి సినిమాతోనే మంచి ప్రయతననం చేశారని మంచి పేరు తెచ్చుకున్నారు. మిడిల్ క్లాస్ మెలోడీస్ పుష్పక విమానం వంటి సినిమాతో కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్‌చేస్తూ తస



కంటూ గుర్తింపు పొందారు.. సినిమా రిజల్ట్‌తో పనిలేకుండా రొటీన్, రెగ్యులర్ ఫార్మాట్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా మూవీస్ చేస్తూ నటుడిగా పేరుసంపాదించుకున్నారు. గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన బేబిమూవీ ఆనంద్ దేవరకొండకు బిగ్ బ్లాక్ బస్టర్ ఇచ్చింది.. ఈసినిమాలో ఆయన భగ్న ప్రేమికుడిగా ఆనంద్ నటన ప్రేక్షకుల మనసులను తాకింది.. గామా అవార్డుల్లో బేబి సినిమాకు బెస్ట్ యాక్టర్ అవార్డు దక్కటం ఆనంద్ పడిన కష్టానికి ఆయన నటన ప్రతిభకు దక్కిన బహుమతిగాపేర్కొంటున్నారు. ఈఅవార్డు ఇచ్చిన స్ఫూర్తితో మరిన్ని సినిమాల్లో నటించబోతున్నారు. ప్రస్తుతం ఆయన గంగం గణేశా, డ్యూయట్ సినిమాలతోపాటు బేబి టీమ్ కాంబినేషన్ మూవీలో నటిస్తున్నారు..

# 'మా అమ్మ ఎప్పటికీ నాతోనే ఉండాలి'

సమాజంపట్ల బాధ్యత, దేశం పట్ల ప్రేమ, మహిళల పట్ల గౌరవం , ఉన్న కథానాయికల జాబితాలో ముందు వరుసలో ఉంటారు హీరో సాయి దుర్గతేజ్,. ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు కూడ నిర్వహించారు.. తన సంపాదనలో కొంత చారిటీకి ఇస్తున్నారు.. ఇపుడు ఆయనకు సరసన కలర్స్ స్వాతి నటించినచిత్రాన్ని దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై కలసి సాయి దుర్గతేజ్ సొంత సస్థ దుర్గ ప్రొడక్షన్స్ సంస్థ ఈ షాట్ ఫీచర్‌ను నిర్మించింది... హర్షిత్‌రెడ్డి , హన్షిత



నిర్మాతలు.. ఈచిత్రం ప్రత్యేక షోను మీడియాకు ప్రదర్శించారు.. ఈసందర్భంగా యూనిట్ మాట్లాడింది. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, గత ఏడాదాఇ ఈసంస్థలోన బలగం చిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు..మళ్లీ సత్య లాంటి మంచి షార్ట్ ఫిల్మ్‌ను నిర్మించామని తెలపారు. ఈ సొసైటీకి తన వంతుగా ఏమైనా చేయాలని నిత్యం తపన పడతాడని అన్నారు.ఈచిత్రం తప్పకుండా ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని తెలిపారు. సాయి దుర్గతేజ్ మాట్లాడుతూ, సినిమా కెరీర్ ప్రారంభించిన్పటి నుంచి నఆకు మా అమ్మపేరు మీద ఓ నిర్మాణ సంస్థను ప్రారంభించాలని ఉండేదన్నారు.. అందుకే అమ్మ పేరు మీద విజయదుర్గ ప్రొడక్షన్స్‌ను ప్రారంభించి, దిల్ రాజు ప్రొడక్షన్‌తో కలిసి ఈసినిమా నిర్మించినట్టు తెలిపారు.. దేశం కోసం, దేశ సరిహద్దుల్లో పాణలకు అర్పిసునతన్నసైనికులకు , వారి వెనుకున్న ఎందలో తల్లులు, భార్యలు, అక్కలకు నివాళి అని అన్నారు.. మంచి కాన్సెప్ట్‌తో షార్ట్ ఫిల్మ్‌ను రూపొందించినట్టు తెలిపారు.

# అరుణాచల్‌కు వస్తే మోడీ గ్యారంటీ ఏమిటో తెలిసేది!

## రాహుల్‌పై ప్రధాని మోడీ పరోక్ష విసుర్లు

**ఇటానగర్, మార్చి 9:** ఎన్డీయేప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని చేయాలంటే కాంగ్రెస్ పార్టీకి 20 ఏళ్లు పట్టేదని ప్రధాని నరేంద్రమోడీ ఎద్దేవాచేసారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో పలు అభివృద్ధిపనులకు ప్రారంభోత్సవాలుచేసిన ప్రధాని అనంతరం రాజధాని ఇటానగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొని ప్రసంగించారు. దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలతో మన వాణిజ్య పర్యాటక తదితర సంబంధాలకు ఈశాన్య భారత దేశం బలిమైన లింకుగా మారబోతున్నదని ప్రధానిచెప్పారు. ఇవాళ అక్కడ 55,600 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగిందన్నారు. ఒకసారి అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటిస్తే ఒకాయనకు మోడీ గ్యారంటీ ఏమిటో స్పష్టంగా అర్థం అవుతుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రధాని వ్యాఖ్యలు చేసారు. మోడీ గ్యారంటీ ఎలా పనిచేస్తోందో యావత్ ఈశాన్య భారత్‌దేశం చూస్తున్నదని ఆయన వ్యాఖ్యానించారు. మేం దేశం అభివృద్ధికోసం పనిచేస్తుంటే ప్రతిపక్ష కూటమి మాపై దాడులుచేస్తోందని ప్రధాని విమర్శించారు. అరుణాచల్ పర్యటనలో భాగంగానే అదిపెద్ద టన్నెల్‌ను ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్లలో చేయలేని పనులను తాను ఐదేళ్లలో చేసి చూపించానన్నారు.



ఎన్నికల్లో విజయం కోసం పనిచేయనని, ప్రజలకోసం మాత్రమే పనిచేస్తానని అన్నారు. యుపిఎ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ఈశాన్యరాష్ట్రాల్లో నేడు అభివృద్ధికోసమే 55వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసామన్నారు. అష్టలక్ష్మీపథకం ద్వారా ఈశాన్య రాష్ట్రాలను అభివృద్ధిచేయడమే నా లక్ష్యమని, పర్యాటకరంగం పరంగా దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలతో ఈశాన్యరాష్ట్రాలకు ఎంతో ధృఢమైన సంబంధాలున్నాయని పర్యాటకరంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 400 స్థానాలు గెలవడం కూడా సాధ్యమేనని మోడీ మరోసారి గుర్తుచేసారు. అంతకు ముందు మోడీ అసోంలోని కజిరంగా నేషనల్ పార్కులో పర్యటించారు. ఏనుగుపై సవారీచేసారు. నేషనల్ పార్కులో తిరుగుతూ కొద్ది సమయం అక్కడే గడిపారు.

# ధరలు పెంచబోమని మోడీ తన మేనిఫెస్టోలో చెపుతారా?

## కేంద్ర మాజీ మంత్రి చిదంబరం సూటిప్రశ్నలు



**చెన్నై,మార్చి 9:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఎల్పీజీ సిలిండర్‌ధరను రూ. 100 తగ్గిస్తూ కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, అయితే తమ పార్టీ అధికారంలోకి వస్తే ధరలు పెంచబోమని ప్రధాని మోడీ హామీ ఇవ్వాలని కాంగ్రెస్‌సీనియర్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి చిదంబరం డిమాండ్ చేసారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీ అధినేత రాహుల్ గాంధీ దేశానికి ఐదు హామీలు ఇచ్చారు. వాటన్నింటినీ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేరుస్తున్నట్లు చెన్నైలో సత్యమూర్తి భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. 30 లక్షల ఉద్యోగాలను భర్తీచేయడం ద్వారా నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికికాంగ్రెస్ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రశ్నాపత్రం లీక్ వంటి చర్యలు అరికట్టేందుకు కూడా కొత్త చట్టాలు చేయనున్నట్లు తెలిపారు. ఇవన్నీ జరగాలంటే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. గ్యాస్‌ధరలను వంద తగ్గించిన బిజెపి ప్రభుత్వం ఇంధన ధరల తగ్గింపు యువతకు రెండుకోట్ల ఉద్యోగాలు, 15 లక్షల రూపాయలు ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని చిదంబరం మండిపడ్డారు. ఫిబ్రవరి 22నుంచి మార్చి ఏడువరకూ తమయిళనాడుకు రూ.17,300 కోట్లతో సహా దేశానికి 5.90 లక్షలకోట్ల ప్రాజెక్టులను ప్రధాని ప్రకటించారు. వీటి ప్రస్తావన నాకు కనిపించలేదని అన్నారు.

# 'న్యాయానికి మొదటి అడుగు' కులగణన

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**పాట్నా, మార్చి 9:** దేశంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే హామీలన్నీ నెరవేరుతాయని రాహుల్‌గాంధీ శనివారం అన్నారు. బీహార్ కుల గణనను దేశానికి 'ఎక్స్ రే'గా అభివర్ణించారు. పేదలు ఎవరని మనం ఎప్పుడైనా ఆలోచించామా? ఎంతమంది పేదలు ఉన్నారు. వారంతా ఏ స్థితిలో ఉన్నారు. వీటన్నింటిని తెలుసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. బీహార్‌లో నిర్వహించిన కుల గణనలో 88శాతం మంది పేదలు (దళిత, గిరి



జన, వెనుకబడిన వర్గాలు) ఉన్నట్లు తెలిసిందని రాహుల్‌గాంధీ వెల్లడించారు. బీహార్ కులగణన నివేదిక కేవలం చిన్న సంగ్రహావలోకనమే అని రాహుల్‌గాంధీ అన్నారు. కాబట్టి 'క్యాస్ట్ కౌంటింగ్, ఎకనామిక్ మ్యాపింగ్' అవసరమని, దీని ఆధారంగా 50 శాతం రిజర్వేషన్ పరిమితిని నిర్మూలిస్తామని ఆయన అన్నారు. దీని ద్వారా రిజర్వేషన్‌లు, హక్కులు వంటి వాటిని ప్రతి ఒక్కరికి కల్పించడానికి వీలుంటుందని అన్నారు. ఈ కులగణన మిమ్మల్లిని కష్టాల చీకట్లోంచి వెలుగువైపు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుందని, ఇది 'న్యాయానికి మొదటి అడుగు' అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. అంతేకాకుండా సాధారణ కుటుంబ నేపథ్యాల నుంచి వచ్చిన యువత కూడా తమ సొంత వ్యాపారాలను ప్రారంభించేందుకు వీలుగా వారిలో వ్యవస్థాపకతను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక కార్పస్‌ను రూపొందిస్తామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు.

## అరుణాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నబామ్ టుకి రాజీనామా



**ఇటానగర్, మార్చి 9:** అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నబామ్ టుకీ రాజీనామా చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి బిజెపిలో చేరడంతో అందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటున్నట్లు నబామ్ టుకీ తెలిపారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను ఎపిసిసి కార్యాలయానికి పంపించారు. బిజెపిలో చేరిన ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీ మారకుండా నిలువరించలేకపోయినందుకు నైతిక బాధ్యత వహిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నబామ్ టుకీ రాజీనామా చేశారని ఆ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గ్యామార్ తానా చెప్పారు. ఈనెల మొదట్లో సీనియర్ ఎమ్మెల్యే, అరుణాచల్ కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత లోంబో తాయెంగ్ బిజెపిలో చేరారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ఈస్ట్ సియాంగ్ జిల్లాలోని మెబో నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతకు ముందు అంటే ఫిబ్రవరిలో నినాంగ్ ఎరింగ్, వాంగ్లిన్ లోవాంగ్‌డాంగ్ కూడా కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరారు.



# గాజాలో మరో విషాదం..ఆహార పార్సిళ్ల పారాచ్యూట్ కూలి పలువురు మృతి

**జెరూసలెం, మార్చి 9:** గాజాలో మరో విషాదం చోటు చేసుకొంది. మానవతా సాయం కోసం క్యూలో ఎదురుచూస్తున్న గాజా వాసులపై విమానాల నుంచి జారవిడిచిన ఆహార ప్యాకెట్ల పారాచ్యూట్ కూలింది. భారీ పార్సిళ్లు పడడంతో ఐదుగురు అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. మీడియా కథనాల ప్రకారం, ఇజ్రాయెల్ దాడులతో గాజా వాసుల పరిస్థితి దయనీయంగా మారింది. ఆకలి బాధను తీర్చేందుకు కొన్ని దేశాలు ముందుకొచ్చి ఎయిర్‌డ్రాప్‌ల ద్వారా ఆహార పొట్లాలను జారవిడుస్తున్నాయి. వీటిలో అమెరికా,జోర్డాన్, బెల్జియం, ఈజిప్ట్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ ఉన్నాయి. ఉత్తర గాజాలోని ఒక శిబిరం వద్ద ఆహారప్యాకెట్ల కోసం ఎదురుచూస్తున్న పౌరులపై పారాచ్యూట్ కూలింది. సమయానికి అది తెరుచుకోకపోవడమే ఈ ప్రమాదానికి కారణం. దీంతో ఐదుగురు మృతి చెందగా, పది మంది గాయపడ్డారు. క్షతగాత్రులను ఆల్-షిఫా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పాలస్తీనా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌డ్రాప్ ఆకటి సమస్యకు పరిష్కారం కాదని, ఇది పనికిరాని చర్య అంటూ మండిపడింది. వాయు మార్గాన చేసే సాయం ప్రజలకు ముప్పు కలిగిస్తుందని హెచ్చరించినట్లు తెలిపింది.

మానవతా సాయం పేరిట ప్రచారం పొందుతున్నాయంటూ ఆరోపించింది. ఎయిర్ డ్రాప్ ప్రమాదానికి దారి తీస్తుందని రఫా సరిహద్దు నుంచి మరిన్ని ఆహార ట్రక్కులను అనుమతించాలని ఇజ్రాయెల్‌ను ఐక్యరాజ్యసమితి కోరిన విషయం విదితమే. కూలిన పారాచ్యూట్ తాము జారవిడిచింది కాదంటూ జోర్డాన్, అమెరికా సైన్యాలు ప్రకటించాయి. బెల్జియం, ఈజిప్ట్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ కలిసి చేపట్టిన సాయంలో ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నాయి. ఇటీవల ఆహారం కోసం ట్రక్కుల వద్ద గుమిగూడిన వారిపై ఐడిఎఫ్ విచక్షణా రహితంగా కాల్పులు జరిపిన సంగతి విదితమే. ఈ ఘటనలో 100మందికిపైగా ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. తాజాగా జరిగిన ప్రమా దంలో ఐదుగురు మరణించడం బాధాకరం.

# కాంగ్రెస్‌కు మరో షాక్.. బిజెపిలో చేరిన కేంద్ర మాజీ మంత్రి

**భోపాల్, మార్చి 9:**కాంగ్రెస్‌కు మరోషాక్ తగిలింది. మధ్యప్రదేశ్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి సురేశ్ పచౌరీ బిజెపిలో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, మాజీ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పాటు ఎంపీ గజేంద్ర సింగ్ రాజ్‌ఖేడి కూడా బిజెపిలో చేరారు. చేరిక అనంతరం సురేశ్ మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'దేశానికి నా వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టా. కుల,వర్గ భేదాలు లేని సమాజాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యం. కానీ గత కొన్నిరోజులుగా కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆమోదయోగ్యంగా లేవు. బాల రాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకను తిరస్కరించడానికి పార్టీ ఉపయోగించిన భాష ఎంతో నిరాశపరిచింది. అసలు కేంద్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని తిరస్కరించాల్సిన అవసరం ఏంటి? కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆందోళన కలిగిస్తున్నాయి' అని విమర్శించారు. గాంధీల కుటుంబానికి సురేశ్ పచౌరీ సన్నిహితుడు. కాంగ్రెస్ హయాంలో ఆయనకేంద్ర రక్షణ శాఖ సహాయమంత్రిగా వ్యవహరించారు. నాలుగుసార్లు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. సురేశ్ పచౌరీ బిజెపిలో చేరడంపై శివరాజ్ సింగ్ చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ నాయకత్వంతో ఆపార్టీ నేతలు విసిగిపోయారు. హస్తంపార్టీ అంతరిచే దశకు చేరుకుంది. దాన్ని పూర్తిగా నాశనం చేసిన తర్వాతే రాహుల్ గాంధీ ఊపిరి పీల్చుకునేలా ఉన్నారు' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ మాజీఎమ్మెల్యేలు సంజయ్‌శుక్లా, విశాల్ పటేల్, అర్జున్ పాలియా, రాష్ట్ర ఎన్‌ఎస్‌యుఐ మాజీ అధ్యక్షుడు అతుల్ శర్మ, భోపాల్ కాంగ్రెస్ శాఖ మాజీ అధ్యక్షుడు కైలాష్ శర్మ మరికొందరు బిజెపిలో చేరనున్నట్లు తెలుస్తోంది.

# రూ.2వేల కోట్ల డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో సినీ నిర్మాత అరెస్టు

**చెన్నై, మార్చి 9:** అంతర్జాతీయ డ్రగ్స్ దంతాలో తమిళనాడుకు చెందిన సినీ నిర్మాత ఏఆర్ జాఫర్ సాదిక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అంతర్జాతీయ డ్రగ్స్ దందాలో తమిళనాడుకు చెందిన సినీ నిర్మాత ఏఆర్ జాఫర్ సాదిక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. రూ.2వేల కోట్ల విలువైన డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో జాఫర్‌ను అరెస్టు చేసినట్లు ఎన్‌సీబీ అధికారులు శనివారం వెల్లడించారు. దేశంలో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టైన విషయం తెలిసిందే. ఢిల్లీ పోలీసులు, ఎన్‌సీబీ అధికారులు గత నెలలో సంయుక్త ఆపరేషన్ చేపట్టి అంతర్జాతీయ డ్రగ్స్ నెట్‌వర్క్‌ను ఛేధించారు. ఈ కేసులో ఇప్పటికే అధికారులు కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 50కిలోల సూడో ఎఫెడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దందాలో జాఫర్ సాదిక్ కీలకసూత్రధారిగా



గుర్తించిన పోలీసులు అతడికోసం గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు అతడిని అదుపులో తీసుకున్నట్లు ఎన్‌సీబీ అధికారులు ఇవాళ వెల్లడించారు.కాగా, ఈ డ్రగ్ నెట్‌వర్క్ భారతదేశం, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, మలేషియాలకు విస్తరించినట్లు పోలీసులు తెలిపారు. హెల్త్ మిక్స్ పౌడర్, ఎండు కొబ్బరి వంటి ఆహార పదార్థాల ముసుగులో కొన్ని సరకుల ద్వారా దీనిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. గత ఏళ్లలో మొత్తం 45 సరకులు పంపారని, అందులో సుమారు 3,500కిలోల సూడో ఎఫెడ్రిన్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.దాని విలువ అంతర్జాతయా మార్కెట్‌లో రూ.2000 కోట్లకు పైగా ఉంటుందని చెప్పారు.

## కమల్‌హసన్ పార్టీ డీఎంకే కూటమిలో చేరిక

**చెన్నై, మార్చి 9:** లోక్‌సభ ఎన్నికల వేళ ప్రముఖ నటుడు,రాజకీయ నాయకుడు కమల్ హసన్ నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడులోని అధికార డీఎంకే సారథ్యంలోని కూటమి కమల్ పార్టీ 'మక్కల్ నీధి మయ్యం' శనివారం నాడు చేరింది. పొత్తులో భాగంగా 2025 రాజ్యసభ ఎన్నికల్లో ఎంఎన్‌ఎంకు ఒక సీటు కేటాయించనున్నారు. డీఎంకేతో సమావేశానంతరం కమల్‌హసన్ మాట్లాడుతూ, తమ పార్టీ కానీ, తాను కానీ ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అయితే కూటమి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. డీఎంకే కూటమితో చేరడం పదవుల కోసం కాదని, దేశం కోసమని చెప్పారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణాచలం మాట్లాడుతూ, ఎంఎన్ఎం పార్టీ ఈ ఎన్నికల్లో పోటీచేయడం లేదన్నారు. ప్రచారంలో పాల్గొంటామని చెప్పారు. కూటమిలో భాగంగా 2025లో రాజ్యసభలో ఎంఎన్‌ఎస్‌కు ఒక సీటు కేటాయింపు ఉంటుందని చెప్పారు.

# హిమాచల్‌లో కూలనున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## రిసార్ట్‌లకు చేరిన 11 మంది ఎమ్మెల్యేలు

**సిమ్లా, మార్చి 9:** ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల సందర్భంగా తలెత్తిన రాజకీయ సంక్షోభం హిమాచల్ ప్రదేశ్‌లో మరింత ముదురుతోంది. కాంగ్రెస్ హై కమాండ్ రంగంలోకి దిగి రంగంలోకి దిగి పరిస్థితిని చక్కబెట్టే ప్రయత్నాలు చేసినా అవి ఆగడం లేదు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఉన్న ఒకే ఒక్క రాజ్యసభ స్థానాన్ని దక్కించుకోలేక బిజెపికి అప్పగించేసిన తరుణంలో త్వరలోనే ఆ రాష్ట్రంలో అధికారం కూడా బిజెపి వశం కానుందనే ఊహాగానాలు నెలకొన్నాయి. ఇప్పటికే రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి మద్దతుగా క్రాస్ ఓటింగ్ చేసిన ఆరుగురు ఎమ్మెల్యేలతో పాటు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు సహా మొత్తం 11 మంది ప్రస్తుతం బిజెపి పాలిత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లోని రిసార్టులకు వెళ్లడం పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో హిమాచల్ హిమాచల్‌ప్రదేశ్ నుంచి కాంగ్రెస్ పార్టీ బరిలో ఉంచిన అభిషేక్ మను సింఘ్వి కాకుండా బిజెపి నిలిపిన హర్ష్ మహాజన్ విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు




ఎమ్మెల్యేలు, బిజెపి అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు ఓటు వేశారు. అయితే ఇప్పుడు ఆ ఆరుగురు ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. దీంతో హిమాచల్‌ప్రదేశ్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తింది. ఆ ఆరుగురు ఎమ్మెల్యేలు బిజెపికి మద్దతుగా ఉన్నట్లు వార్తలు రావడం పెను దుమారానికి కారణం అయింది. తాజాగా ఆ ఆరుగురు శాసనసభ సభ్యులతోపాటుమరో ఐదుగురు ఎమ్మెల్యేలు శనివారం ఉత్తరాఖం డ్‌లోని రిషికేష్ సమీపంలో ఉన్న ఓ రిసార్టుకు వెళ్లడంతో హిమాచల్ ప్రదేశ్‌లోని సుఖ్వీం దర్‌సింగ్ సుఖు ప్రభుత్వం కూలిపోనుందని వార్తలు గుప్పుమంటున్నాయి. వీరికి మరికొంత మంది ఎమ్మెల్యేలు కూడా కలిసి వారంతా బిజెపిలో చేరే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. దీంతో త్వరలోనే హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయి ఆ స్థానంలో బిజెపి సర్కార్ కొలువుదీరే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక హిమాచల్ ప్రదేశ్ బడ్జెట్‌పై ఓటింగ్‌కు దూరంగా ఉన్న ఆ ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజిందర్ రాణా, సుధీర్ శర్మ, దేవీందర్ కుమార్ భుత్తు, ఇందర్ దత్ లఖన్‌పాల్, రవి ఠాకూర్, చైతన్యశర్మలను ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్‌సింగ్ పఠానియా సస్పెండ్ చేశారు. వీరితోపాటు మరో ముగ్గురు స్వతంత్ర్య ఎమ్మెల్యేలు హోషియార్ సింగ్, కెఎల్‌ఠాకూర్, ఆశిష్‌శర్మ ఫిబ్రవరి 27వ తేదీన జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు మద్దతుగా ఓటు వేశారు. బిజెపి హైకమాండ్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ ఆరోపించారు. ఆరుగురు ఎమ్మెల్యేలు సొంత రాష్ట్రానికి తిరిగి రావాలని వారి కుటుంబ సభ్యులు కోరు కుంటున్నారని సుఖ్వీందర్ తెలిపారు. హిమా చల్‌ప్రదేశ్ అసెంబ్లీలో మొత్తం 68 స్థానాలు ఉండగా కాంగ్రెస్ పార్టీకి 40 మంది ఎమ్మెల్యేలు ఉండగా బిజెపికి 25 మంది ఎమ్మె ల్యేలు, ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు ముగ్గురు ఉన్నారు. మ్యాజిక్ ఫిగర్ 35 కాగా రాజ్యసభ ఎంపి అభ్యర్థి ఓడిపోవడంతో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో బలంలేదని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం

## బిఎస్పీ అధినేత్రి మాయావతి

**ఉత్తరప్రదేశ్,మార్చి9:** రానున్న లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ప్రకటించింది.ఈ మేరకు ఆ పార్టీ అధినేత్రి మాయావతి తేల్చిచెప్పేశారు. తమ పార్టీ పొత్తుతో వెళ్తుందని వస్తున్న వదంతులన్నీ అబద్ధమని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ఎ ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఈ మేరకు మాయావతి పోస్ట్ చేశారు. రానున్న లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలలో బీఎస్పీ తన సొంత బలంతో పోటీచేస్తుంది. ఇందుకోసం పార్టీ పూర్తి సన్నద్ధత, బలంతో ఉంది. ఇటువంటి పరిస్థితిలో పొత్తులు, మూడవ ఫ్రంట్ ఏర్పాటు గురించి వస్తున్నవి తప్పుడు వార్తలు. ఇలాంటి వార్తలతో మీడియా తన విశ్వసనీయత కోల్పోకూడదు. ప్రజలు కూడా జాగ్రత్తగా గమనించాలి' అని తన రాసుకొచ్చాడు.ఉత్తరప్రదేశ్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రణాళికల గురించి మాయావతి పేర్కొంటూ 'ముఖ్యంగా యూపీ బీఎస్పీ ఒంటరిగా ఎన్నికల లో పోటీ చేస్తుండటంతో ఇతర పక్షాలు అసహనానికి గురవుతున్నాయి. అందుకే రోజూ రకరకాల పుకార్లు పుట్టిస్తూ ప్రజలను తప్పుతోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే బహుజనవర్గాలు ప్రయోజాల దృష్ట్యా ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేయాలని నిశ్చయమైంది అన్నారు.



# రామేశ్వరం కేఫ్ కేసులో అనుమానితుడి కొత్త ఫొటోలు

## దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్ఐఎ





**న్యూఢిల్లీ:** బెంగళూరు రామేశ్వరం కేఫ్ పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ శనివారం కీలక ప్రకటన చేసింది. అనుమానితుడి కొత్త ఫొటోను విడుదల చేసి.. ఆచూకి తెలిస్తే తమకు సమాచారం అందజేయాలని ప్రజలను కోరింది. ఇందుకు గానూ రూ.10 లక్షల రివార్డు కూడా ఉంటుందని ఫోన్ నెంబర్లు, మెయిల్ అడ్రస్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. మార్చ్ 1వ తేదీ మధ్యాహ్నం రామేశ్వరం కేఫ్‌లో పేలుడు జరిగింది. బస్సులో వచ్చిన ఓ వ్యక్తి తన బ్యాగ్‌ను కేఫ్‌లో వదిలివెళ్లడం.. కాసేపటికే అది పేలడం సీసీటీవీల్లో రికార్డు అయ్యింది. ఈ పేలుడు ఘటనలో 10మందికి గాయాలయ్యాయి. అయితే పుటేజీల ఆధారంగా అనుమానితు సంచరించినట్లు పేర్కొంటూ ఓ పుటేజీని నిన్న జాతీయ దర్యాప్తు సంస్థ విడుదల చేసింది. ఈ ఘటన తర్వాత తుమకూరు, బళ్లారి, బీదర్, భట్కాల్, ఇలా బస్సులు ప్రాంతాలు మారుతూ మధ్యలో దుస్తులు మార్చుకుంటూ పోలీసులు దొరక్కుండా తప్పించుకు తిరగాడని దర్యాప్తు అధికారులు చెబుతున్నారు. చివరకు అతను పుణే వెళ్లి ఉండొచ్చని భావిస్తున్నారు. వీలైనంత త్వరలో అతన్ని పట్టుకుని తీరతామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అనుమానితుడికి సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా సరే తమకు తెలియజేయాలని ఎన్ఐఎ ప్రజల్ని కోరుతుంది. పేలుడు జరిగిన రెండ్రోజులకు .. అంటే మార్చి 3వ తేదీన రామేశ్వరం బాస్ట్ కేసులోకి యాంటీ టెర్రర్ ఏజెన్సీ దిగింది.ఈ కేసును బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్‌తో కలిసి సంయుక్తంగా దర్యాప్తు చేస్తోంది. ఎన్ఐఎ. రెండేళ్ల కిందటి బళ్లారి బాంబు పేలుడుతో పోలిక ఉండేసరికి.. ఆ పేలుడికి కారణమైన నిందితుడ్ని జైల్లోనే అదుపులోకి తీసుకుని ఎన్ఐఎ ప్రశ్నిస్తోంది. ఇక మరోవైపు బెంగళూరులో స్కూళ్లకు బాంబు బెదిరింపు సంబంధించిన కేసుల్ని సైతం పరిశీలిస్తోంది. అంతేకాదు నిషేధిత పాపుల్ ఫ్రంట్ ఆప్ ఇండయాతో సంబంధాలున్న ఓ గ్రూప్‌ను సైతం ఎన్ఐఎ అరెస్టు చేసింది. ఇక ఇప్పుడు రామేశ్వరం కేఫ్‌లో అనుమానితుడి చిత్రాలు విడుదల చేసి ఆచూకీ తెలిపిన వారి వివారాల్ని గోప్యంగా ఉంచడంతోపాటు పదిలక్షల రివార్డు ప్రకటించింది ఎన్ఐఎ.

# కుటుంబ శ్రేయస్సుకోసమే పనిచేసిన కాంగ్రెస్, ఆర్జేడీలు

## సోనియా గాంధీ, లాలూ లక్ష్యాలివే: పాట్నాలో అమిత్‌షా



**పాట్నా,మార్చి 9:** కేంద్ర మంత్రి అమిత్ షా నేడు బీహార్‌లో పర్యటించారు. తమ బీజేపీ ప్రభుత్వమే ప్రజలకు మేలు చేస్తుందని వెల్లడించారు.కాంగ్రెస్, ఆర్జేడీ అగ్రనాయకులు తమ కుటుంబాల ఎదుగుదల కోసమే పాటుపడ్డారని, పేదలకోసం ఏమీ చేయలేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దుయ్యబట్టారు. ప్రధాని మోడీ బీజేపీ మాత్రమే పేదలకు మంచి చేయగలవన్నారు. శనివారం బీహార్‌లో పర్యటించిన ఆయన బీజేపీ ఓబీసీ మోర్చా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్‌లోని అగ్రనాయకులు ఎప్పుడూ వారి కుటుంబం కోసమే పని చేశారు. వెనబడిన వర్గాల పేరు చెప్పి.. లాలూతన జీవితమంతా కుటుంబం కోసమే పాటుపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధానిని చేయడం సోనియాగాంధీ ఏకైక లక్ష్యం. మరోవైపు లాలూజీ లక్ష్యం తన కుమారుడి తేజస్వీయాదవ్‌ను సీఎం చేయడం. పేదలకు మంచి చేయగలిగేది కేవలం మోడీ, బీజేపీ మాత్రమే. పేదల నుంచి భూమిని లాగేసుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయి. ఆ దిశగా ప్రభుత్వం ఒక మకిటీని ఏర్పాటు చేస్తుంది. లాలూ యాదవ్‌ను హెచ్చరించేందుకు ఇక్కడికి వచ్చాను.

మరోసారి ఇక్కడ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతుంది. ల్యాండ్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటుంది. అని అమిత్‌షా అన్నారు. అలాగే సుదీర్ఘకాలం కాంగ్రెస్-ఆర్జేడీ రాష్ట్రంలో అధికారం ఉన్నప్పటికీ బీహార్ మాజీ సీఎం,దివంగత నేత కర్పూరీ ఠాకూర్‌ను గౌరవించలేదని విమర్శించారు. మోడీ ఆయనకు భారత రత్న పురస్కారం ప్రకటించారు.

# నాడు టివి యాంకర్..నేడు అసెంబ్లీ స్పీకర్!

**ఐజ్వాల్, మార్చి 9:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ఈశాన్య రాష్ట్రం మిజోరాం రాజకీయాల్లో చరిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుంది. 40మంది సభ్యులున్న మిజోరాం రాష్ట్ర అసెంబ్లీకి మొట్టమొదటిసారిగా, ఎమ్మెల్యే బారిని వన్నెహసాంగి మార్చి 7న జిరిగిన అసెంబ్లీ సేషన్‌లో స్పీకర్ స్థానాన్ని అధిష్టించారు. మిజోరాం మహిళా అసెంబ్లీ స్పీకర్‌గా నియమితులయ్యారు.రాష్ట్రంలో మరింత మంది మహిళలు రాజకీయాల్లోకి వచ్చేందుకు మార్గం చూపారు. గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు మహిళలు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. వీరిలో జోరెమ్ పీపుల్స్ మూవ్‌మెంట్‌కి చెందిన వన్నెహసంగి ఒకరు. మిజో నేషనల్ ఫ్రంట్ అభ్యర్థి ఎఫ్ లాల్నున్మావియాపై ఆమె9,370 ఓట్లతో తేడాతో గెలుపొందారు. రాష్ట్రంలో అత్యంత పిన్నవయస్కురాలైన ఎమ్మెల్యేగా కూడా 32 ఏళ్ల బారిల్ వన్నెహసాంగి చరిత్ర సృష్టించారు. రాజకీయ రంగంలోకి అడుగు పెట్టక ముందు వన్నెహసాంగి ఐజ్వాల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్పొరేటర్‌గా పని చేశారు. మేఘలయలోని షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్టర్న్ హిల్ యూనివర్సిటీ నుండి ఆర్ట్స్‌లో మాస్టర్స్ డిగ్రీచేసిన ఆమె టెలివిజన్ యాంకర్‌గా పనిచేశారు. వన్నెహసాంగికి ఆకట్టుకునే సోషల్ మీడియా ఫాలోయింగ్ ఉంది.

# బజ్‌బాల్ టీమ్‌ను చిత్తుగా ఓడించిన భారత్

## 4-1 తేడాతో ఐదుటెస్టుల సిరీస్ టీమిండియా కైవసం




**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తోజరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్ ఇంగ్లీషు జట్టును చిత్తుగా ఓడించింది. ఐదో టెస్టులో బజ్‌బాల్‌టీమ్‌ను ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఓడించింది. రెండున్నరరోజుల్లోనే మ్యాచ్‌ను ముగించింది. ఐదు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌ను ఆతిథ్య టీమిండియా 4-1తో సొంతంచేసుకుంది. ధర్మశాల వేదికగా జరిగిన రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 195 పరుగులకే కుప్పకూలింది. దీనితోభారత్ ఇన్నింగ్స్ 64 పరుగులతేడాతో గెలిచింది. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలవగా యువ బ్యాటర్ యశస్విజైస్వాల్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా నిలిచాడు. ఈసిరీస్‌లో హైదరాబాద్ వేదికగాజరిగిన తొలిటెస్టులో ఓడి సిరీస్‌ను 0-1తో ప్రారంభించింది. అయితే కోహ్లీ, మహ్మద్‌షమీ, కెఎల్‌రాహుల్ వంటి స్టార్ ప్లేయర్లు లేకున్నా వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో జయకేతనం ఎగురవేసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ 2018 పరుగులకు ఆలౌట్ అయింది.

ఆ తర్వాత బ్యాటింగ్‌ప్రారంభించిన భారత్ భారీ స్కోరుచేసింది. రోహిత్‌శర్మ శుభ్‌మన్‌గిల్‌లు సెంచరీలు యశస్విజైస్వాల్, సర్ఫరాజ్‌ఖాన్, దేవ్‌దత్‌పడిక్కల్‌లు అర్ధసెంచరీలతో రాణించడంతో 477 పరుగులుచేసింది. అనంతరం 259 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ఏదశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకట్టారు. బజ్‌బాల్ ఆటతో రెండేళ్లుగాప్రపంచ టెస్టుక్రికెట్‌లో అద్భుత ఫలితాలు సాధించిన ఇంగ్లీష్ టీమ్ ఈ సిరీస్‌లో మాత్రం తేలిపోయింది. ఐదో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే కొనసాగింది..

సీనియర్ బ్యాటర్ జోరూట్ 84 పరుగులచేసాడు. మరే ఇతర బ్యాటర్ కనీసం అర్ధశతకం నమోదుచేయలేదు. దీనితో ఇంగ్లండ్ జట్టు 195 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. భారత బౌలర్లలో వందో టెస్టు ఆడుతున్న రవిచంద్రన్ అశ్విన్ ఐదు వికెట్లు తీస్తే కుల్దీప్‌యాదవ్ రెండు, బుమ్రా రెండు, సిరాజ్ ఒక వికెట్ తీసాడు. 4-1 తేడాతో సిరీస్ గెలుపొందిప్రపంచటెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలోభారత్ 68.5 పాయింట్లతో అగ్రస్థానానికి చేరింది.



## కుర్రాళ్లే కదా అన్నారు.. చెలరేగి గెలిపించారు!

### సిరీస్ గెలిచిన తర్వాత కెప్టెన్ రోహిత్‌శర్మ

**ధర్మశాల:** ఐదు టెస్టుల సిరీస్‌ను యువభారత్ సాధించిందని, 112 ఏళ్ల తర్వాత ఐదు టెస్టుల సిరీస్‌లో 0-1 వెనుకబడి, 4-1తో సిరీస్‌ను గెలిచిన జట్టుగా భారత్ నిలిచింది. ఎక్కువగా కుర్రాళ్లే ఉన్న ఈజట్టు బలమైనపర్యాటక టీమ్‌పై పట్టుసాధించింది బ్యాటింగ్‌లో యశస్విజైస్వాల్, సర్ఫరాజ్, ధ్రువ్, గిల్‌లు అదరగొట్టారు. ధర్మశాల మ్యాచ్‌లో కూడా ఇంగ్లండ్ బ్యాటర్లు తడబడినవేళ టీమిండియా ఆటగాళ్లు మాత్రం భారీగాపరుగులు రాబట్టారు. సిరీస్‌ను ఇంతటిస్థాయిలో సాధించడం సాధారణం కాదని, కొంతమంది జట్టుపై చేసిన వ్యాఖ్యలుమాలో పట్టుదల పెంచాయన్నాడు. అనుభవం పెద్దగాలేని కుర్రాళ్లతో బరిలోకి దిగామని వారు చూపించిన తెగువ అద్భుతమని ఒత్తిడిలోనూ కీలక ఇన్నింగ్స్ ఆడారన్నాడు. జట్టుమొత్తం కలిసికట్టుగా ఇంగ్లండ్‌ను ఓడించిందని, అందరూ సెంచరీలపై మాట్లాడతారని, కానీ ప్రత్యర్థికి చెందిన 20 వికెట్లు తీయడం కూడా కీలకమేనన్నాడు. మా బౌలర్లు తమ బాధ్యతలు చక్కగా నిర్వర్తించారని అన్నాడు. యువ బ్యాటర్ జైస్వాల్ సత్తా అందరికీ తెలిసిందన్నాడు. ప్రత్యర్థి బౌలర్లను ఒత్తిడికి గురిచేసే ట్యాలెంట్ ఆతడి సొంతం అని సవాళ్లు ఎదుర్కొంటాడని అన్నాడు. తప్పకుండా ఈ టెస్టు సిరీస్ జీవితంలో చిరస్మరణీయంగా నిలిచిపోయే సిరీస్ అవుతుందన్నాడు.



## 700 వికెట్ల క్లబ్‌లో చేరిన జేమ్స్ ఆండర్సన్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వెటరన్ జేమ్స్ ఆండర్సన్ 700 క్లబ్‌లో చేరాడు. ధర్మశాల టెస్టులో కుల్దీప్‌యాదవ్‌ను 30 పరుగులవద్ద ఔట్‌చేసిన జిమ్మీ ఈ మైలురాయికి చేరుకున్నాడు. తద్వారా 147 ఏళ్ల టెస్టుక్రికెట్ చరిత్రలో 700 వికెట్లు తీసిన తొలిపేసర్‌గా అరుదైన రికార్డు సొంతంచేసుకున్నాడు. అంతేకాకుండా ఈఫార్మాట్‌మొత్తంలో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా కూడా రికార్డుసాధించాడు. టెస్టుల్లో ఎక్కువ వికెట్ల వీరుల జాబితాలోముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లతో టాప్‌లో ఉండగా ఆస్ట్రేలియా దివంగత స్పిన్నర్ షేన్‌వార్న్ 708 వికెట్లతో రెండోస్థానంలో నిలిచాడు. భారత పర్యటనకు ఎంపికయిన అండర్సన్ వైజాగ్ టెస్టులో బరిలోకి దిగాడు. ఈ లెజెండరీ పేసర్ భారత గడ్డపై అరుదైన ఫీట్‌ను సాధించాడు. ఇండియాలో టెస్టు మ్యాచ్ ఆడిన అతిపెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. టీమిండియా క్రికెటర్ లాల్ అమర్‌నాథ్‌పేరిట ఉన్న 72 ఏళ్ల రికార్డునుబ్రేక్‌చేసాడు. ఆండర్సన్ టెస్టుకెరీర్ 2003లోప్రారంభం అయింది. అప్పటినుంచి ఆతడు ప్రతి ఏడాది వికెట్లు తీస్తూనే ఉన్నాడు. ప్రధాన బౌలర్‌గా ఎదిగిన ఆండర్సన్ యాషెస్ సిరీస్‌లో చెలరేగి రాణించాడు. ఐదు దశాబ్దాలకుపైగా ఇంగ్లండ్ పేస్‌దళానికి నాయకత్వం వహిస్తున్నాడు. 32 సార్లు ఐదు వికెట్లు తీసిన రికార్డు ఉంది. ఆతనిఖాతాలో 682 టెస్టు వికెట్లు ఉన్నాయి. శ్రీలంక మాజీ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లు, ఆస్ట్రేలియా దివంగత లెగ్‌స్పిన్నర్ షేన్‌వార్న్ 708 వికెట్లతో వరుసగా ఒకటి రెండుస్థానాల్లో ఉన్నారు. ఈ లెజెండరీ బౌలర్ టెస్టుల్లో ఒకేసారి ఐదేసి వికెట్లు తీసిన రికార్డు ఉంది.

## బలమైన ప్రత్యర్థితోనే పోటీపడ్డాం: బెన్‌స్టోక్స్



**ధర్మశాల:** నాణ్యమైన ప్రత్యర్థితోనే మేం పోటీపడ్డామని, ఇంకా ఆడాల్సిన క్రికెట్ ఎంతో ఉందని ఈ సిరీస్ ఓటమిని వదిలిపెట్టిముందుకు సాగాల్సిన అవసరం ఎంతో ఉందని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ అన్నాడు. ఇంతపెద్ద సిరీస్‌లో కొన్ని సంఘటనలు జరుగుతుంటాయని, వ్యక్తిగతంగా మా ఆటతీరు ఎలా ఉంటుందో తెలుసునని, అయితే తప్పు ఎక్కడ జరిగిందనేదానిపై విశ్లేషించుకుంటామని, బౌలింగ్‌పరంగా భారత్ ఆధిపత్యం ప్రదర్శించిందని, బ్యాటింగ్‌లోనూ కొత్తకుర్రాళ్లు చాలా బాగా ఆడారన్నాడు. రిస్క్ తీసుకున్నపుడు కొన్నిసార్లు వెనకడుగు వేయాల్సి ఉంటుందని, జాక్‌క్రాలే, బెన్‌డకెట్ మంచి భాగస్వామ్యాలను నిర్మించారని, యువ బౌలర్లు బషీర్, హార్ట్‌లీ ఉత్తమప్రదర్శనచేసారన్నాడు. మా స్టార్‌పేసర్ జేమ్స్ ఆండర్సన్ 700 వికెట్ల క్లబ్‌లోకి చేరాడన్నాడు. రూట్‌మళ్లీ ఫామ్‌లోకి రావడం ఆనందంగా ఉందని ఇంగ్లండ్ కెప్టెన్ స్టోక్స్ వ్యాఖ్యానించాడు.

## సింగిల్స్ క్వార్టర్స్‌లో సింధు ఓటమి!



**పారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ పీవీసింధు కథ ముగిసింది. మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో చైనాకు చెందిన చెన్‌యుఫీ చేతిలో ఓటమి చవిచూసింది. క్వార్టర్స్‌లో చెలరేగి ప్రతిభచూపించిన సింధు చివరకు 24-22, 17-21, 18-21 తేడాతో వెనుదిరగాల్సి వచ్చింది. హోరాహోరీగా సాగిన తొలిసెట్‌లో 24-22 తేడాతో చెన్‌యుఫీని ఓడించిన సింధూ రెండుమూడు సెట్లు మాత్రం ప్రత్యర్థికి కోల్పోయింది. రెండు,మూడు సెట్లలోప్రత్యర్థి చెన్‌యుఫీ అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇచ్చింది. ఎలాంటి తప్పిదాలు చేయకుండా సెమీస్ బెర్త్ ఖరారుచేసుకుంది. మరోవైపు పురుషుల డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్‌చిరాగ్‌శెట్టిజోడీ 21-19,21-13తో థాయ్‌లాండ్‌కు చెందిన సుపక్ జోకో,కెద్రెన్‌లను ఓడించి సెమీస్‌కు చేరింది. తొలిగేమ్ కష్టంగా గెలిచిన సాత్విక్‌జంట రెండోగేమ్ సులువుగా సాధించారు. సెమీస్‌లో కొరియాకు చెందినమిన్ హ్యుక్‌కాంగ్, సెయింగ్ జెయే జోడీతో తలపడతారు.

## టెస్టుమ్యాచ్‌లు ఎక్కువ ఆడితే రూ.45 లక్షలు

### బిసిసిఐ కొత్తస్కీంనుప్రకటించిన కార్యదర్శి జైషా



**న్యూఢిల్లీ:** టెస్టుక్రికెట్‌ను మరింత ప్రోత్సహించేందుకు గాను భారత క్రికెట్ నియంత్రణ మండలి బిసిసిఐ కొత్తపథకంప్రవేశపెట్టింది. ఈమేరకు భారత టెస్టు క్రికెటర్లకు ఆర్థికప్రోత్సాహకాలను అందించేందుకు టెస్టుక్రికెట్‌ప్రోత్సాహక పథకం తెచ్చింది. పురుషుల సీనియర్‌జట్టులోని ఆటగాళ్లకు ఈపథకం వర్తిస్తుంది. భారత్‌ఇ ంగ్లండ్ జట్లమధ్య ఐదో టెస్టుముగిసిన తర్వాత ఈపథకానికి సంబంధించిన వివరాలు బిసిసిఐ కార్యదర్శి జైషా వివరించారు. 2022-23నుంచి అమలులోకి వస్తుందని జైషా వివరించారు. టెస్ట్‌మ్యాచ్‌లకోసం ప్రస్తుతం ఉన్న మ్యాచ్‌ఫీజుపై రూ.15 లక్షలకుమించి అదనపు రివార్డులను అర్హులైన ఆటగాళ్లు అందుకుంటారు. మొత్తంగా ఒక సీజన్‌లో కనీసం తొమ్మిది టెస్టు మ్యాచ్‌లు ఉంటాయనే అంచనాతో ఈ స్కీంను రూపొందించారు. ఒక ప్లేయర్ కనీసం నాలుగు లేదా అంతకంటే తక్కువ మ్యాచ్‌లు ఆడితే ఆతడికిప్రోత్సాహక పథకం వర్తించదు. 50శాతం కంటే తక్కువ ఆడిన క్రికెటర్‌కు ఈ స్కీంను అమలుచేయరు. ఐదారు టెస్టు మ్యాచ్‌లు ఆడే ప్లేయర్ ఈపథకానికి అర్హుడవుతాడు. ఆతడు ప్లేయింగ్ ఎలవెన్‌లో ఉన్నట్లయితే ఒక మ్యాచ్‌కు రూ.30 లక్షలచొప్పున ప్రోతానసహకం అందుకుంటాడు. అదే తుదిజట్టులో లేకపోతే మాత్రం ఒక్కోమ్యాచ్‌కు రూ.15 లక్షలుచొప్పున తీసుకుంటాడు. అంతేకాకుండా ఏడు లేదా అంతకంటే ఎక్కువ టెస్టుమ్యాచ్‌లు ఆడే ఆటగాడికి ఈపథకంలో గరిష్టమొత్తం అందుకుంటాడు. తుదిజట్టులో ఉండే ఆటగాడు ఒక్కో మ్యాచ్‌కు రూ.45 లక్షలు తీసుకుంటాడు. అదే ప్లేయింగ్ ఎలెవెన్‌కు ఎంపికకాని ఆటగాడు 22.5 లక్షలు తీసుకుంటాడని బిసిసిఐ కార్యదర్శి జైషా వివరించారు.

## సెమీకండక్టర్ నిపుణులకు పెరుగుతున్న డిమాండ్

**న్యూఢిల్లీ, మార్చి 9:** భారత్‌లో సెమీకండక్టర్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో చిప్‌ల తయారీకి అవసరమైన నిపుణులకు భారీ డిమాండ్ నెలకొంది. 2024లో మొత్తం ఉద్యోగాల్లో 40వేల నుంచి 50వేల మంది నిపుణులు ఈ రంగానికి కావాలని, ఇది గత యేడాదితో పోలిస్తే 25-30శాతం పెరుగుదల అని స్టాఫింగ్ కంపెనీ రాండ్‌స్టాండ్ తెలిపింది. అలాగే ఈ రంగం రాబోయే ఐదేళ్లలో 8లక్షల నుంచి 10 లక్షల ఉద్యోగ అవకాశాలను అందిస్తుందని పేర్కొంది. టాటా గ్రూపుతో సహా ఈ రంగంలోకి 15 బిలియన్ల విలువైన పెట్టుబడులను ప్రభుత్వం ఇటీవల ఆమోదించింది. అంతే కాకుండా ప్రపంచవ్యాప్తంగా వివిధ కంపెనీలు దేశంలోని పలు ప్రాంతాల్లో కొత్తగా చిప్‌ల తయారీ ప్లాంట్‌లను ఏర్పాటుచేయడానికి ముందుకు వస్తున్నాయి. దీంతో ఫీల్డ్ అప్లికేషన్ ఇంజినీర్, ఎక్విప్‌మెంట్ సర్వీస్ ఇంజినీర్, పర్చేజ్ మేనేజర్లు, సెమీకండక్టర్ చిప్ డిజైన్, సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్, అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ వంటి విభాగాల్లో నియామకాలు ఊపందుకుంటున్నాయి. ఎంట్రీ, మిడిల్-లెవల్ ఉద్యోగుల నియామకం పెరిగింది. సెమీకండక్టర్ తయారీ రంగంలో ఎంట్రీ లెవల్ డిజైన్ ఇంజినీర్‌లకు రూ.15-20 లక్షల వరకు, సీనియర్లకు రూ.2.5కోట్ల వరకు వార్షిక జీతాలు లభిస్తాయని టాలెంట్ అడ్వైజరీ సంస్థ ఎబిసి మురళీమోహన్ అన్నారు. గుజరాత్, బెంగళూరు, తెలంగాణ, తమిళనాడు, అస్సాంలలో ఇప్పటికే పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయి. చిప్ డిజైన్‌లో నిపుణుల కోసం కంపెనీలు కొత్తగా నియామకాలను చేపడుతున్నాయి. రానున్న రోజుల్లో నిపుణుల అవసరం మరింత పెరుగుతుందని రాండ్‌స్టాడ్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ యెషాబ్ గిరి అన్నారు. ఇండియా సెమీ కండక్టర్ మిషన్‌లోకి ఆలస్యంగా ప్రవేశించినప్పటికీ, గ్లోబల్‌గా ఇతర దేశాలతో పోలిస్తే వేగంగా ఈ రంగంలో ప్రధాన సెమీ కండక్టర్ ఉత్పత్తిదారుగా ఉండడానికి తీవ్రంగా కృషి చేస్తుంది.




## 30 బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్

**ముంబై, మార్చి 9:** బ్యాంకులో పడి ఉన్న 'క్లెయిమ్ చేయని మొత్తాన్ని' వాపసు చేసేందుకు ఆర్‌బిఐ 'ఉద్గం పోర్టల్'ను ప్రారంభించింది. దీనికి 'అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ గేట్‌వే టు యాక్సెస్ ఇన్ఫర్మేషన్' అని పేరు పెట్టారు. ఈ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా పాత డబ్బును తిరిగి పొందవచ్చు. ఈ పోర్టల్‌తో ఇప్పటి వరకు 30 బ్యాంకులను అనుసంధానం చేసినట్లు ఆర్‌బిఐ తెలిపింది. వీటిలో ఎస్‌బిఐ, బ్యాంకు ఆఫ్ బరోడా, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు వంటి ప్రభుత్వ బ్యాంకులు మాత్రమే కాకుండా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌ఎస్‌బిసి బ్యాంకు, స్టాండర్డ్ చార్టర్డ్ వంటి ప్రైవేట్ బ్యాంకులు కూడా ఉన్నాయి. ఆన్‌లైన్ పోర్టల్ ఉద్గం సహాయంతో నమోదిత వ్యక్తులు ఒకే చోట వివిధ బ్యాంకు ఖాతాలలో వారి లేదా వారి కుటుంబం యొక్క క్లెయిమ్ చేయని మొత్తం గురించి సమాచారాన్ని పొందుతారు. ఇది క్లెయిమ్ చేయని ఈ డబ్బును ఒకే స్థలం నుంచి క్లెయిమ్ చేయడం వారికి సులభతరం చేస్తుంది. ప్రస్తుతం బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్లను ఆర్‌బిఐ డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ కోసం రూపొందించిన ఫండ్‌లో జమ చేస్తుంది. ఈ సమాచారం ఉద్గం పోర్టల్‌లో ఒకే చోట అందుబాటులో ఉంటుంది. ఇప్పటివరకు 30 బ్యాంకులు ఉద్గం పోర్టల్‌లో చేరాయని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. మిగిలిన బ్యాంకులు కూడా త్వరలో ఈ పోర్టల్‌కి అనుసంధానించబడతాయి. క్లెయిమ్ చేయని మొత్తం డిపాజిట్లలో 90 శాతం ఈ 30 బ్యాంకుల్లో జమ అయ్యాయి. ఉద్గామ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవడానికి, విని యోగదారులు తమ పేరు, మొబైల్ నంబర్ మొదలైన వాటిని నమోదు చేయడం ద్వారానమోదు చేసుకోవడం తప్పనిసరి. మార్చి 2023 వరకు దేశంలోని వివిధ బ్యాంకుల్లో మొత్తం 42,270 కోట్ల రూపాయలు క్లెయిమ్ కాలేదు.




## ఐటి రంగంలో 70% ఉద్యోగులకు షాక్

**ముంబై, మార్చి 9:** కృత్రిమ మేధ (ఏఐ) మనిషి జీవితంలో ఎన్నో మార్పులు, సౌకర్యాలు తీసుకొస్తోంది. ఆన్‌లైన్‌లో వస్తుసేవల క్రయవిక్రయాలకు తోడ్పడుతోంది. ఒటిటిలో ఏయే సినిమాలు, సిరీస్ చూడవచ్చో సలహాలిస్తోంది. సిరి, అలెక్సాలద్వారా మాట్లాడుతోంది. వ్యాపారాలు సులభంగా వేగంగా సాగేందుకు ఉపకరిస్తోంది. అదే సమయంలో ఉద్యోగాలకు ఏఐ ఎసరుపెడుతుందని, మనిషి అవసరాన్ని తగ్గించేస్తుందన్న బెరుకు వ్యక్తమవుతోంది. ఏఐ ప్రపంచంలో గొప్ప అవకాశాలతో పాటు అనిశ్చితులూ మన కోసం ఎదురుచూస్తున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రాకతో ముఖ్యంగా ఐటి పరిశ్రమలో కొలువుల కోతపై ఆందోళన నెలకొంది. మనుషులు చేసే ఉద్యోగాలను ఏఐ రీప్లేస్ చేస్తుందనే భయాలు టెక్కీల్లో గుబులు రేపుతున్నాయి. ఏఐ టూల్స్‌తో ఐటి పరిశ్రమలో సిబ్బంది అవసరాలను 70 శాతం తగ్గించవచ్చని హెచ్‌సిఎల్ మాజీ సిఇఒ వినీత్ నాయర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడుతూ, ఏఐ ప్రభావం ఎలా ఉండబోతుందో చర్చించారు. ఈ సందర్భంగా ఆటోమేషన్‌తో మాస్ లేఆఫ్స్ తప్పదని ఆయన హెచ్చరించారు. ఫ్రెష్ గ్రాడ్యుయేట్స్‌ను నియమించుకునే బదులు ప్రస్తుత ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచాలని సూచించారు. చాట్‌జిపిటి, జెమిని కోపైలట్ వంటి ఏఐ టూల్స్ రాకతో లేటెస్ట్ టెక్నాలజీ టూల్స్‌తో సంప్రదాయ ఉద్యోగాలు కనుమరుగవుతాయనే ఆందోళనల మధ్య హెచ్‌సిఎల్ మాజీ సిఇఒ వినీత్ నాయర్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఏఐ టూల్స్ కారణంగా కంపెనీల హైరింగ్ అవసరాలు 70శాతం తగ్గుతాయని ఆయన స్పష్టం చేశారు. ఐటి ఉద్యోగులు చేపట్టే కోడింగ్, టెస్టింగ్, మెయింటెనెన్స్, ట్రబుల్ టిక్కెట్స్ రెస్పాండింగ్ స్కిల్స్‌ను ఏఐ చేపడుతుందని చెప్పారు. ఆపై ఈ నైపుణ్యాలన్నీ వాడుకలో లేనివిగా మారతాయని, ఫలితంగా పెద్దసంఖ్యలో లేఆఫ్స్ చూస్తామని నాయర్ హెచ్చరించారు.



## స్టాక్ మార్కెట్లకు ఎగబడుతున్న సినీ, క్రీడాకారులు

**ముంబై, మార్చి 9:** ఈ మధ్య సినీ ప్రముఖులు, క్రీడాకారులు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడం పెరుగుతోంది. చాలా మంది పబ్లిక్ ఇష్యూల కంటే ముందుగానే ఇటువంటి కంపెనీలలో పెట్టుబడి పెడుతున్నారు. గత 3సంవత్సరాలలో ప్రముఖులు పెట్టుబడి పెట్టిన కంపెనీలు ఏమిటో చూద్దాం. డ్రోన్‌ఆచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్‌లో అమీర్‌ఖాన్, రణబీర్‌కపూర్‌పెట్టుబడులు పెట్టారు. ఎస్ఎంఇ లిస్టింగ్‌లో బాలీవుడ్ తారలకు గొప్ప డివిడెండ్‌లను అందించాయి. ప్రీ-ఐపిఒ రౌండ్‌లో అమీర్ ఖాన్ 46,600 షేర్లు, 0.26శాతం వాటాను రూ.25 లక్షలకు కొనుగోలు చేశారు. రణబీర్‌కపూర్ 37,200షేర్లు 0.21 శాతం వాటాను రూ.20 లక్షలకు తీసుకున్నారు. కొనుగోలు దారులకు ప్రీ-ఐపిఒ ధర ఒక్క షేరుకు దాదాపు రూ.53.59 వద్ద కొనుగోలు చేశారు. డ్రోన్ ఆచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్ డిసెంబర్ 23, 2022న మార్కెట్లోకి ప్రవేశించింది. బిఎస్ఇ ఎస్ఎంఇ ఎక్స్ఛేంజ్‌లో రూ.102కి లిస్ట్ అయింది. లిస్టింగ్ అయినప్పటి నుంచి 45.52 శాతం రాబడిని ఇచ్చి మార్చి 7న స్టాక్ రూ.155.85 వద్ద ముగిసింది. అమీర్ ఖాన్ పెట్టుబడి ప్రస్తుత స్థాయిలో రూ.72.62 లక్షలు కాగా, రణ్‌బీర్ కపూర్ షేర్లు రూ.57.97 లక్షలకు పెరిగింది. దాదాపు మూడు రెట్లు పెరిగింది. ఆజాద్ ఇంజినీరింగ్‌లో సచిన్ టెండూల్కర్ పెట్టుబడి పెట్టారు. ఆజాద్ ఇంజినీరింగ్‌లో 4,38,120 షేర్లను మార్చి 2023లో దాని ప్రీ-ఐపిఒ రౌండ్‌లో రూ.114.10 సగటు ధరతో కొనుగోలు చేశారు. రూ.4.99కోట్ల విలువైన వాటాను కొనుగోలుచేశారు. ఆజాద్ ఇంజినీరింగ్ డిసెంబర్ 28, 2023న రూ.720కి లిస్ట్అయింది. మార్చి 7న రూ.1,355.3 వద్ద ముగిసింది. ప్రస్తుత మార్కెట్ ధర ఆధారంగా, సచిన్ టెండూల్కర్ పెట్టుబడి విలువ రూ.59.39 కోట్లకు పెరిగింది. దాదాపు 12 రెట్లు వృద్ధి చెందుతుంది. జులై 2020లో ఫల్గుణి నాయర్ నైనాలో అలియా భట్ రూ.4.95 కోట్లు పెట్టుబడి పెట్టారు. కంపెనీ నవంబర్ 10, 2021న లిస్ట్ అయినప్పుడు,భట్ పెట్టుబడి దాదాపు 11 రెట్లు వృద్ధితో రూ.54 కోట్లకు పెరిగింది. కత్రినా కైఫ్ 2018లో 2.04కోట్ల రూపాయల పెట్టుబడితో నైకా-కెకె బ్యూటీ అనే కంపెనీతో జాయింట్‌వెంచర్‌ను ఏర్పాటు చేసింది. కత్రినా కైఫ్ పెట్టుబడి 22 కోట్ల రూపాయలకు పెరిగింది. లిస్టింగ్ సమయంలో దాదాపు 11 రెట్లు పెరిగింది.



## వాణిజ్యం

## బిట్‌కాయిన్ ప్రపంచ రికార్డు

**ముంబై, మార్చి 9:** భారత ప్రభుత్వం ప్రపంచ వ్యాప్తంగా క్రిప్టోలపై సరైన నియంత్రణ లేకపోవడం పై చాలాకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో రిటైల్ చిన్న ఇన్వెస్టర్లను వీటికి దూరంగా ఉంచేందుకు కఠిన ఆంక్షలు పెట్టింది. అయితే క్రిప్టో కరెన్సీల్లో ఎక్కువగా ప్రాచుర్యం పొందిన బిట్‌కాయిన్ సంచలనంగా మారింది. బిట్‌కాయిన్ రేటు తొలిసారిగా ఒక్కొక్కటి 70వేలడాలర్ల రికార్డుస్థాయికి చేరుకుంది. ఇది కరెన్సీ జీవితకాల సరికొత్త రికార్డు ధర కావడం విశేషం. దీంతో భారీ ర్యాలీ దిశగా బిట్‌కాయిన్ పయనించింది. ప్రముఖ క్రిప్టోకరెన్సీ మొదటిసారిగా 70వేల డాలర్ల మార్క్‌ను అధిగమించింది. అమెరికాలో కొత్త స్పాట్ ఎక్స్ఛేంజ్- ట్రేడెడ్ క్రిప్టో ఉత్పత్తుల కోసం పెట్టుబడిదారుల డిమాండ్, గ్లోబల్ వడ్డీరేట్లు తగ్గుతాయనే వార్తల నేపథ్యంలో క్రిప్టో కరెన్సీల్లో కొత్త ర్యాలీ నమోదైంది. గత కొన్ని వారాల్లో బిలియన్ల డాలర్లు ఇటిఎఫ్‌లలోకి ప్రవహించాయి. మార్కెట్‌కు ఎథెరియం బ్లాక్‌చెయిన్ ప్లాట్‌ఫారమ్‌కు అప్‌గ్రేడ్ చేయబడిన విషయం విదితమే. ప్రస్తుతం సెంటిమెంట్లు సానుకూలంగా ఉండడంతో రిటైల్, బిగ్ షార్క్ ఇన్వెస్టర్ల చూపు ప్రస్తుతం క్రిప్టోలపై అధికంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. జనవరి చివరిలో యుఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమీషన్ ద్వారా 11 స్పాట్ బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌ల ఆమోదం పరిశ్రమకు కీలకమైన క్షణంగా గుర్తించబడింది. 18 నెలల సుదీర్ఘ క్రిప్టో వింటర్‌తర్వాత, అధిక-ప్రొఫైల్ కార్పొరేట్ దివాలా, కుంభకోణాల స్టింగ్‌తో బాధపడుతోంది. క్రిప్టోల్లో ఒకప్పుడు భారీ ఒడుదుడుకుల కారణంగా ఇన్వెస్టర్లు దీర్ఘకాలం పాటు తమ డబ్బును వీటికి దూరంగా ఉంచారు. అయితే తాజాగా ర్యాలీ దశను క్రిప్టోలు కొనసాగించడంతో వారు తిరిగి వస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.



## నేపాల్‌లోనూ యుపిఐ సేవలు

**ఖాట్మండూ, మార్చి 9:** నేపాల్‌లో భారత్‌కు చెందిన యుపిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) తాజాగా ప్రకటించింది. నేపాల్ వ్యాపారుల వద్ద ఇకపై క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి యుపిఐ వినియోగదారులు చెల్లింపులు చేయొచ్చని తెలిపింది. గతేడాది సెప్టెంబరులో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ పేమెంట్స్ (ఎన్ఐపిఎల్), నేపాల్ అతిపెద్ద చెల్లింపు నెట్‌వర్క్ ఫోన్‌పే పేమెంట్ సర్వీస్‌ల మధ్య భాగస్వామ్యం కుదరగా, తాజాగా ఈ సేవలు ప్రారంభమయ్యాయి. మొదటి దశలో యుపిఐ ఆధారిత యాప్‌ల ద్వారా భారత వినియోగదారులు నేపాల్‌లోని వ్యాపార కేంద్రాల వద్ద యుపిఐ చెల్లింపులు చేసుకోవచ్చు. ఫోన్‌పే నెట్‌వర్క్‌పైన ఉన్న వ్యాపారులకు భారత వినియోగదారులు యుపిఐ ద్వారా చెల్లించొచ్చు. ఇరు దేశాల పౌరుల మధ్య లావాదేవీల్లో ఈ సేవలు విప్లవాత్మక మార్పులు తెస్తాయని ఎన్ఐపిఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రితేశ్ శుక్లా పేర్కొన్నారు. తాజా నిర్ణయంతో రెండు దేశాల సంబంధాలు మరింత బలపడతాయని, డిజిటల్ చెల్లింపుల్లో మార్పునకు కట్టుబడి ఉన్నామని అన్నారు. భారత్, నేపాల్ మధ్య ఆర్థికసంబంధాలు, వాణిజ్య, పర్యాటకం గణనీయంగా మెరుగుపడడానికి యుపిఐ సేవలు ఉపకరిస్తాయని ఫోన్ పే చీఫ్ ఎగ్జిక్యూటివ్ దివాస్ కుమార్ వెల్లడించారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.